Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 49 Issue No :49 | ఆదివారం Sunday | జనవరి 18, 2026 18 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

- సజ్జన్నార్ చదివింది ఐపీఎస్సే కదా
- ఏపీ పోలీసులు కూడా ఐపీఎస్ లే కదా
- అక్కడ తప్పుడు కథనంతో కుటుంబాలు అవమానం పడ్డాయి
- ఇక్కడ కథనాలకు కుటుంబాలు అవమానం జరగడం లేదా
- ముఖ్యమంత్రి, ఐఎఎస్ లవే కుటుంబాలా
- తెలంగాణ ఐపీఎస్ ఆంధ్ర ఐపీఎస్ లు వేరా..!
- అక్కడ ఒక జాతీయ మీడియా తప్పు చేసిందని చర్యలు
- ఇక్కడ ఒక నేర గాడు మహిళలను అవమానించిన దిక్కులేదు
- అక్కడ జర్నలిస్టులు నేరగాళ్ల లాగా అయ్యారు
- ఇక్కడ నేరగాళ్లే జర్నలిస్టుల వుతున్నారే
- తప్పుడు కథనాలను ప్రసారం చేసారని కేసులు పెట్టారు
- ఇక్కడ తప్పుడు పనులకే అలవాటు పడ్డారే
- పిడీఫ్ పేపర్‌తో పెద్ద పెద్ద నేరాలకు పాల్పడిన చర్యలు శూన్యం
- చట్టానికి కూడా చోటును బట్టి చర్యలు ఉంటాయా
- ఐపీఎస్, బిఎస్ఎస్ అంతా ఒకటే నా ..వేరు వేరా
- తెలంగాణ పోలీసుకు ఉన్న తెగువ ఎపి పోలీసులకు లేదా
- మంత్రులు, ముఖ్యమంత్రులకు ఒకటి సామాన్యులకు ఒక న్యాయం ఉంటుందా
- సామాన్యులకు దొరకని న్యాయం ఉంటేనేమి..లేకుంటేనేమి.
- న్యాయమా ఏమిటే ఈ అన్యాయం.

# శభాష్.. సజ్జన్నార్ సాబ్



(రామమోహన్ రెడ్డి)

స్వేచ్ఛ అంటే అణచివేత, జోక్యం లేదా నిర్బంధం లేకుండా మన ఆలోచనలను, మాటలను, ఎంపికలను, మరియు జీవన విధానాన్ని మనమే నిర్ణయించుకునే హక్కు మరియు స్థితి; ఇది ఇతరుల హక్కులకు భంగం కలగకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించగల స్వేచ్ఛ. ఇది వ్యక్తిగత స్వాతంత్ర్యం, స్వయంప్రతిపత్తి, మరియు సామాజిక, రాజకీయ స్వేచ్ఛను సూచిస్తుంది. స్వేచ్ఛ అనేది జీవన విధానంపైనా, ప్రవర్తన పైనా, రాజకీయ అభిప్రాయాల పైనా అణచివేతలు లేకుండా సమాజంలో జీవించగలిగే స్థితి. స్వేచ్ఛ అనే భావనకు సందర్భాన్ని బట్టి వేర్వేరు అర్థాలుంటాయి. వ్యక్తి, తనకు సామర్థ్యం ఉన్నంతవరకూ, ఇతరుల హక్కులకు భంగం కలగనంతవరకూ అనుభవించేదే స్వేచ్ఛ. కొన్ని దేశాలలో, నేరస్థులకు శిక్షగా వారి స్వేచ్ఛను తొలగించడం ఉంటుంది.

స్వేచ్ఛకు హద్దులు అంటే, మీ స్వేచ్ఛ ఇతరుల స్వేచ్ఛకు లేదా సమాజ ప్రయోజనాలకు భంగం కలిగించకుండా ఉండటమే, దీనిలో రాజ్యాంగం నిర్దేశించిన హక్కులు, నైతిక బాధ్యతలు, సామాజిక నియమాలు ముఖ్యమైనవి; ప్రతి వ్యక్తి స్వేచ్ఛ అనేది ఇతరుల హక్కులను గౌరవిస్తూ, బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారా నిర్వచించబడుతుంది, 'ఆకాశమే హద్దు' అని అనుకున్నా, అది ఇతరుల మనోభావాలను గాయపరచకూడదు.

2 పేజీలో..

## దావోస్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు

- ప్రపంచ ఆర్థిక సదస్సులో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీలు
- ఐబీఎం, గూగుల్ క్లౌడ్, ఏపీ మోలర్ మేర్స్క్ సంస్థల సీఈఓలతో చర్చలు
- స్విట్జర్లాండ్, యూఏఈ సహ వివిధ దేశాల ప్రతినిధులతో సమావేశాలు
- తొలిరోజు 20 దేశాలకు చెందిన ఎన్నార్టీలతో తెలుగు డయాస్పోరా కార్యక్రమం
- 4 రోజుల పర్యటనలో 36 కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం
- 23వ తేదీన భారత్‌కు తిరిగి రానున్న ముఖ్యమంత్రి

2 లో..



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం ఆది వారం దావోస్ బయల్దేరి వెళ్లనుంది. 4 రోజుల పాటు దావోస్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి ముఖాముఖి భేటీలు, కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

## గ్రీన్ హైడ్రోజన్, అమోనియా ఉత్పత్తికి కాకినాడే కేంద్రం

### అనుమతిచ్చిన ఏడాదిలో ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చడం సంతోషం

- చరిత్ర తిరగరాయటం తెలుగువాళ్లతోనే సాధ్యం
- దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ క్లీన్-గ్రీన్ ఎనర్జీ పాలసీ
- గ్లోబల్ సంస్థలు ఏపీ నుంచి కార్యకలాపాలు నిర్వహించాలి
- విద్యుత్ కొనుగోలు ధరను రూ.1.19 మేర తగ్గించేలా కృషి
- కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టు శంకుస్థాపనలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ : గ్రీన్ హైడ్రోజన్-గ్రీన్ అమోనియా ఉత్పత్తికి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ కీలకమైన రాష్ట్రంగా అవతరిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా ప్రాజెక్టును కాకినాడలో ఏర్పాటు చేయటం సంతోషకరమని అన్నారు. ఈ ప్రాజెక్టుతో కాకినాడవైపు ప్రపంచం మొత్తం చూస్తుందని వ్యాఖ్యానించారు. 2029-30 నాటికి ఏఎమ్ గ్రీన్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అత్యుత్తమంగా మారాలని ఆకాంక్షించారు. శనివారం కాకినాడలో గ్రీన్ కో అనుబంధ సంస్థ ఏమ్ గ్రీన్ ఏర్పాటు చేస్తోన్న గ్రీన్ అమోనియా ప్లాంటుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.

- మిగతా 2లో..





## బీజాపూర్‌లో ఎదురుకాల్పులు..

### ఇద్దరు మావోయిస్టులు మృతి

బీజాపూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలోని ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు బస్తర్ ఐజీ పి.సుందర్‌రాజ్ నేతృత్వంలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్‌లు శనివారం తెల్లవారుజామున జాయింట్ కూబింగ్ ఆపరేషన్‌ను ప్రారంభించాయి.

- మిగతా 2లో..

## దేశ రాజధానిని కమ్మేసిన పొగమంచు..



⏭ వివరాలు 2లో..

## పల్నాడులో జరిగింది వ్యక్తిగత ఘటన...

### దానికి కుల, రాజకీయ రంగు పులిమారు: మంత్రి కొల్లు రవీంద్ర

- పల్నాడు ఘటనను వైసీపీ రాజకీయం చేస్తోందని ఆరోపణ
- హత్య, కక్ష సాధింపు రాజకీయాలకు కూటమి ప్రభుత్వం వ్యతిరేకం
- గత వైసీపీ పాలనలో పల్నాడులో జరిగిన హింసను గుర్తుచేసిన మంత్రి
- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టీకరణ
- కొత్త మద్యం విధానంతో ధరలు తగ్గాయన్న కొల్లు రవీంద్ర




2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : హత్య రాజకీయాలు, కక్ష సాధింపులకు తమ కూటమి ప్రభుత్వం పూర్తిగా విరుద్ధమని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. పల్నాడు జిల్లాలో ఇటీవల జరిగిన ఒక వ్యక్తిగత ఘటనను అడ్డం పెట్టుకుని, దానికి కుల, రాజకీయ రంగు పులిమి రాష్ట్రంలో ఉద్రిక్తతలు సృష్టించాలని వైసీపీ కుట్ర పన్నుతోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. శనివారం నాడు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. పల్నాడులో చోటుచేసుకున్నది పూర్తిగా వ్యక్తిగత గొడవేనని, దానిని ఆసరాగా చేసుకుని కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ ప్రయత్నించడం దురదృష్టకరమని మంత్రి విమర్శించారు."గత వైసీపీ పాలనలో పల్నాడు ప్రాంతంలో గ్రామాలపై దాడులు, ప్రజలను ఊళ్ల నుంచి తరిమివేయడం, బీసీలు, బలహీన వర్గాలపై జరిగిన అఘాయిత్యాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదు.

## "సొంత ప్యాలెస్‌లకు వేల కోట్లు.. ప్రజా రాజధానికి సున్నాలా?"

### "నాడు అసెంబ్లీలో 'జై'.. అధికారం రాగానే 'నై'.. ఇది కదా అసలైన వంచన!"

- పీపీపీ విధానంలో వచ్చే సంస్థలను "మేం వస్తే అరెస్ట్ చేస్తాం" అని బెదిరించడం జుగుప్సాకరం.
- "కులాల మధ్య చిచ్చు.. ప్రాంతాల మధ్య విషం.. ఇదే జగన్ రెడ్డి నీచ రాజకీయం!"
- 11 సీట్లకు పడిపోయినా ఇంకా మీ "తాచుపాము" బుద్ధి మారకపోవడం దౌర్భాగ్యం.
- సమాచార శాఖ, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి, మంగళగిరి : ప్రజా రాజధాని అమరావతితోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని సమాచార శాఖ, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథిగారు స్పష్టం చేశారు . శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఘాటుగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. హెల్దీ హ్యాపీ వెల్తీ స్టేట్ అనే నినాదంతో ముందుకెళ్తున్న కూటమి ప్రభుత్వ పాలనలో గత మూడు రోజులుగా రాష్ట్రమంతా సంక్రాంతి సంబరాలు ఆనందంగా జరుపుకోవడం నిజంగా హర్షణీయం. గ్రామగ్రామాన ప్రజల్లో కనిపించిన సంతోషం, భవిష్యత్తుపై ఉన్న ఆశలు ఈ ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనం.

ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది, యువతకు ఉపాధి-ఉద్యోగ అవకాశాలు వస్తాయి, ఆంధ్రప్రదేశ్ దేశంలో నెంబర్ వన్ స్థాయికి చేరుతుంది అనే ప్రజల నమ్మకమే కూటమి ప్రభుత్వానికి బలం. అయితే ఈ ఆశాజనక వాతావరణాన్ని భగ్నం చేయడమే అలవాటుగా మార్చుకున్న వైసీపీ రాష్ట్ర అభివృద్ధిపై, పెట్టుబడులపై విషం చిమ్ముతోంది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని గౌరవించే ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా బెదిరింపులు, భయభ్రాంతులు సృష్టిస్తోంది. ఒక రాష్ట్రానికి మంచి రాజధాని ఎంత అవసరమో, ఆ రాజధానిపై ప్రజల్లో నమ్మకం కలిగించడం కూడా అంతే అవసరం. గ్రామాల నుంచి ఎన్ని వేల మంది వచ్చినా ఉపాధి దొరికేలా రాజధాని ఉండాలి అనే ఆలోచనతోనే అమరావతి రూపకల్పన జరిగింది.

2 పేజీలో..



ప్రజాభూమి

ఆదివారం, జనవరి 18, 2026 2

# సంపాదకీయం

## అనేక దేశాల్లో అస్థిరతలకు కుట్రలు

ప్రపంచంపై పెత్తనం సాగించాలన్న ట్రంప్ రాజ్యకాంక్ష కారణంగా అనేక దేశాల్లో అస్థిరత నెలకొంటోంది. అయితే సుంకాలు లేదంటే బెదిరింపులు..మరీ అయితే దాడులు అన్న మంత్రాన్ని, ఎంచుకున్న ట్రంప్ రణం కోతలు పెడుతున్నారు. అనేక దేశాలు ఇప్పుడు ట్రంప్ గుప్పిట్లో ఇరుక్కున్నాయి. పైకి తీయగా మాట్లాడుతూ..తన ధృతరాష్ట్ర కౌగిలిని బిగిస్తున్నారు. వెనిజులా తరవాత ఇరాన్‌లో తరవాత సన్నాహాలకు దిగినా ఎందుకనో వెనకడుగు వేశారు. అమెరికా సిఐఏ ఇప్పుడు ప్రపంచంలో చిచ్చు పెట్టే పనిలో ఉంది. శ్రీలంక,బంగ్లాదేశ్,నేపాల్, ఇరాన్, ఇరాక్, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక దేశాల్లో అంతర్గత కలహాలకు ఆజ్యం పోస్తోంది. భారతదేశ చెల్లెళ్లికుండు నానాకారాలు గడ్డి కరిచింది. సిఐఏ గుప్పిట బిగించి కుండానే వద్ద ఎందరో తమ దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు. అందులో భారత్‌లోని కొందరు నేతలు కూడా ఉన్నా ఆశ్చర్యపడాల్సిన పని లేదు. ఎందుకంటే కొంతకాలంగా భారత్‌లో ట్రంప్ తకు అనేక రకాల ప్రయత్నాలు సాగాయి. మణిపూర్ అల్లర్లు, రైతుల ఆందోళన లు, సరిహద్దు వ్యతిరేకంగా ఆందోళనలు, సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, బంగ్లాను ఎగదోయడం, పాక్‌ను పాలుపోసి పెంచడం వంటివన్నీ భారత్‌లో అస్థిరతకు కారణాలుగా చూడాలి. తాజాగా ఇరాన్‌లో సాగుతున్న ఆందోళనలను అమెరికా ఎగదోస్తోంది. అక్కడ ప్రజల్లో విషం నింపడానికి ప్రయత్నం చేస్తోంది. అయితే ఇరాన్‌పై సైనిక చర్య తప్పదంటూ ఇటీవల వరుస హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి వెనక్కి తగ్గినట్లే కనిపిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు చేపట్టిన నిరసనకారులు ఊరచివే విషయంలో టెహ్రాన్ మెత్తబడినట్లు కనిపిస్తోందని పేర్కొన్న ఆయన.. సమావే భవిష్యత్తులో ఆ దేశంపై దాడి చేయబోమన్న సంకేతాలిచ్చారు. దనికి కూడా కారణం లేకపోలేదు. ఇరాన్‌పై దాడులకు దిగితే ఆ దేశంలో అనిశ్చితి మరింత పెరిగే ముప్పుందటంతో పాటు అది దీర్ఘకాలిక యుద్ధంగా పరిణమించే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వచ్చాయి. అలాగే ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తే అవకాశాలు ఉండటం క ఊడా అమెరికా గమనించి ఉంటుంది. పరిమిత స్థాయి సైనిక చర్యతో ఆగిపోకుండా దీర్ఘకాలం పాటు దాడులు కొనసాగించిన తప్పని పరిస్థితులు నెలకొంటే కొత్త తలనొప్పులు రావచ్చని ట్రంప్‌కు సలహాలు అందాయని అంటున్నారు. అందుకే సైనిక చర్యపై ట్రంప్ నిర్ణయం మార్చుకున్న కారణమైనట్లు తెలుస్తోంది. నిరసనకారులపై ఉక్కుపాదం మోపితే ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ట్రంప్ పదేపదే హెచ్చరించారు కొంత తగ్గారని గమనించాలి. 24 గంటల్లోనే టెహ్రాన్‌పై వాషింగ్టన్ సైనిక చర్యకు దిగడం ఖాయమని అంతా అనుకు న్నారు. పశ్చిమాసియాలోని పలు వైమానిక స్థావరాల నుంచి అమెరికా హడావుడిగా తన బలగాలను కొంతమేర ఉపసంహరించు కోవడంతో సైనిక చర్య తప్పదన్న వార్తలకు బలాన్నిచ్చాయి. అయితే ట్రంప్ కొంత తెలివిని ప్రదర్శించారనే అనుకోవాలి. అందుకే ప్రస్తుతానికి సైనిక చర్య ప్రయత్నాలు నిలిపివేసినట్లుగా కనిపిస్తున్నా యి. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళన ల్లో చురుగ్గా పాల్గొన్న ఎర్ఫాన్ సొల్తానీ అనే 26 ఏళ్ల యువకుడికి ఈ నెల 14న మరణశిక్ష అమలు చేయాలని ఇరాన్ తొలుత భావించింది. కానీ చివరి నిమిషాల్లో ఆ శిక్ష అమలును నిలిపివేసింది. సైనిక చర్యపై ట్రంప్ వెనక్కి తగ్గడానికి ఇది బాగా ఉపయోగప డిందని విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు. ఇరాన్‌పై దాడుల విషయంలో ట్రంప్ వెనక్కు తగ్గడానికి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు కూడా ఓ ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇరాన్ అంత తేలికగా తలొగ్గదని ట్రంప్‌కు నెతన్యాహు హితబోధ చేసి ఉంటారని కూడా అంటున్నారు. గతంలో టెహ్రాన్‌పై సైనిక చర్యను కోరిన నెతన్యాహుయే ఇప్పుడు దాడులు వద్దని ట్రంప్‌ను వారించినట్లు తెలుస్తోంది. గల్ఫ్‌లోని అమెరికా మిత్రదేశాలైన సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ వంటి దేశాలతో పాటు ఈజిప్టు కూడా సైనిక చర్య నివారణకు ట్రంప్‌తో ముమ్మరంగా దౌత్య ప్రయత్నాలు చేశాయి. ఇరాన్‌పై దాడులు ప్రాంతీయంగా యుద్ధానికి కారణమవుతాయని, దానివల్ల అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కుదుపులకు లోనవుతుందని సూచించాయి. అయితే ఇరాన్‌లో నిరసనకారులపై హత్యాకాండను ఆపడమే తన ప్రాథమిక లక్ష్యమని ఆయా దేశాల అభిప్రాయాలతో ట్రంప్ ఏకీభవించి టెహ్రాన్ ఆ దిశగా సంకేతాలిచ్చి సైనిక చర్యకు దిగాలన్న ప్రణాళికే స్పష్టం చేశారు. అప్ప కొన్ని గంటలకే ఎర్ఫాన్ సొల్తానీ మరణశిక్షను టెహ్రాన్ నిలిపివేయడం, 'ఇది శుభవార్త'. ఇక 'ఇది కొనసాగుతుందని ఆశిస్తున్నా' అంటూ అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యలు చేయడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిరసనకారుల మరణశిక్షలను నిలిపివేసినందుకు ఇరాన్‌కు ట్రంప్ కృతజ్ఞతలు తెలపడం గమనార్హం. ఇదిలావుంటే ఇరాన్ అత్యంత తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఆర్థిక కష్టాలపై ప్రారంభమైన నిరసనలు దేశవ్యాప్తంగా విస్తరించి, సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖామెనీ అధికారానికి నిరంతర సవాలుగా మారింది. హింస పెరుగుతున్న వేళ, ఉరిశిక్షల విధింపులు, దాదాపు సంపూర్ణ ఇంటర్నెట్ నిలిపివేత, అలాగే ముఖ్యంగా అమెరికా వంటి విదేశీ శక్తుల జోక్యం..ఇరాన్ అంతర్గత కలహాలను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. మానవ హక్కుల సంస్థలు పరిస్థితులు వేగంగా క్షీణిస్తున్నాయని హెచ్చరిస్తున్నాయి. సంపూర్ణ ఇంటర్నెట్ బ్లాకౌట్ కారణంగా హత్యలు, అరెస్టులపై ఖచ్చితమైన సమాచారం అందడం లేదని తెలుస్తోంది. ఇప్పటికే ఇరాన్‌లో 31 ప్రావిన్సుల్లోనూ నిరసనలు చెలరేగాయి. 180కి పైగా నగరాల్లో వందలాది ప్రదర్శనలు నమోదవుతున్నాయి. ఇటీవలి వారాల్లో కనీసం 850 మంది మరణించారని, 2,300 మందికి పైగా అరెస్టయ్యారని హక్కుల సంఘాలు అంచనా వేస్తున్నాయి. బ్లాకౌట్ వల్ల కుటుంబాలు పరస్పరం సంబంధాలు కోల్పోయాయి. ఇదంతా జరుగుతుండగానే భద్రతా బలగాలు తమ దమన చర్యలను మరింత కఠినతరం చేశాయి. తాజా నిరసనలకు కారణం ఆర్థిక పతనం ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. ఇరానియన్ రియాల్ చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి పడిపోయింది. ద్రవ్యోల్బణం సుమారు 40 శాతానికి చేరింది. ఆహారం, ఇంధన ధరలు ఆకాశాన్నంటాయి. పెట్రోల్ ధరల పెంపు, చాలా వస్తువులపై సబ్సిడీ మార్పులు అనేక కుటుంబాలను అంచుల దాకా నెట్టాయి. అయితే నిరసనలు త్వరలోనే ఆర్థిక అంశాలను దాటి, రాజకీయ దమనంపై ఉన్న కోపాన్ని ప్రతిబింబించాయి. నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘర్షణాత్మక ధోరణి అవలంబించారు. నిరసన లు కొనసాగించాలని ఇరానీయులను ప్రోత్సహిస్తూ వచ్చారు. మొత్తంగా ట్రంప్ వెనక్కి తగ్గినా ఇరాన్ తాజా పరిస్థితులు దారికి వస్తాయా అన్నది అనుమానమే. ఛాందసవాద పాలన కారణంగా ప్రజలు నలగి పోతున్నారు. దీనినుంచి బయటపడే మార్గాలను ఇరాన్ ఆలోచించాల్సి ఉంది.

# శభాష్..సజ్జన్నార్ సాబ్

మొదటి పేజీ తరువాయి

ఇలా ఎందుకు అనవలసి వస్తుందంటే అందుకు అనేక రకాల కారణాలు,అందుకు గల సంఘటనలు లేకపోలేదు.
విజయవాడ కమిషనరేట్ పరిధిలో అనేక కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ కోర్టుల విచారణ లో ఉండి కూడా ఇతరుల కుటుంబాలపై సామాజిక మాధ్యమాల్లో మహిళలు జీవన ప్రమాణాలు దెబ్బతీసే విదంగా తప్పుడు ప్రచారాలు కొనసాగించిన ఎన్టీఆర్ పోలీస్ లు చర్యలు తీసుకోవడం లో నిర్లిప్తత ప్రదర్శన కారణంగా తానొక ఉత్తమ జర్నలిస్టుగా చెలామణి అవుతూ తన నేరమయ లక్షణాలను కొనసాగిస్తూనే ఉంటున్నారు. మరి ఐపీఎస్ చట్టాలు ప్రాంతాన్ని బట్టి మారతాయా లేక అంతా ఒకటేనా అన్న ప్రశ్న తలెత్తుతోంది. బైటి ప్రపంచానికి కనిపించక కేవలం వాట్సప్ గ్రూప్ లకే పరిమితము కాబడి జర్నలిజం లో ప్రాథమిక నిబంధనలు కూడా తెలియక పోయిన తాము ఉత్తమ జర్నలిస్టులు గా చెలామణీ అవుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న ,జరుగుతున్న వివిధ సంఘటనల నేపధ్యంలో సీనియర్ పాత్రికేయులు ఎంతో ఆవేదన తో పాటు అసహనం కూడా వ్యక్తం చేస్తున్నారు ఒక నాడు జర్నలిజం అంటే ఉండే విలువ నేడు ఉన్న విలువ చూస్తే ఎక్కడికి దారితీస్తుందో అర్థం కాని పరిస్థితి ఉంది. ముక్యంగా సోసియల్ మీడియా అనేది నియంత్రణ లేక పోవడంతో ప్రతి వ్యక్తి ప్రెస్ అనే ఐడి కార్డు మేడలో, జేబులో ఉంచుకుని వారు పాల్పడుతున్న చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. దీనితో నిజమైన జర్నలిజం కు గడ్డుకాలం ఏర్పడిందని చెప్పక తప్పట్లేదు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత కలెక్టర్ ,ఎస్పీల సమావేశంలో ఆయన ఒకింత అసహనం కూడా వ్యక్తం చేయడం కూడా జరిగింది. నేరగాళ్లు రూటు మార్చారు జిల్లా కలెక్టర్, ఎస్పీ అనుకంటే ఎందుకు ఇలాంటి నేర గాళ్లను కట్టడి చేయలేరని ఆయన ప్రశ్నించడం కూడా జరిగింది. నిజంగానే ముఖ్యమంత్రి అన్నది యాదార్థం కాదా అన్న ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ సమాజానికి. పత్రికల అనుమతుల విషయంలో సంబంధిత అధికారులు కూడా నిబంధనలు సరళీకృతం చేసిన నేపద్యంలో కొందరు నేరగాళ్ళు తమ నేరాల చిట్టాను కూడా దాచి నిస్సిగ్గుగా పిడీఫ్ ల రూపంలో వాట్సప్ గ్రూప్ లలో పంపుతూ బిల్డింగ్ వర్కర్ లకు బిర్యానీ లు ,కిచిడి లు ఇవ్వడం లేదని సాకుతో గొడవలు సృష్టిస్తున్న ఉదంతాలు కూడా ఉత్పన్నమవుతున్నాయి. అన్ని సంఘటనలు పోలీసులు దృష్టిలో ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. ముఖ్యంగా పోలీసు ఉన్నతాధికారులు కానీ ఇతర ఉన్నతాధికారులు ఒక పత్రిక పేరు చెప్పి ఐడి కార్డు చూపగానే తాను జర్నలిస్టుగా పరిగణనలోకి తీసుకోవడం లోనే జరగాల్సినది జరిగి పోతుంది. ఉదాహరణకు ఈ నవ్యాంధ్రప్రదేశ్ లో 694 మండలాలు ఉంటే ఒక పత్రిక నడిపే వ్యక్తి ఎన్ని ఐడి కార్డులు ఇవ్వొచ్చన్న ప్రామాణికం లేదు.ఏదైనా పత్రిక లో ఒక పేజిలో ఓ పది వార్తలు మాత్రమే సరిపోతాయి. మరి నవ్యాంధ్రప్రదేశ్ మొత్తం ఐడి కార్డులు ఇస్తే ఆరువందల తొంబై నాలగు మంది ఒక్కొక ఓ కాలం వార్త ఇచ్చిన కనీసం అరవై పేజీలు పైబడి పిడీఫ్ఉండాలి. మరి ఆ స్థాయిలో పిడీఫ్ లున్నయా అంటే ప్రధాన పత్రికలు ,మరి కొన్ని పత్రికలు మాత్రమే కొంత మేర ఆ స్థాయి ప్రమాణాలు పాటిస్తున్నాయని చెప్పవచ్చు.మిగిలిన పిడీఫ్ పత్రికలన్ని కూడా నీ టూత్ పేస్ట్ లో ఉప్పు ఉందా...బొప్పాయి తింటే మంచిదా సినిమా బొమ్మలు తప్ప ఒక పత్రిక పాటించాల్సిన ప్రమాణాలు లేవనే చెప్పాలి. మరి అలాంటప్పుడు వేలాది మంది జర్నలిస్టుల జేబులో ఉన్న ఐడి కార్డుల పరిస్థితి ఏమిటి.వారందరూ జర్నలిస్టులేనా అన్నది ఆయా సంస్థలు ఆలోచన చేయాలి.. అధికారులు కూడా పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
ఇంకోక విషయం ఏమిటంటే ఒక పత్రిక లో అధికారికంగా ఎడిటర్ పేపర్ ఇప్రింట్ లో ఉంటుంది.అదే పత్రిక లో లోపలి పేజీల్లో ఎడిటర్ ల పేరు ఫోటోలతో కథనాలు ఇంకోలా ఉంటాయి.మరి అలాంటి పత్రికల పై ఏ విదంగా స్పందించాల్సి వస్తుందో అర్థం కాని పరిస్థితి.
ఇక సోసియల్ మీడియా వేదికగా జేబులో సెల్ ఫోన్ ఉంటే యూట్యూబ్ ల పేరుతో ఒక ఐడి తయారు చేసి ఒక అందమైన లోగో తయారు చేసి కనీసం యూట్యూబ్ అనే ఇంగ్లీషు పదానికి ,జర్నలిజం అనే పదానికి అర్థం , పదం ఇంగ్లీషు లో కాదు తెలుగులో కూడా రాయలేని వారు ఛానెల్ ఎండీ, సీఈఓ ఇంకా బోలెడు హెూదాలు తమకు తామే సృష్టించుకుని ఎక్కడ రేషన్ ,మట్టి,ఇసుక, అక్రమ బిల్డింగ్ ల నిర్మాణం జరుగుతున్నాయనే అన్వేషణ లో ఉంటూ ఐదువందల రూపాయలకు కూడా వదలకుండా తిరుగుతూ ఉంటుంటే పోలీసులు కూడా అందరిని ఒకేలా చూస్తూ జర్నలిస్టులంటే అవహేళనగా మాట్లాడుతూ ఉన్న సందర్భాలు అనేకం చోటు చేసుకుంటున్నాయి.
ఇటీవల కాలంలో బెజవాడ పరిసర ప్రాంతాలలో నమోదు కాబడిన కేసులు,వాట్సఫ్ గ్రూప్ ల వేదికగా జరుగుతున్న ప్రచారాలు చూస్తే పత్రికా వ్యవస్థ ఎంత నీచ స్థాయికి దిగజారి పోయిందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇలాంటి సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో నారా యూనియన్ అధ్యక్షుడు బండి సురేంద్ర బాబు ఒక అడుగు ముందుకు వేసి విజయవాడ సీపీ కి నకిలీల పై చర్యలు తీసుకోవాలని ముందుకు వచ్చి లిఖితపూర్వకంగా పిర్యాదు చేయడం సాహసోపేత మైన నిర్ణయమని చెప్పాలి.ఇప్పటికయిన పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపడితే నకిలీల బెడద తగ్గి నిజమైన జర్నలిజం కు కొంత అనుకూల వాతావరణం వస్తుందని అశించాలి.

# గ్రీన్ హైడ్రోజన్, అమోనియా ఉత్పత్తికి కాకినాడే కేంద్రం

ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ప్లాంట్ నమూనాను పరిశీలించారు. 495 ఎకరాల్లో, 2 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తోన్న ఈ ప్లాంట్ పూర్తైతే ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల అమోనియా ఉత్పత్తి కానుందని సంస్థ ప్రతినిధులు వివరించారు.

**2027 జూన్‌కు 1.5ఎంఎమ్‌టీ గ్రీన్ అమోనియా ఉత్పత్తి ప్రారంభం**

ఈ ఏడాది సంక్రాంతి పండుగను ప్రజలు అద్భుతంగా జరుపుకున్నారని, ఇదే సమయంలో ప్రపంచం మొత్తం చూసే ఈ ప్లాంట్ శంకుస్థాపన జరగడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'30 లక్షల మందికిపైగా ఆంధ్రప్రదేశ్‌లోని తమ స్వస్థలాలకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చారు. హైదరాబాద్ నుంచి 3 లక్షల వాహనాల్లో పండగ కోసం ఏపీకి వచ్చారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా జగ్గన్నతోట ప్రభల తీర్థం ఉత్సవాలు అత్యద్భుతంగా నిర్వహించారు. ఇదే సమయంలో ఏఎం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రమోటర్లకు అభినందనలు. గత ఏడాది గ్రీన్ అమోనియా ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చాం. సరిగ్గా ఏడాదిలో కార్యరూపం దాల్చింది. 2027 జూన్ కల్లా గ్రీన్ అమోనియా ఉత్పత్తి ప్రారంభం అవుతుంది. చరిత్ర తిరగ రాయటం తెలుగువాళ్ల వల్లే సాధ్యం అవుతుంది. కాకినాడ నుంచి జర్మనీకి గ్రీన్ అమోనియా సరఫరా అవుతుంది. గతంలో గ్రే అమోనియా తయారీని నాగార్జునా ఫెర్టిలైజర్స్ చేపట్టింది. ఇప్పుడు అదే ప్రాంతంలో గ్రీన్ అమోనియా తయారు చేసి పర్యావరణహిత ఉత్పత్తులు తయారవుతాయి. పర్యావరణ సమతుల్యత సాధించటమే ప్రస్తుతం ఉన్న లక్ష్యం. అందుకు అనుగుణంగా ప్రణాళికలు జరుగుతున్నాయి' అని సీఎం అన్నారు.

**ప్రధాని మోదీ లక్ష్యాలకు అనుగుణంగా..**

'ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ఆయన నిర్ధేశించిన లక్ష్యాన్ని అందిపుచ్చుకుని ఏపీలో 160 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని తయారు చేయాలని నిర్ణయించుకున్నాం. సోలార్ ప్యానెళ్లు ఇళ్లపై ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి చేస్తూ వినియోగదారులు ప్రోజ్యూమర్లుగా మారారు. ఏపీ తీర ప్రాంతంలో 20 పోర్టులు రాబోతున్నాయి. సౌర, పవన, జల విద్యుత్, పంప్డ్ స్టోరేజీ లాంటి విద్యుత్ ఉత్పత్తికి, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా ఉత్పత్తికి ఏపీ అనుకూలమైన రాష్ట్రం. కాకినాడలో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ ద్వారా గ్రీన్ హైడ్రోజన్, అమోనియా, ఇథనాల్, గ్రీన్ మాలిక్యూల్స్ లాంటి ఉత్పత్తులు వస్తాయి. ఇకపై ప్రపంచంలో ఎక్కడైనా సరే గ్రీన్ ఎనర్జీ గురించి చర్చ వస్తే కాకినాడ పేరే వినిపిస్తుంది. గ్రీన్ హైడ్రోజన్, అమోనియా ద్వారా ప్రపంచ పటంలో కాకినాడ నిలుస్తుంది' అని ముఖ్యమంత్రి అన్నారు.

**ఏపీ క్లీన్-గ్రీన్ ఎనర్జీ పాలసీ దేశంలోనే బెస్ట్ :**

'కాకినాడలోనే 2 గిగావాట్ల సామర్థ్యం ఉన్న ఎలక్ట్రోలైజర్స్ తయారీకి ఏఎమ్ గ్రీన్ నిర్ణయించటం అభినందనీయం. ఏపీ క్లీన్, గ్రీన్ ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ పాలసీ-2024 దేశంలోనే అత్యుత్తమంగా ఉంది. పారిశ్రామిక రంగానికి అనుకూలమైన విధానాల ద్వారా పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకురావటమే మా ప్రభుత్వ లక్ష్యం. ఒక్క నిమిషం కూడా ఆల స్యం చేయకుండా పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నాం. గ్రీన్ అ మోనియా ద్వారా ప్రకృతి సేద్యానికి కూడా ఎంతో ఉపయోగం ఉం టుంది. తద్వారా పర్యావరణానికి మేలు, ప్రజల ఆరోగ్యానికి రక్ష ణ. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అభివృద్ధి జరిగి సంపద రావాలి. తద్వారా సంక్షేమం జరగాలి' అని సీఎం అన్నారు.

**ట్రాన్స్ మిషన్ నష్టాలు తగ్గించే ప్రయత్నం :**

'దేశానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం మన రాష్ట్రానికే వచ్చాయి...దీనికి కారణం ఆంధ్రప్రదేశ్‌పై ఉన్న నమ్మకం. రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు భారాన్ని రూ.1.19 మేర తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే యూనిట్‌కు 29 పైసల మేర కొనుగోలు భారాన్ని తగ్గించాం. ట్రాన్స్ మిషన్ నష్టాలు కూడా తగ్గిస్తాం. విశాఖకు 1 గిగావాట్ సామర్థ్యంతో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ ముందుకు వచ్చింది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, క్వాంటం వంటి రంగాలపై దృష్టి సారించి భవిష్యత్‌కు నాంది పలికాం. ఈ ఏడాదిలోనే అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు ప్రారంభం అవుతాయి. రాష్ట్రంలో స్పేస్ టెక్నాలజీ లాంటి సాంకేతికతపై కూడా పెద్ద ఎత్తున పురోగతి సాధిస్తాం. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్ ఎకానమీకి కేంద్రంగా మారుతుంది. గ్లోబల్ సంస్థలు ఏపీ నుంచి కార్యకలాపాలు నిర్వహించాలని పిలుపునిస్తున్నాను. రాష్ట్రంలోకి వచ్చే పెట్టుబడులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది' అని పెట్టుబడిదారులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

# "సొంత ప్యాలెస్‌లకు వేల కోట్లు.. ప్రజా రాజధానికి సున్నాలా?"

దురదృష్టవశాత్తూ 2019--24 మధ్య వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాష్ట్ర ప్రజల కలలన్నీ విధ్వంసమయ్యాయి. ఐదేళ్లు రాష్ట్రానికి రాజధాని లేకుండా ప్రజలు బాధపడాల్సిన పరిస్థితి వచ్చింది. 2014 ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి హైదరాబాద్‌ను మించిన నగరాన్ని నిర్మిస్తానని చెప్పారు. కానీ విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మించే హక్కు ఉన్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమరావతిని ప్రతిపాదించగా, అదే అసెంబ్లీలో జగన్మోహన్ రెడ్డి మనస్ఫూర్తిగా మద్దతిచ్చారు. అలాంటి వ్యక్తి తర్వాత అమరావతిని ఎలా విధ్వంసం చేశారో రాష్ట్ర ప్రజలు మరవలేరు.
2014లో రాజధాని లేని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని నమ్మి 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సుమారు 33 వేల ఎకరాల భూమిని త్యాగం చేశారు. ప్రభుత్వ భూములు కలిపి దాదాపు 50 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి రాజధాని నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు అందరూ నివసించేలా సమగ్ర నగరంగా అమరావతి రూపుదిద్దుకుంటుంది. అయితే రాజధాని నడిబొడ్డులో ఉండాలి, కనీసం 30 వేల ఎకరాలు కావాలి అని చెప్పిన జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల సమయంలో అమరావతే రాజధాని, తాడేపల్లిలో ఇల్లు కట్టుకున్నా అనుమానం అవసరం లేదని నమ్మబలికారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత తుగ్లక్ పాలనను గుర్తు చేసేలా మూడు రాజధానుల వాదన తెరపైకి తెచ్చి విధ్వంసం సృష్టించారు. ఐదేళ్లలో ఒక్క రాజధానికైనా స్పష్టమైన ప్రణాళిక లేదా కార్యాచరణ చూపలేకపోయారు. అమరావతిని ఎడారితో పోల్చడం, స్మశానం లా ఉందని అనడం, అంతేకాక భూములు ఇచ్చిన రైతులను అవమానించడం చేశారు. ఐదేళ్లు నిరసనలు చేసిన రైతులు, మహిళలపై పోలీసులతో దౌర్జన్యాలు చేయించారు. ఇన్సైడర్ ట్రేడింగ్ అంటూ అసెంబ్లీలో మాటల యుద్ధం చేసి చేతకానితనాన్ని కప్పిపుచ్చుకున్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టుల నుంచి చివాట్లు పడినా కూడా సిగ్గుపడలేదు. రైతులు న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర చేస్తే అడ్డంకులు సృష్టించారు. చివరకు 2024 ఎన్నికల్లో ప్రజల కోపానికి గురై కేవలం 11 సీట్లకే పరిమితమయ్యారు.
ఎన్నికల తర్వాత కూడా మాటలు మారుస్తూనే ఉన్నారు. ఒకప్పుడు 30 వేల ఎకరాలు కావాలన్నవాళ్లు, ఇప్పుడు 500 ఎకరాలు చాలని అంటున్నారు. తమ వ్యక్తిగత అవసరాలకు వందల ఎకరాలు, వేల చదరపు అడుగుల భవనాలు కట్టుకున్నవాళ్లు ఐదు కోట్ల ప్రజలకు రాజధాని అవసరమా అని ప్రశ్నించడం ఎంత దుర్మార్గం. రాజధానిపై ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం, అమరావతిని ఒక ప్రాంతానికే చెందిన నగరంగా చిత్రీకరించడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. చంద్రబాబు నాయుడు సైబరాబాద్ ఆలోచన చేసినప్పుడు కూడా ఇలాంటి విమర్శలే వచ్చాయి. కానీ ఈరోజు అక్కడ భూముల విలువలు ఏ స్థాయిలో ఉన్నాయో అందరికీ తెలుసు. అమరావతిలో కూడా అభివృద్ధి పూర్తి స్థాయికి రాకముందే భూములు కోట్లలో పలుకుతున్నాయి. భవిష్యత్తులో క్వాంటం వ్యాలీ, అంతర్జాతీయ విద్యా సంస్థలు, బ్యాంకింగ్ స్ట్రీట్, ఐటీ హబ్‌లు వస్తే రాష్ట్రానికి లక్షల కోట్ల ఆస్తి సంపద ఏర్పడుతుంది. అదే ఆదాయంతో రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిలో పనులు మళ్లీ ఊపందుకున్నాయి. వేల కోట్లతో లేఅవుట్ల అభివృద్ధి, రహదారులు, సెక్రటేరియట్, అసెంబ్లీ, మంత్రుల క్వార్టర్స్, ఐఏఎస్ నివాసాలు, ఫ్లడ్ మిటిగేషన్ పనులు, ప్రపంచ బ్యాంక్-ఏడీబీ నిధులతో మౌలిక సదుపాయాలు ప్రారంభమయ్యాయి. 30 శాతం గ్రీన్ కవర్, 10 శాతం వాటర్ కవర్‌తో ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి రూపుదిద్దుకుంటోంది. అంతేకాదు, విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతాల్లో టీసీఎస్, రిలయన్స్ వంటి సంస్థల పెట్టుబడులు వచ్చాయి. కూటమి ప్రభుత్వ లక్ష్యం ఒక్కటే - అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి. రాజధాని ఎంత పెద్దగా ఉండాలి అనేది ఒక వ్యక్తి ఇష్టానుసారం కాదు; ప్రజల ఆకాంక్షలు, భవిష్యత్తు అవసరాల ఆధారంగా నిర్ణయించబడుతుంది. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం లేని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విధ్వంసకర రాజకీయాలను మానుకోవాలి. అసెంబ్లీకి వచ్చి ప్రశ్నించాలంటే ధైర్యం ఉండాలి. బయట కూర్చొని విషప్రచారం చేయడం ప్రజలకు హాని చేయడం మానుకోవాలి. చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తోంది. ఈ నిజాన్ని ప్రజలు గుర్తించాలి, విధ్వంస రాజకీయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి పార్థసారధి తెలిపారు.

# బీజాపూర్‌లో ఎదురుకాల్పులు..

**ఈ క్రమంలోనే మావోయిస్టులు వారి కంటబడగా.. ఇరు వర్గాల మధ్య భీకర ఎదురుకాల్పులు ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందినట్లుగా ప్రాథమికంగా తెలుస్తోంది. మృతుల సంఖ్య, ఆయుధాల రికవరీకి సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.**

# దేశ రాజధానిని కమ్మేసిన పొగమంచు..

**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తర భారతదేశం మొత్తం దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఉదయం తొమ్మిది గంటలు దాటినా సూర్యుడు కనిపించని పరిస్థితి నెలకొంది. విజిబిలిటీ తీవ్రంగా తగ్గిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో గాలిలో కాలుష్యం మరింత పెరగడంతో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 'వెరీ పూర్' స్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకున్నాయి. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో జిఆర్ఏపి- కింద ఆంక్షలను మళ్లీ అమలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. నిర్మాణ కార్యకలాపాలపై పరిమితులు విధించడంతో పాటు, డీజిల్ వాహనాల వినియోగాన్ని నియంత్రిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా సెక్టర్-115 ప్రాంతంలో దట్టమైన పొగమంచు కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

# పల్నాడులో జరిగింది వ్యక్తిగత ఘటన...

మాచర్లలో పిన్నెల్లి సోదరుల అరాచకాలు, వారి దౌర్జన్యాలు ఆనాటి హింసకు నిదర్శనం. ఆ దారుణాలన్నీ మర్చిపోయారని వైసీపీ నేతలు అనుకుంటే అది వారి భ్రమే" అని రవీంద్ర వ్యాఖ్యానించారు. జగన్ హయాంలో డ్రైవర్ హత్య, డాక్టర్ సుధాకర్ ఘటనల్లో బాధితులకు న్యాయం జరగలేదని, నడిరోడ్డుపై జరిగిన ఆ దుర్మార్గాలను ప్రజలు గమనించారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని కొల్లు రవీంద్ర తేల్చిచెప్పారు. "చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు. కుట్రలు చేసేవారే చివరికి ఇరుక్కుంటారు. మద్యం స్కామ్‌తో ఇది మరోసారి స్పష్టమైంది" అని అన్నారు. మద్యం విధానంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని, గత ప్రభుత్వంలో ఏఆర్టీ పేరుతో ప్రజలపై అదనపు భారం మోపారని విమర్శించారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానంతో నాణ్యమైన మద్యం, పక్క రాష్ట్రాలతో సమానంగా, కొన్నిచోట్ల ఇంకా తక్కువ ధరలకే అందుబాటులో ఉందని వివరించారు. మైక్రో బ్రూవరీల అనుమతులు కూడా పర్యాటక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని, పారదర్శకంగానే ఇస్తున్నామని తెలిపారు. అంబేద్కర్ విగ్రహాలపై దాడులు, తిరుపతి ఘటనలు, సోషల్ మీడియాలో తప్పుడు వీడియోల ప్రచారం వెనుక వైసీపీ ఉద్దేశపూర్వక కుట్రలు ఉన్నాయని కొల్లు రవీంద్ర ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాల ద్వారా నిఘా పెంచుతున్నామని, రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ప్రజల విశ్వాసంతో ఏర్పడిన తమ ప్రభుత్వం శాంతి, సౌభ్రాతృత్వాలకే కట్టుబడి ఉందని, హింసా రాజకీయాలకు ఆంధ్రప్రదేశ్‌లో స్థానం లేదని ఆయన పునరుద్ఘాటించారు.

# దావోస్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆదివారం రాత్రి 8.35 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి బయల్దేరి ఢిల్లీ వెళ్లనున్న సీఎం..అక్కడి నుంచి జ్యూరిచ్‌కు వెళ్తారు. ఢిల్లీలో 19 తేదీన రాత్రి 01.45 గంటలకు బయల్దేరి ఉదయం జ్యూరిచ్ విమానాశ్రయానికి చేరుకుంటారు. జ్యూరిచ్‌లోని హిల్టన్ హెూటల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో స్విట్జర్లాండ్ భారతీయ రాయబారి మృదుల్ కుమార్ మర్యాదపూర్వకంగా భేటీ అవుతారు. అనంతరం ఎరోస్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కిషోర్ లుల్లా, సహ అధ్యక్షులు రిధిమా లుల్లా, స్వనీత్ సింగ్‌లు కూడా ముఖ్యమంత్రితో సమావేశం అవుతారు. అనంతరం భారత ఎంబసీ ఆధ్వర్యంలో జ్యూరిచ్‌లోని హిల్టన్ హెూటల్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు. మొత్తం 20 దేశాల నుంచి వచ్చే ఎన్ఆర్టీలతో నిర్వహించే తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొని తెలుగు ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు జ్యూరిచ్ నుంచి రోడ్డు మార్గాన దావోస్ వెళ్తారు. దావోస్‌లో తొలిరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటక విభాగాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో వివిధ దేశాల మధ్య జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం టాటాసన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి ముఖ్యమంత్రితో భేటీ కానున్నారు. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ కూడా దావోస్ వేదికగా సీఎంతో సమావేశం అవుతారు. విదేశీ మీడియా సంస్థ పొలిటికోకు ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు.

**దిగ్గజ పారిశ్రామిక ప్రతినిధులతో సీఎం ముఖాముఖి**

దావోస్ రెండో రోజు పర్యటనలో భాగంగా హెూటల్ మోరోసాని ప్రోమెనేడ్‌లో ఇండియా ఎట్ సెంటర్ జియోగ్రఫీ గ్రోత్ - ఏపీ అడ్వాంటేజ్ పేరిట సీఐఐ నిర్వహిస్తున్న బ్రేక్ ఫాస్ట్ సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. అనంతరం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం ఛైర్మన్ సీఈఓ అరవింద్ కృష్ణతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. ఈ భేటీకి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా హాజరుకానున్నారు. గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తోనూ సీఎం సమావేశం కానున్నారు. ముఖాముఖి భేటీల అనంతరం ఏపీ లాంజ్‌లో నిర్వహించనున్న వన్ ఫ్యామిలీ- వన్ ఎంటర్ ప్రెన్యూర్ ప్యానల్ డిస్కషన్‌కు సీఎం హాజరుకానున్నారు. అనంతరం ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ సీఎన్ బీసీ ఇంటర్నేషనల్‌కు కూడా ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు. దావోస్ కాంగ్రెస్ సెంటర్‌లో వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ డారెన్ టాంగ్, అనిల్ మూర్తిలతో సీఎం కొద్దిసేపు సమావేశం అవుతారు. ప్రపంచ ఆర్థిక సదస్సు సెషన్‌లో ఎనర్జీ ట్రాన్సిషన్ లీడర్స్ సమావేశంలోనూ ముఖ్యమంత్రి పాల్గొంటారు. స్విట్జర్లాండ్ ఆర్థిక వ్యవహారాల డిప్యూటీ మినిస్టర్ హెలెన్ బడ్లిజెర్ అర్టెడా, రాయబారి ఆండ్రియా రౌబర్‌తో సీఎం చర్చలు జరుపుతారు. అలాగే స్విట్జర్లాండ్ పార్లమెంటు సభ్యుడు, భారత- స్విస్ ఫ్రెండ్ షిప్ గ్రూప్ అధ్యక్షుడు నిక్ గుగ్గర్ సహా ఇతరులతో సీఎం సమావేశం కానున్నారు. అనంతరం ఎన్విడియా ఉపాధ్యక్షుడు కాలిస్టా రెడ్మండ్‌తో సీఎం భేటీ అవుతారు. ఇజ్రాయెల్ ఆర్థిక పారిశ్రామిక విభాగం మంత్రి నిర్ బర్కత్, ఆ దేశ ట్రేడ్ కమిషనర్ రోయ్ ఫిషర్, స్విట్జర్లాండ్‌లో ఇజ్రాయెల్ ఎకనామిక్ ట్రేడ్ మిన్ హెడ్ షిర్ స్లడ్జ్కి తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరపనున్నారు. రెండో రోజు సాయంత్రం జేఎస్ డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్ ఎండీ సజ్జన్ జిందాల్, జెఎస్ డబ్ల్యూ సిమెంట్స్, పెయింట్స్ సంస్థల ఎండీ పార్థ్ జిందాల్‌తోనూ సీఎం భేటీ అవుతారు. అంతర్జాతీయ కంటైనర్ లాజిస్టిక్స్ సంస్థ మొలర్ మేర్స్క్ సీఈఓ విన్సెంట్ క్లెర్క్ తో సీఎం ముఖాముఖి సమావేశం అవుతారు. ఈ రెండు సమావేశాలకూ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కుడా హాజరు కానున్నారు. అనంతరం జాన్ కాక్రిల్ సంస్థ గ్రూప్ సీఈఓ జీన్ లక్ మారాంగేతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. విజన్ టు వెలాసిటీ- డెప్లాయింగ్ ఇన్నోవేషన్ ఎట్ స్కేల్ పేరిట నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరవుతారు.

**ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ చర్చలకు సీఎం హాజరు :** దావోస్‌లో మూడో రోజు వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాంగ్రెస్ సెంటర్‌లో జరిగే పారిశ్రామిక పురోగతి అంశంపై నిర్వహించే సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. హెూరైసిస్ ఛైర్మన్ ఫ్రాంక్ రిచర్ తో భేటీ కానున్నారు. తమారా హాస్పిటాలిటీ సంస్థ ఫౌండర్ సృష్టి శిబులాల్, ఆ సంస్థ సీఓఓ కుష్బు అవస్థి, కాలిబో ఏఐ అకాడెమీ సీఈఓ రాజ్ వట్టికుట్టి, స్కాట్ శాండ్స్చుఫర్ లు సమావేశం ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతారు. అనంతరం ఏపీ సీఎన్ఎఫ్ నిర్వహించే హీలింగ్ ప్లానెట్ త్రో రీజెనరేటివ్ ఫుడ్ సిస్టమ్స్ పేరిట జరిగే చర్చా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు.
ఆ తర్వాత ట్రిలియన్ డాలర్ పైవోట్ రీరైటింగ్ మార్కెట్ సిగ్నల్స్ ఫర్ నేచర్ పాజిటివ్ గ్రోత్ అనే అంశంపై చర్చా కార్యక్రమంలోనూ సీఎం పాల్గొంటారు. బ్లూమ్ బెర్గ్ సంస్థ నిర్వహించనున్న ట్రిలియన్స్ ఆఫ్ డాలర్స్ ఏఐ మూమెంట్ ట్రాన్స్ఫార్మింగ్ గ్లోబల్ ఎకానమీ సెషన్ లో ముఖ్య వక్తగా ప్రసంగించనున్నారు. ఏపీ లాంజ్ లో నిర్వహించే బిల్డింగ్ ఇండియా ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్యక్రమంలో కేంద్ర మంత్రులతో కలిసి సీఎం హాజరు అవుతారు. వాతావరణ మార్పులపై ఫైనాన్సింగ్ రీజెనరేషన్ మొబిలైజింగ్ కేపిటల్ పేరిట నిర్వహించే మరో కార్యక్రమంలోనూ ముఖ్యమంత్రి పాల్గొంటారు. మొత్తంగా దావోస్‌లో 36 కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. ప్రభుత్వాల మధ్య జరిగే 3 సమావేశాల్లో పాల్గొంటారు. పారిశ్రామికవేత్తలతో 16 వన్ టు వన్ సమావేశాలు జరగనున్నాయి. 9 రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్లీనరీ సెషన్స్‌లో సీఎం పాల్గొంటారు. సీఎన్బీసీ ఇంటర్నేషనల్ సహా వివిధ అంతర్జాతీయ మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇస్తారు. పర్యటన తొలి రోజున జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పొరా మీటింగ్‌లో పాల్గొంటారు. జనవరి 22 తేదీన దావోస్ నుంచి జ్యూరిచ్ కు చేరుకుని స్విడ్జర్లాండ్ కాలమానం ప్రకారం 2.35 గంటలకు స్వదేశానికి బయల్దేరి రానున్నారు. 23వ తేదీ ఉదయం 8.25 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్ చేరుకోనున్నారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
ఆదివారం, జనవరి 18, 2026


# "రైజ్" ద్వారా మహిళా పారిశ్రామిక వేత్తల ఆలోచనలకు కార్యరూపం..

**రాష్ట్రంలోనే రూరల్ ఇన్క్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్షిప్ సెంటర్ (రైజ్) ఏర్పాటు అయిన తొలి జిల్లాగా ఎన్టీఆర్ జిల్లాకు గుర్తింపు**

**రైజ్ సెంటర్ నిర్వహణకు నీతి ఆయోగ్ కు 1.67 కోట్ల ప్రతిపాదనలు..**

**జిల్లాలో 5 వేల మంది మహిళలను పారిశ్రామికవేత్తలను చేయాలన్నదే లక్ష్యం..**

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- మహిళా పారిశ్రామికవేత్తల ఆలోచనలకు రూరల్ ఇన్క్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్షిప్ సెంటర్ (రైజ్) ద్వారా కార్యరూపం ఇస్తున్నా మని.. జిల్లాలో 5 వేల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేసి ఒక కుటుంబం _ ఒక పారిశ్రామిక వేత్త సంకల్పాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త సంకల్పాన్ని నెరవేర్చేందుకు రాష్ట్రంలో తొలిసారిగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నీతి ఆయోగ్ ద్వారా ఇబ్రహీం పట్నం మండలం గుంటుపల్లి జిల్లా పరిషత్ ఆవరణంలో ఏర్పాటు చేసిన రూరల్ ఇన్క్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్షిప్ సెంటర్ (రైజ్) ను శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పరిశీలించి మహిళా పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక రంగాన్ని ప్రగతి పథంలో పయనింపజేసేందుకు పెద్దఎత్తున పెట్టుబడులను, వ్యవస్థాపకతను, ఉపాధిని, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఆలోచనలు ఆచరణలో పెట్టేందుకు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఒక కుటుంబం ఒకపారిశ్రామిక వేత్త సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో 5 వేల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అడుగులు వేశామని ఇప్పటికే 1000 మందికి పైగా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నేతృత్వంలోని నీతి ఆయోగ్ రాష్ట్రంలో తొలి సారిగా ఎన్టీఆర్ జిల్లాకు రైజ్ కేంద్రాన్ని మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ఆగస్టు నెలలో ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి జిల్లా పరిషత్ ఆవరణంలో ఏర్పాటు చేసిన రైజ్ సెంటర్ ద్వారా మహిళలకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, ఎలిప్, వికాశ, స్కిల్ డెవలప్మెంట్ వంటి సంస్థల ద్వారా పారిశ్రామిక రంగంపై శిక్షణను అందిస్తున్నామన్నారు. మహిళలకు స్కిల్ డెవలప్మెంట్, మార్కెటింగ్, ఫైనాన్స్, సోషల్ మీడియా ప్లాట్ఫామ్ వినియోగం వంటి అంశాలలో పూర్తి స్థాయిలో శిక్షణ అందిస్తున్నామన్నారు. రైజ్ సెంటర్ నిర్వహణకు రూ. 1.67 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని నీతి ఆయోగ్ కు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. నీతి ఆయోగ్ సహకారంతో జిల్లాలో పెద్ద ఎత్తున మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందన్నారు. రైజ్ శిక్షణ కేంద్రం నిర్వహణకు మేనేజర్ ను నియమించామని సెంటర్ నందు ఇంటర్నెట్, కంప్యూటర్ల సౌకర్యాలను ఏర్పాటు చేశామని మహిళలకు పారిశ్రామిక రంగంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించి వారి ఆలోచనలను ప్రాజెక్టుగా మలచి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ చేయడం, ఆదాయం పెంచుకునే మార్గాలు ఈ కేంద్రం ద్వారా నేర్చుకోవచ్చు అన్నారు. మహిళల్లో దాగివున్న సృజనాత్మక శక్తిని గుర్తించి ప్రోత్సహించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని వివరించారు. గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాలు ఇప్పటికే విజయవంతంగా పారిశ్రామిక యూనిట్లను నిర్వహించుకుని మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతున్నారన్నారు. మహిళలకు అందుబాటులో ఉన్న పథకాలు, బ్యాంక్ లింకేజ్ రుణాలను సద్వినియోగం చేసుకోవడం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ఆన్లైన్ మార్కెటింగ్ అవకాశాలను వినియోగించుకోవడం వంటి అంశాలలో మహిళలకు చైతన్యవంతులను చేసేందుకు (రైజ్) ఉపయోగపడుదుతుందన్నారు, జిల్లా తలసరి ఆదాయం గణనీయంగా పెంచాలన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త సంకల్పం ఎంతో దోహదపడుతుందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని.. పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి ఆర్థిక పరిపుష్టి సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కె. చైతన్య, డిఆర్డిఎ పిడి ఏవిఎస్ నాంచారారావు, మెప్మా పిడి కృష్ణ ప్రసాద్, ఉద్యాన శాఖ అధికారి బాలాజీకుమార్, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి పి. జ్యోతి, స్కిల్ డవలంమెంట్ అధికారి శ్రీనివాసరావు, స్థానిక తహాశీల్దార్ వై. వెంకటేశ్వరావు, ఎంపిడివో డి. శకుంతల మహిళా పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.



# కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగల జాబితాలో చేర్చడం ఆనందదాయకం

## -ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-

ఈ నెల 20వ తేదిన జరిగే అధికారిక కార్యక్రమమైన కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, యంత్రాంగం విజయవంతం చేయాల్సిందిగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ పిలుపునిచ్చారు.మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డూండి రాకేష్ మాట్లాడుతూ... సంక్రాంతి సంబరాలు జరుపుకున్నట్లుగానే ఈ నెల 20న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని జరుపుకోవాలి. మఘశుద్ధ విదియ రోజున జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా చేయడం ఆనందదాయకం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందే ఆర్యవైశ్యుల కోరిక మేరకు మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. మేనిఫెస్టో ప్రకారం కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ కార్యక్రమాన్ని అధికారిక కార్యక్రమం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి ఏడాదిలోనే.. తిరుమల వెంకటేశ్వర స్వామికి, కనకదుర్గమ్మ అమ్మవారికి, శ్రీశైల మల్లన్న స్వామికి పట్టువస్త్రాలు సమర్పించినట్లుగానే స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తూ. గో జిల్లా పెనుగొండలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారికి కూడా పట్టువస్త్రాలు సమర్పించే కార్యక్రమం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఆచారం సదా ఇలాగే కొనసాగుతుంది. కన్యకాపరమేశ్వరి అమ్మవారికి గౌరవం దక్కితే ఆ గౌరవం ఆర్యవైశ్యులందరికీ దక్కినట్లే. గత వైసీపీ హయాంలో దేవాదాయశాఖ మంత్రిగా ఉండిన వ్యక్తి వైశ్యుల కోసంగానీ.. శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాల అభివృద్ధికిగానీ ఏమీ చేయలేదు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్యవైశ్యుల కోరికను మన్నించారు. అమ్మవారి ఆత్మార్పణ దినాన్ని రాష్ట్ర పండుగగా తీర్చిదిద్దారు. స్టేట్ ఫెస్టివల్స్ గా చేశారు. జీఐడీ శాఖ వారు ఇచ్చిన జీవో నెం.15 లో 25 స్టేట్ ఫెస్టివల్స్ గా డిక్లేర్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 24 కార్యక్రమాలను డిసైడ్ చేసింది. వీటిలో 3 కార్యక్రమాలు ఆర్యవైశ్యులకు సంబంధించినవిగా ఉండడం ఆనందదాయకం. తమను ప్రభుత్వం గుర్తించడంపట్ల ఆర్యవైశ్యులందరూ సగౌరవంగా గర్విస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాలను 20 వ తేదిన జరిగే అధికారిక కార్యక్రమానికి సిద్ధం చేయాలి. కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు పెద్దపీట వేసిందనడానికి జీవో నెం.15 నిదర్శనం. అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం మరువలేనిది. తెలుగు ప్రజల గౌరవం, అభ్యున్నతి కోసం తన ప్రాణ త్యాగం చేసిన వ్యక్తి. పొట్టిశ్రీరాములు పేరున శ్మృతివనం నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సహృదయంతో స్పందించారు. అమరావతి నడిబొడ్డున 6.8 ఎకరాల భూమిని పొట్టిశ్రీరాములు స్మృతివనానికి కేటాయించారు. ఇటీవల పొట్టిశ్రీరాములు 125 వ జయంతి ఉత్సవాలు జరగబోతున్నాయి. మార్చి 16న ఆయన 58 రోజుల దీక్షకు ప్రతీకగా 58 అడుగుల విగ్రహావిష్కరణ చేయనున్నాం. తమ ట్రస్టుకు ప్రభుత్వ అండదండలు మెండుగా ఉన్నాయి. చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి వైశ్యులు ఎంతో రుణపడి వున్నారు. ఆర్యవైశ్యులపై కూటమి ప్రభుత్వానికి ఉన్న ప్రేమ దీంతో అర్థమౌతుంది. పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ గ్రామం కన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మస్థలం. ఈ గ్రామానికి వాసవి పెనుగొండ అని పేరు పెట్టాలని వచ్చిన ప్రభుత్వాలనల్లా కోరాం. ఎన్ని ప్రభుత్వాలు మారినా దానిపై దృష్టి పెట్టలేదు. చివరకు చంద్రబాబు అంగీకరించారు. పెనుగొండ గ్రామాన్ని వాసవీ పెనుగొండగా మారుస్తూ జీవో ఎంఎస్ నెం. 521 తేగలిగామంటే కూటమి ప్రభుత్వ నిర్దిష్ట పాలనకు నిదర్శనం. మేనిఫెస్టోలో పెట్టకపోయినా ఆర్యవైశ్యుల కోరిక మేరకు వాసవీ పెనుగొండ గ్రామంగా పేరు పెట్టారు. మాఘశుద్ధ విదియ రోజున కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా జరుపుదాం. అధికారులకు, నాయకులకు ఆహ్వాన పత్రికలు పంపుతున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి. కన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మస్థలమైన పెనుగొండను వాసవీ పెనుగండగా మార్చినందుకు ధన్యవాదాలు. ప్రజలు మెచ్చే పరిపాలన సాగిస్తున్నారు. ఆర్యవైశ్యులకు నారా లోకేష్ సహకారం మెండుగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ల సహకారంతో ఆర్యవైశ్య కార్పొరేషన్ ను మరింత బలోపేతం చేస్తామని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్ తెలిపారు.

# విస్తృతంగా యాంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టండి



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- విస్తృతంగా యాంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టమని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె. అర్జున రావు అన్నారు. శనివారం ఉదయం బయాలజిస్ట్, మలేరియా సిబ్బంది తో యాంటీ లార్వా ఆపరేషన్ విస్తృతంగా చేప్పటాలని ఆదేశించారు. సైడ్ డ్రైన్ లలో నీటి నిలువల వల్ల కాలువలో దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశాలు ఉన్నందున వాటిలో డిసిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేసి, సైడ్ డ్రైన్ లో నీటి ప్రవాహం లో ఎటువంటి ఆటంకం లేకుండా పరిశుభ్రపరిచి, యాంటీ లార్వా ఆపరేషన్ లో భాగంగా దోమలు ఉత్పత్తి చెందకుండా ఎం.ఎల్ ఆయిల్ స్ప్రే, ఫోగ్గింగ్ చెయ్యాలని అన్నారు. కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్కలను పరిశుభ్రపరచటమే కాకుండా ఎం.ఎల్ ఆయిల్ స్ప్రే చేసి, కలవపైన దోమలు ఉత్పత్తి కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మరోవైపు మలేరియా సిబ్బంది బోట్ల సహాయంతో గొర్రెపుడెక్కలను తొలగించి, కాల్వ ప్రవాహంలో ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకొని ప్రజలకు దోమల వల్ల ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అన్నారు.



# రాఘవాపురం గ్రామంలో సంక్రాంతి ముగ్గులు పోటీలు

## మొదటి బహుమతి విజేతగా నిలిచిన దొడ్డవరపు నందు

ప్రజాభూమి ప్రతినిధి - కోట

నెల్లూరు జిల్లా కోట మండలం కేశవరం గ్రామ పంచాయతీ రాఘవాపురం గ్రామంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగింది. 40 మంది మహిళలు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొని అనేక రకాల ముగ్గులను వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హైదరాబాదులో నివాసం ఉంటున్న కోకొల్లు హర్షవర్ధన్, అంజనీ భార్గవి దంపతులు మరియు రాఘవాపురం నివాస యువకులు కోకొల్లు .అనిల్ కుమార్, కోకొల్లు అంకయ్య, చిట్టేటి.మణి, దుప్పల సునీల్ మరియు చాపల.విష్ణులు బహుమతులను ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి బహుమతి స్టీల్ డ్రమ్ము విజేతగా దొడ్డవరపు. నందు, రెండవ బహుమతి, కుక్కర్ విజేతగా కోకొల్లు.ఇందిరమ్మ, మూడవ బహుమతి, నాన్ స్టిక్ ప్యాన్ విజేతగా కోకొల్లు.సుష్మలు నిలిచారు. 4, 5, 6వారలకు స్టీల్ బిందెలను పోటీలలో పాల్గొన్న మిగిలిన 34 మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులుగా స్టీల్ మగ్గులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నెల్లూరు జిల్లా సైనిక్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ గోనుపల్లి హరికృష్ణ, కేశవరం సర్పంచ్ శ్రీరామ్ కృష్ణ స్వాతి, గురుస్వామి, చిట్టేడు సొసైటీ మాజీ చైర్మన్ వులవకాయల. ప్రసాద్, ముమ్మడి శ్రీనివాసులు, ఇరగరాజు.మనోహర్, గోనుపల్లి రమేష్, కొనుగూరు సురేంద్ర, మరియు గ్రామ పెద్దలు పాల్గొని బహుమతులను వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువత మరియు మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా రాఘవాపురం గ్రామంలో పుట్టి, అసిస్టెంట్ కోరియోగ్రాఫర్ గా ఎదుగుతున్న వర్ధమాన డాన్స్ మాస్టర్ చాపల సుధీర్ నిలిచారు. తన టీమ్ ద్వారా డాన్స్ వేయించి ప్రేక్షకులను ఉత్తేజ పరచడం జరిగింది.

# శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో దాతల సాయంతో ప్రతి శనివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి - కోట

నెల్లూరు జిల్లా కోట పట్టణంలోని శ్రీశ్రీ లక్ష్మమ్మ కాలనీలో వెలసి ఉన్న శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం దాతల దాతృత్వంతో అన్న ప్రసాద వినియోగం



కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా స్వామి వారు ప్రత్యేక పూల అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం స్వామి వారి భక్తి కీర్తనలు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# కూటమి ప్రభుత్వం పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం నింపుతుంది

**కాకినాడలో ఏఎం గ్రీన్ వారి గ్రీన్ ఆమ్మోనియా ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**




ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ

'ప్రభుత్వాలు, పార్టీలు మారినా పరిపాలనా పరమైన విధానాలు మాత్రం స్థిరంగా ఉండాలి. గత పాలకులు- రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారులను బెదిరించి, కోర్టుకు ఈడ్చి నానా ఇబ్బందులుపెట్టారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రతి అడుగులో పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపుతుంది. వారికి అండగా నిలుస్తుంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని మా ప్రభుత్వం నుంచి పెట్టుబడిదారులకు ఎలాంటి వేధింపులు ఉండవ'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు సానుకూల వాతావరణం కల్పిస్తున్నామన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ని అగ్రగామిగా నిలిపే దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. పునరుత్పాదక ఇంధన రంగంలో రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేశ కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు కీలక మైలురాయి అని చెప్పారు. శనివారం కాకినాడలోని వాకలపూడిలో చంద్రబాబు నాయుడు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ గారితో కలసి ఏఎం గ్రీన్ సంస్థ వారి గ్రీన్ అమ్మోనియా-గ్రీన్ హైడ్రోజన్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేశారు. గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ నిర్మాణాన్ని ప్రారంభించారు. ప్లాంట్ నమూనాని పరిశీలించి. యంత్ర పరికరాల పైలాన్ ను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలం అని గ్రీన్ కో వ్యవస్థాపకులు చలమలశెట్టి అనిల్ నిరూపించారు. అనేక కష్టనష్టాలను తట్టుకుని ఈ రోజున ఏఎం గ్రీన్ కంపెనీ స్థాపించారు. కాకినాడలో 495 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ. 15, 600 కోట్లు పెట్టుబడితో ప్రారంభం అవుతున్న ఈ సంస్థలో 8 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పాదక ఇంధన పెట్టుబడులు రానున్నాయి. 2027 ఏడాది చివరికి తొలి దశ కమిషనింగ్ లక్ష్యంగా, పునరుత్పాదక ఇంధన ఆధారిత శుద్ధ ఇంధన కేంద్రంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోబోతోంది. నిర్మాణ దశలో సుమారు 8,000 మందికి, ఆపరేషన్ దశలో సుమారు 1,500 మందికి ప్రత్యక్ష ఉపాధి, పరోక్షంగా కొన్ని వేల మందికి దీర్ఘకాల ఉపాధి అవకాశాలు సృష్టించే ఈ ప్రాజెక్టు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వ్యవస్థాపకులు అయిన చలమలశెట్టి అనిల్ కి, మహేష్ కి అభినందనలు తెలియజేస్తున్నాను.క్లీన్ ఎనర్జీ పాలసీతో విధానపరమైన స్పష్టత ఇచ్చాం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుంది. ఆ ప్రయత్నాల్లో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు కీలక అడుగు. పునరుత్పాదక ఇంధన రంగాన్ని ప్రోత్సహిస్తూ, ఆ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యం. అందుకు ఏఎం గ్రీన్ ఎనర్జీ ముందుకు రావడం ఆనందందాయకం. ఆ దిశగా కూటమి ప్రభుత్వం వేసిన బలమైన అడుగు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024. ఈ పాలసీ రాష్ట్రాన్ని భవిష్యత్ పునరుత్పాదక ఇంధన సామర్థ్య కేంద్రంగా, పునరుత్పాదక ఇంధన వనరుల ఉత్పత్తి హబ్‌గా తీర్చిదిద్దబోతోంది. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి శుద్ధ ఇంధనాల ఉత్పత్తికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించగలిగితే పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరుగుతుంది.పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు కీలక అడుగు. ఏఎం గ్రీన్ సంస్థ ఏడాదికి 0.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమ్మోనియా సరఫరా చేసేందుకు జర్మనీకి చెందిన ప్రముఖ ఇంధన సంస్థ Uniper తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇది భారత దేశం నుంచి యూరోపియన్ దేశాలకు జరుగుతున్న తొలి శుద్ధ ఇంధన ఎగుమతి ఒప్పందం. ఈ చారిత్రాత్మక ఒప్పందానికి ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా ఉండడ మనందరికీ గర్వకారణం. వాతావరణంలో కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా వాతావరణంలో మార్పులను నిలవరించ వచ్చు. ఒక్క సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతను తగ్గించినా బలమైన మార్పు వస్తుంది. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, కాకినాడ జిల్లా ఉన్నతాధికారులు, ఏఎం గ్రీన్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈవో కృషి అభినందనీయం



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనక దుర్గమ్మ ఆలయ ఈఓ (E.O) వి.కే. శీనా నాయక్ సరికొత్త వ్యూహాలు అద్భుతమైన ఫలితాల ను ఇస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ఆయన స్వయంగా పర్యవేక్షిస్తూ అమలు చేస్తున్న సంస్కరణలు భక్తుల ప్రశంసలు అందుకుంటున్నాయి. ఆలయ ప్రవేశ ద్వారం వద్ద ఉన్న అన్ని క్యూ లైన్లు కలిసే ప్రధాన 'స్కానింగ్ పాయింట్' వద్ద ఈఓ స్వయంగా కూర్చుని



పర్యవేక్షించడం ద్వారా అద్భుత మార్పులు వచ్చాయి. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో క్రమశిక్షణ పెరిగింది.ఆదాయం పెరుగుదల: క్యూ లైన్ల క్రమబద్ధీకరణ మరియు పారదర్శకత కారణంగా ఆలయ ఆదాయం గణనీయంగా పెరిగింది.వేగవంతమైన దర్శనం: భక్తులు గంటల తరబడి వేచి ఉండకుండా, అన్ని క్యూ లైన్లు వేగంగా కదిలేలా చేయడం వల్ల సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం సులభతరమైంది.అనధికార వీఐపీ దర్శనాలకు అడ్డుకట్ట: ప్రోటోకాల్ లేని, అనధికారిక వీఐపీ దర్శనాలను పూర్తిగా నిలిపివేయడం ద్వారా సామాన్య భక్తులకు ప్రాధాన్యత లభిస్తోంది.సిబ్బందిలో క్రమశిక్షణ: నిరంతరం వైర్‌లెస్ సెట్‌తో సిబ్బంది సమన్వయం చేస్తూ, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం పెంచుతూ ఆలయ యంత్రాంగంలో కొత్త ఉత్సాహం నింపారు.ఈఓ సీనానాయక్ అంకితభావం, కఠోర శ్రమ మరియు ప్రత్యక్ష పర్యవేక్షణ కారణంగా ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభతో పాటు పరిపాలనా పరమైన పారదర్శకత వెల్లివిరుస్తోంది. సామాన్య భక్తుల పట్ల ఆయన చూపిస్తున్న చొరవ నిజంగా అభినందనీయం

ప్రజాభూమి

ఏలూరు,పశ్చిమగోదావరి

ఆదివారం, జనవరి 18, 2026



# వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

## శ్రీ శోభనాచలంలో మాఘమాస రథసప్తమి శాంతి కల్యాణ మహోత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలోని సుప్రసిద్ధ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానంలో మాఘమాస రథసప్తమి శాంతి కల్యాణ మహోత్సవాలు సోమవారం నుండి ఈ నెల 29 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి తెలిపారు. ఈ నెల 25న గోదా కళ్యాణం, 26న ఉదయం ఆగిరిపల్లి మాడవీధుల్లో విశేష జన వాహినితో దివ్య రథోత్సవం జరుగుతుందని వెల్లడించారు. ఆలయ అర్చకులు వేదాంతం శేషు బాబు, గుడిపూడి అనంతకృష్ణులు మాట్లాడుతూ ఉత్సవకాలంలో ప్రతిరోజూ సుప్రభాత సేవ, పూజలు, ఊంజల సేవ, భజనలు నిర్వహిస్తామని కావున పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఇదిలా ఉండగా శుక్రవారం, శనివారం నమ్మాళ్వార్ అధ్యయనోత్సవం, పరమపదోత్సవం నిర్వహించి ద్రవిడప్రబంధ పారాయణం, నమ్మాళ్వార్ స్నపన, అలంకరణ, ప్రదక్షిణ కార్యక్రమాలు చేశారు. అధ్యయనపరులుగా పంచాంగం రామానుజాచార్యులు పాల్గొనగా, ఉభయదాతలుగా మానేపల్లి శ్రీనివాస్–సునీత దంపతులు, మానేపల్లి సాయికృష్ణప్రసాద్–జ్యోతి దంపతులు వ్యవహరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్ని బాదిత కుటుంబానికి రైతు కుటుంబం చేయూత



ప్రజాభూమి ప్రతినిధి, వేలేరుపాడు

మండలంలోని గాలి వారి గుంపులో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన గాలి చంద్రయ్య కుటుంబానికి రేపాకగొమ్ము గ్రామానికి చెంది న చందా కనకారావు వారి కుమార్తెలు, వారి అమ్మ మ్మ స్వర్గీయ చనుపల్లి నాగమ్మ జ్ఞాపకార్థం 4000 రూపాయలు నగదు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన తమకు చందా కనకారావు కుటుంబం కష్టకాలంలో ఆదుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని బాధిత కుటుంబీకులు పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు

పాలకొల్లు మండలం లంకలకోడేరు లో 1991-92 వ తరగతి విద్యార్థుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1991-92 బ్యాచ్ 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఈ రోజు అనగ శనివారం ఉదయం 9-00 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు సందడి వాతావరణం లో జరిగినది. 34 సంవత్సరాల తరువాత బాల్య స్నేహితులు అందరూ వారి తరగతి గదులకు వెళ్లి గత స్మృతులను మననం చేసుకున్నారు. బడి ప్రంగణంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు సందడిగా గడిపారు.గురువులను సన్మానించారు.



## సర్పంచ్ భర్తను పరామర్శించిన వైసిపి నాయకులు

అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి

అమలాపురం రూరల్ కామనగరువు తలకు గాయమై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కామనగరువు సర్పంచ్ నక్కా అరుణ కుమారి భర్త చంద్రశేఖర్ ను కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు అమలాపురం నియోజకవర్గ పార్లిమెంట్ కో-ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ ,జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ,అమలాపురం నియోజకవర్గ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్. ఈ కార్యక్రమం పాల్గొన్న లో గన్నవరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ,రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు ,రాజులపూడి భాస్కరరావు,తిరుకోటి సతీష్ ,దూడల ఫణి ,మరియు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట

ఆత్రేయపురం - కలియుగ వైకుంఠం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి సన్నిధిలో శనివారం భక్తులు పోటెత్తారు. ఉదయం వేకువజామునే సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నిరాజనం, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభంగా నిర్వహించి అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. రాష్ట్ర నలుమూలల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసి పోయింది. సంక్రాంతి పండుగ సెలవులు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు ఏర్పాట్లును పర్యవేక్షించారు. పిల్లకు బిస్కెట్ ప్యాకెట్లు, పాలు, క్యూలైన్లో భక్తులకు త్రాగడానికి నీరు ఏర్పాటు చేసారు. భక్తులకు స్వామివారి దర్శనం అనంతరం ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు. స్వామి వారి దర్శనానికి వివిధ శాఖల అధికారులు, ప్రముఖ రాజకీయ నాయకులు, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి కుటుంబ సభ్యులు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వివిధ రాష్ట్రాల నుండి ప్రత్యేక బస్సులు నడిపించారు. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా క్యూలైన్ల వద్ద పర్యవేక్షించారు.



### గోవింద నామస్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం



## సేవా దృక్పథంతో కొల్లు వెంకన్న ఫౌండేషన్

### నిరుపేదలకు స్వీట్లు వస్త్రాలు పంపిణీ భారీగా తరలివచ్చిన ఆశావాహులు

కాజులూరు,ప్రజాభూమి ప్రతినిధి

గత 30 సంవత్సరాలుగా సేవే లక్ష్యంగా కొల్లు వెంకన్నా ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు పలు సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు కొల్లు వెంకన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు ,పెనుమళ్ళ సహకారం సంఘం అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.ఈమేరకు సంక్రాంతి పురస్కరించుకుని కాజులూరు మండలం అయితపూడి గ్రామంలో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరంతరంగా కొనసాగుతున్న సంప్రదాయం మేరకు పేదలకు సేవా కార్యక్రమంలో భాగంగా ఆయన స్వగృహంలో మహిళలకు చీరలు, స్వీట్లు, పురుషులకు దుప్పట్లు, తువ్వాళ్లు పంపిణి చేశారు . వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన సుమారు 500 మందికి నూతన వస్త్రాలు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని కొల్లు వెంకటేశ్వర రావు తోపాటు ఆయన భార్య వరలక్ష్మి, కుమారులు చైతన్య కృష్ణ, కోడలు మణికుమారి, బావలు పంపన వెంకటేశ్వరరావు,శకుంతల, సురిశెట్టి రామస్వామి,రాణి కుటుంబ సభ్యులు బంధుమిత్రులుతో కలిసి ఉత్సాహంగా ఉల్లాసంగా ఇక్కడకు వచ్చిన వారికి ప్రేమతో అందజేశారు. ఈసందర్బంగా వెంకటేశ్వరరావు గత 30 సంవత్సరాలుగా చేస్తున్న సేవలు చేస్తూ పెనుమళ్ళ సొసైటీ చైర్మన్‌గా, ద్రాక్షారామం మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా సేవలు ప్రస్తుతం సేవలందిస్తున్న వెంకటేశ్వరరావు అయిత పూడి గ్రామ మాజీ సర్పంచ్ గా, ఆక్వా సాగులో రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డును సొంతం చేసుకున్న వెంకటేశ్వరరావు గొల్లపాలెం లైన్స్ క్లబ్ సెక్రటరీగా సేవా కార్యక్రమాలు చేస్తూ గ్రామస్తులు తోపాటు పలువురు ప్రశంసలు అందుకుంటున్నారు.



## లింగంపర్తి సర్పంచ్ యార్లగడ్డ చంద్ర రేఖ కుటుంబాన్ని పరామర్శించిన కూటమి నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామ సర్పంచ్ యార్లగడ్డ చంద్రలేఖ మామగారి రాజా చౌదరి తండ్రి యార్లగడ్డ చలమయ్య చౌదరి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. వారి కుటుంబాన్ని ఏలేశ్వరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు తోపాటు కూటమి నాయకులు పెంటకోట శ్రీధర్. నూకతాటి ఈశ్వరుడు తదితరులు శనివారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## రమణయ్యపేట జే అన్నవరం ఆర్ అండ్ బి రహదారి ని త్వరితగతి న పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలి



### రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే వరుపుల విజ్ఞప్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏఎమ్ గ్రీన్ సంస్థ వారు 18 వేల కోట్ల రూపాయలతో కాకినాడలో ఏర్పాటు చేయనున్న "గ్రీన్ హైడ్రోజన్ మరియు గ్రీన్ అమ్మోనియా" పరి శ్రమ శంకుస్థాపన కార్యక్రమానికి శనివారం కాకినాడ విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ని కలిసి ఇటీవల అగ్ని ప్రమా దంలో సర్వమూ కోల్పోయి నిరాశ్రయులైన రౌతులపూడి మండలం, సార్లంక గ్రామ గిరిజనులకు త్వరితగతిన నూతన గృహాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అలాగే ఏలేశ్వరం మండలంలోని రమణయ్యపేట - జె. అన్నవరం రహదారి త్వరితగతిన నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదు శాశ్వత సభ్యురాలు పరుపుల సత్య ప్రభ కోరుతూ వినతి పత్రాలు అందించారు.

## శిథిలావస్థకు చేరిన దశాబ్దాల నాటి డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి





తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామం లో రోడ్ ప్రక్క అక్రమ నిర్మాణాలను తొలగించి పక్కా డ్రైన్ నిర్మాణం పనులు పంచాయతి అద్వర్యం లో చేపట్టుతున్నట్లు సర్పంచ్ గండి రాంబాబు తెలిపారు.
చురుకుగా పనులు సాగుతున్నాయని రోడ్ మార్జిన ఆక్రమణలు నిర్మూలించటం ద్వారా, విశాలమైన డ్రైన్ ఏర్పాటు అవుతోందని, దీనివల్ల సమీపం లో నివాసం వుండే గ్రామస్థుల ఇళ్లకు నీటి ముంపు బెడద తగ్గుతుందని ఆలోచన చేసి నిర్మాణ సమయం లో ప్రజో పయోగ కార్యక్రమంగా డ్రైన్ నిర్మాణాల కొరకు పంచాయతీ లో తీర్మానం చేసి డ్రయిన్ కోసం ఆక్రమణలు తొలగిస్తున్నట్లు తెలిపారు. గజ్జరం పంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ బి రోడ్ల ప్రక్క ఆక్రమణలు తొలగింపు మండలం లో ఒక రోల్ మోడల్ గా ఉంటుందని అభిప్రాయం వ్యక్త మవుతోంది. సుమారు 40 లక్షల రూపాయల వ్యయ అంచనాలతో పనులు చేపట్టామని సర్పంచ్ అన్నారు.

# దళిత యువకుడి హత్యపై వైఎస్ఆర్సిపి ఆగ్రహం

## కూటమి ప్రభుత్వ వైఖరిని ఎండగట్టిన చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ



ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

దళిత యువకుడి హత్యపై వై.యస్.ఆర్ సీపీ ఆగ్రహం.. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి స్థానిక గోకవరం బస్టాండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం ప్రభుత్వ వైఖరిని చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఎండగట్టారు. పల్నాడు జిల్లా పిన్నెల్లిలో దళిత యువకుడు మండా సాల్మన్‌ను పాశవికంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ శనివారం నగరంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి వేణు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ మంత్రివర్యులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ నాయకత్వం వహించారు.ముఖ్య నాయకులుగా మాజీ ఎంపీ మార్గాని భరత్,జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణు గోపాల్, మాజీ శాసన సభ్యులు తలారి వెంకట్రావు,మాజీ హోసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిళ రెడ్డి హరయ్యారు.ఈ సందర్భంగా వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో దళితులకు రక్షణ కరువైందని మండిపడ్డారు. సాల్మన్ హత్య అత్యంత దారుణమని, రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని విమర్శించారు.

బాధితుడి కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు దళితులపై జరుగుతున్న దాడులపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శులు నక్కా రాజబాబు,నక్కా నగేష్,నాయకులు దాసి వెంకట్రావు,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి అంగాధ సత్య ప్రియ, చీకురుమిల్లి చిన్నా,మోర్తా పావన మూర్తి ,పెనుమాక సునీల్,మద్ద దుర్గారావు, కోల్లి వెంకటరత్నం, కాటం రజినీకాంత్, పరిమళ నాని,సుందరపల్లి అనిల్, ముత్యాల జాన్,నక్కా ధనరాజ్,దేవమాత,పల్లెటి చిన్నా,తగరం సోము,కస్సే రాజేష్,తిరగడి దుర్గారావు,తదితరులు పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. దళితుల హక్కులను కాలరాస్తున్నారని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు.



# జనసైనికునిగా శివకృష్ణ సేవలు అభినందనీయం

**శీల గ్రామంలో శివకృష్ణని పొగడ్తలుతో ముంచెత్తిన రాష్ట్ర నేతలు**
**జనసేన యువనేత ఆద్వర్యంలో అట్టహాసంగా రంగవల్లి పోటీలు**
**మొదటి మూడు బహుమతులుగా వాషింగ్ మిషన్ ,వెడ్ గ్రైండర్, మిక్సీ**
**పోటిలో పాల్గొన్న అందరికీ బహుమతులు**
**పోటెత్తిన జనం... చూపరులను అబ్బురపరిచిన రంగవల్లులు**






కాజులూరు,ప్రజాభూమి ప్రతినిధి

జనసేన పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలతో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ తనవంతుగా గ్రామంలో మహిళలను దృష్టిలో పెట్టుకుని చక్కని రంగవల్లి పోటీలు నిర్వహించడం అభినందనీయమని రామచంద్రపురం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శిఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గంటా స్వరూప దేవి, జనసేన పార్టీ ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మి లు పేర్కొన్నారు. ఈ మేరకు కాజులూరు మండలం శీల గ్రామంలో జనసేన పార్టీ మండల యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ ఆధ్వర్యంలో సంక్రాంతి పురస్కరించుకుని భారీస్థాయిలో రంగవల్లి పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి వీరు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లా



డుతూ శివకృష్ణ పార్టీ పట్ల నిబద్ధత కల వ్యక్తిని ఆర్థికంగా బలవపేతం కాకపోయినా తాను అనుకున్నది సాధించడంలో శివకృష్ణ ఎప్పుడూ ముందుంటాడని ఆయన పేర్కొన్నారు. ఫలాపేక్ష లేకుండా తాను ప్రజాసేవలో ఒక జన సైనికులుగా తనకంటూ ఒక నిర్ణయంతో ముందుకు వెళ్లి ప్రజాభిమానాన్ని పొందగలుగు తున్న వ్యక్తి శివకృష్ణ అని చంద్రశేఖర్ అన్నారు, తమ పార్టీకి ఇలాంటి నిబద్ధత, నిస్వార్థపరమైన జనసేనకుడు ఎంతైనా అవసరమని ఆయన అన్నారు .

భవిష్యత్తులో శివకృష్ణకు మంచి పదవిరావాలని తాన ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా గంటా స్వరూప దేవి మాట్లా డుతూ తమ్ముడు శివకృష్ణ జనసేన సిద్ధాంతాలతో నాటినుంచి నేటివరకు ఏవిధమైన ఫలాపేక్ష ఆశించకుండా పార్టీ కోసం పనిచేయడం గర్వంగా ఉందని గత కొన్నేళ్ల క్రితం కాజులూరు మండల జనసైనికులు ప్రోత్సాహంతో శివకృష్ణ ఆద్వర్యంలో గగత కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన మండల జనసేన ఆత్మీయ సమావేశంలో పార్టీ పట్ల తనకున్న నిబద్ధతను అప్పట్లోనే చూసానని నేడు ఇక్కడ ఏర్పాటు చేసిన రంగవల్లి పోటీలకు భారీస్థాయిలో మహిళలు తరలివచ్చి పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని శివకృష్ణ సేవలు పార్టీకి ఎంతైనా అవసరమని, తమ్ముడు శివకృష్ణ ను పార్టీ గుర్తించి భవిష్యత్తులో మంచి పదవిరా లని ఆశిస్తున్నట్లు స్వరూప దేవి తన మనసులో మాటను వెలుబుచ్చారు. రామచంద్రపురం నియోజకవర్గంలో జనసేన పార్టీకి మంచి చురుకైన జనసైనికులు ఉన్నారని త్రిముఖ పోటీలో నాడు జనతాపార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ కి పోలైన ఓట్లే పార్టీ బలాన్ని జనసైనికులు తెలియజేసారని పేర్కొన్నారు.గత ఎన్నికల్లో పోటీ పార్టీ ఆదేశాల మేరకు ఇక్కడ టిడి పి అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ గెలుపు కోసం ఇంచార్జి చంద్రశేఖర్ కృషి ఎంతకైనా ఉందని ఆమె పేర్కొన్నారు. రంగవల్లి కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులంతా విజేతలేనని ప్రధానంగా ప్రథమాద్వితీయ తృతీయ బహుమతులు తీయడం తప్పనిసరి కాబట్టి వేసిన ముగ్గుల్లో చిన్నపాటి లోపాలను సరిదిద్ది విజేతల్ని ఎంపిక చేయడం అయిందని స్వరూప దేవి పేర్కొన్నారు. మరో ముఖ్య అతిథి చల్లా లక్ష్మీ మాట్లాడుతూ జన సైనికుడిగా తమ్ముడు శివకృష్ణ తనకు సుదీర్ఘ పరిచయం ఉన్న వ్యక్తని గతంలో శీల గ్రామంలో తన ఆధ్వర్యంలో నిర్వహించే రంగవల్లి కార్యక్రమా నికి పలుసార్లు ఆహ్వానించినా అనివార్య కారణాల దృష్ట్యా రాలేకపోయానని ఈరోజు పలు కార్యక్రమాలు ఉన్నప్పటికీ వాటి రద్దు చేసుకుని వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడ నిర్వహించిన రంగవల్లి కార్యక్రమంలో జన ప్రభంజనం ప్రత్యక్షంగా చూస్తే ఒక జన సైనికునిగా శివకృష్ణ గ్రామంలో చేస్తున్న ఈ కార్యక్రమం జనసేన పార్టీకి శివకృష్ణ అంకిత భావంతో చేస్తున్న చేస్తున్న కృషి పట్ల తనకు గర్వంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులు మహిళలు రంగవల్లు లను తీర్చిదిద్దడంలో ప్రతి ముగ్గులను ఒక ప్రత్యేకత ఉందని ఆమె అన్నారు. తొలిత 114 మంది చిన్నారులు మహిళలు విద్యార్థులు వివిధ రకాల కలరులతో తీర్చిదిద్దున రంగవల్లు లను వీరు క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతిగా సాంసంగ్ వాషింగ్ మిషన్ ను వల్లం సుష్మా కైవసం చేసుకుంది, రెండవ బహుమతి వెట్ గ్రైండర్ ను పెచ్చెట్టి మోహన లక్ష్మి, మూడవ బహుమతి మిక్సర్ గ్రైండర్ తోట సత్య లు గెలుచుకున్నారు, అలాగే వాసిరెడ్డి వరలక్ష్మి వాసిరెడ్డి లక్ష్మీప్రసన్న లో స్పెషల్



బహుమతులుగా డిన్నర్ సెట్లునుగెలుచుకు న్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ జనసేన నాయకులు కొండ్రెడ్డి శ్రీనివాసరావు, సర్పంచ్ కోమలి వెంకటరమణ,గరగ కొండల రావు వాసిరెడ్డి శ్రీను,ముమ్మిడి గోపయ్య,వాసిరెడ్డి వీరబాబు, చిట్నీడి వెంకటరమణ,కోటిపల్లి లక్ష్మణ్,పంపన రవి,ముసలి సత్యనారాయణ, తిరుపతిరావు, వాసు రెడ్డి దుర్గారావు, వాసిరెడ్డి గంగరాజు, పలువురు కూటమి పార్టీకి చెందిన శ్రేణులు, గ్రామ ప్రజలు తదితరులు భారీ స్థాయి లో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. దీంతో జనసేన మండల యువనేత కూనపురెడ్డి శివకృష్ణ కార్యక్రమాలు విజయం విజయవంతం సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## అన్న ఎన్టీఆర్ వర్ధంతికి ఘనమైన ఏర్పాట్లు

### పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే బండారు దిశానిర్దేశం
### సంక్రాంతి సంబరాలు విజయవంతం చేసినవారంద రికీ కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బండారు

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట

రావులపాలెం - ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, అన్న ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన నివాళులు అర్పించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. శనివారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ మేరకు వారికి దిశానిర్దేశం చేశారు.

అలాగే ఆత్రేయపురం ఉత్సవం, సంక్రాం తి సంబరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యా మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్, వివిధ శాఖల మంత్రులు సైతం కొనియాడేలా విజయవంతం చేసిన వారందరికీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి సమిష్టి కృషితో కోనసీమ వైభవం ప్రపంచానికి చాటేలా కృషి చేశారని కొనియాడారు. ఆత్రేయపురం ఉత్సవం, కొత్తపేట ప్రభల తీర్థం మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, కొప్పిశెట్టి ప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూర్పు గోదావరి జిల్లాలో జనవరి 19 నుంచి 31 వరకు పశు ఆరోగ్య శిబిరాలు


### -ప్రత్యేక ప్రచారం గోడ ప్రతులు ఆవిష్కరణ -తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జి కలెక్టర్ మేఘా స్వరూప్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధుల నివారణ లక్ష్యంగా జనవరి 19 నుండి 31, 2026 వరకు జిల్లాలోని పశుపాలక రైతులకు అవగాహన కల్పించే కార్య క్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినట్లు తూర్పు గోదావరి ఇంచా ర్జి జిల్లా కలెక్టర్(ఎఫ్ ఎ సి) / జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన "పశు ఆరోగ్య శిబిరాలు" ప్రత్యేక ప్రచార గోడ పత్రికలను శని వారం రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మేఘా స్వరూప్ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామస్థాయిలో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పశుపాలక రైతుల పశు వులు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఈ శిబిరాల్లో పాలిచ్చే పశువులు, దూడలు, గొర్రెలు, మేకలకు డీవార్మింగ్ (పురుగుమందుల పంపిణీ), గొర్రెల మశూచి టీకాలు, కోళ్లకు మరియు బాతులకు టీకాలు వేయడం, అలాగే ఉచిత పశు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. టి. శ్రీనివాస రావు మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ఉదయం 8.00 గంటల నుండి పశు ఆరోగ్య శిబిరాలు ప్రారంభ మవుతాయని తెలిపారు. పశుపాలక రైతులు తమ పశువులను శిబిరాలకు తీసుకొచ్చి ఉచిత పశు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఓ ఎల్. అప్పలకొండ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. టి. శ్రీనివాస రావు, ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా. కె. సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## టీవీ9 వెంకటేష్ ని పరామర్శించిన వైయస్సార్ నాయకులు




అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్. యానాం లో జరిగిన సంక్రాంతి సంబరాల్లో ఏర్పాటు చేసిన స్టేజి వద్ద ప్రమాదవశా త్తు జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడి అమలాపురం కిమ్స్ హాస్పి టల్లో చికిత్స పొందుతున్న TV9 రిపోర్టర్ వెంకటేష్ ను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి అమలాపురం నియో జకవర్గ పార్లిమెంట్ కో-ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ ,జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి , అమలాపురం నియోజకవర్గ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ మరియు గన్నవరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గన్నవ రపు శ్రీనివాసరావు ,రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు,చీకట్ల కిషోర్ ,జాన గణేష్ ,తిరుకోటి సతీష్ ,దూడల ఫణి ,మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషకు, సంస్కృతికి వన్నె తెచ్చిన మహనీయుడు శ్రీకృష్ణదేవరాయలు

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట



**ప్రజల మనోభావాలను అనుసరించే ఏ నాయకుడైనా పనిచేయాలి**
**మహానుభావులకు కులం, జాతి, మతం వర్తించవు**
**శ్రీ కృష్ణదేవరాయల జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

రావులపాలెం - ఆంధ్రభోజ బిరుదాంకితుడు, విజయనగర చక్రవర్తి, సాహితీ సమరాంగణ సార్వభౌమ,కళలకు, సాహిత్యానికి, తెలుగు భాషకు పెద్ద పీట వేసిన చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయ లని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో శ్రీకృష్ణ దేవరాయల జయంతి వేడుకలు,9వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ పాల్గొని శ్రీకృష్ణదేవ రాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పౌరుష ప్రతాపాలకు శ్రీకృష్ణదేవరాయలు ప్రతీక అన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు ఘనతను చాటిన ధీరోదాత్తుడని కొనియాడారు. ఆయన పాలనలో వీధుల్లో రత్నాలు రాశులుగా పోసి అమ్మేవారని అన్నారు. భువన విజయం నిర్వహించి అష్టదిగ్గ జాలనే కవులను పోషించిన మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల కీర్తి తెలుగు జాతి ఉన్నంతవ రకు చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. అల్లసాని పెద్దన, నంది తిమ్మన, మహాకవి ధూర్జటి, తెనాలి రామకృష్ణ వంటి కవులు ఆయన పోషణలో తెలుగు భాషకు ఎంతో సేవ చేశారని కీర్తించారు. అటువంటి మహనీయుని గౌరవిం చుకోవడం మనందరి కర్తవ్యం అన్నారు. మహానుభావులకు కులం, జాతి, మతం వర్తించవని తెలిపారు. ప్రజల మనోభావాలు, ప్రజల అభీష్టాలను అనుసరించే ఏ నాయకుడైనా పనిచేయాలని ఆయన అన్నారు. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా పనిచేసే వారు చరిత్ర హీనులవుతారు. కృష్ణదేవరాయలను అవమానించడం అంటే తెలుగు భాషను అవమానించడమేనని అన్నారు. తెలుగు భాష, సంస్కృతుల గౌరవం పెరిగేలా కృష్ణదేవరాయ లను గౌరవించుకుంటామని తెలిపారు.

ప్రజాభూమి
కాకినాడ,తూర్పుగోదావరి
ఆదివారం, జనవరి 18, 2026


## అంబేద్కర్ ఆశయ సాధనలో ఆదర్శ వివాహం

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.



మండల కేంద్రం వి.ఆర్ పురం గ్రామానికి చెందిన స్వర్గీయ బండి రామకృష్ణ రిపోర్టర్ కుమారుడు, బండి అభినవ్, తెలంగాణ రాష్ట్రంలోని ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముత్తగూడెం గ్రామనికి చెందిన ప్రభాకర్ కోటమ్మ దంపతుల కనిష్ట పుత్రిక అయిన సుమను, విఆర్ పురం అంబేద్కర్ కాలనీలో శుక్రవారం పెద్దల సమక్షంలో ఘనంగా అంబేద్కర్ ఆశయ సాధనలో ఇరువురు ఆదర్శ వివాహం చేసుకున్నారు. సావిత్రిబాయి పూలే నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత డాక్టర్ పత్తిపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అంబేద్కర్ సాక్షిగా ఆదర్శ వివాహం చేసు కునీ అంబేద్కర్ కి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ ఆదర్శ పెళ్లి వేడుకలో పెద్దలుగా అడ్వకేట్ మీసాల రామచంద్రయ్య, కొక్కెరపాటి రవీంద్ర, ప్రకాష్ లు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్బాయి అమ్మాయి తల్లిదండ్రులు కుటుంబీకులు బంధువులు గ్రామస్తులు పాల్గొని ఆదర్శ వివాహం చేసుకున్న బండి అభినవ్ సమలను ఆశీర్వదించారు.



## ఎంఆర్పిఎస్ సభ్యుల ఆద్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం



సంక్రాంతి పండుగ సందర్భంగా వడ్డీగూడెం పంచాయితీ బీసీ కాలనీ గ్రామంలోని, బీసీ హాస్టల్ ఆవరణలో ( ఎంఆర్పిఎస్ ) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి యూత్ సభ్యుల ఆద్వర్యంలో గురు వారం సంక్రాంతి పండుగ పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహిం చారు. ఎమ్మార్పీఎస్ సభ్యులు నిర్వహించిన ఈ ముగ్గుల పోటీల్లో బీసీ కాలనీ గ్రామంలోని మహిళలు ఉత్సాహంగా పాల్గొనీ చక్కటి ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిదు లుగా హాజరైన స్థానిక కూటమి నాయకుల చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు విలువైన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎంఆర్పిఎస్ యూత్ సభ్యులు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం అభినందనీయమని, ముగ్గులు వేసిన మహిళలకు, గ్రామ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాం క్షలు తెలిపారు. మహిళలు వేసిన ముగ్గులు మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయన్నారు. అందరూ కలిసి ఒకే చోట ముగ్గులు వేయడం వల్ల మానవ సంబంధాల మధ్య ఐక్యత పెరుగుతుందని, ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల మన దేశ నాగారికత సంస్కృతిని కాపాడుకోవచ్చని తమ అభిప్రాయాలను తెలిపారు. ఈకార్యక్ర మంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, జనసేన మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ, మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, శ్రీరామగిరి రామాలయ చైర్మన్ పెందుర్తి సుదర్శనరావు, మామిడి రాజు, జంగాల మల్లికార్జునరావు, సర్పరాజు, గ్రామ పెద్దలు, భారీ ఎత్తున మహిళలు, ఎంఆర్పిఎస్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జగ్గన్నతోట ప్రభల తీర్థంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

అంబాజీపేట, ప్రజాభూమి ప్రతినిధి



డా. బి. ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా జగ్గన్నతోటలో వైభవంగా జరిగిన ప్రభలతీర్థంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొ ని ఏకాదశ రుద్రులను దర్శించుకున్నారు.కోనసీమ అభివృ ద్ధిపై దృష్టి పెట్టామని వెల్లడించారు.కోనసీమ జిల్లాల్లోని మండువా ఇళ్లను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొ న్నారు. కోడిపందాలు సంక్రాంతి సంబరాల్లో అంత ర్భా గం అని ఉత్సవాలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లా జరగాలని తెలిపారు.ఈ గొప్ప ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తిం చినందు కు కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు నా యుడు, డి ప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


## ఉప్పలగుప్తం లో ఆదివారం బౌద్ధ దమ్మ ప్రచార రథం

ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి




ది బుద్దిష్ట్ సొసైటి ఆఫ్ ఇండియా డా బిఆర్ అంభేద్కర్ కోనసీమ జిల్లా శాఖ చేపట్టిన బౌద్ధ దమ్మ ప్రచారం గ్రామ గ్రామాన ప్రచారం చేసుకొంటు పదకొండు వారాలు గడచి,పన్నెండవ వారం ఉప్పలగుప్తం మండలంలో ప్రవేశిస్తుందని. ఈ గ్రామాల మీదుగా ప్రచార రథం వెళుతుందని తెలిపారు, కావున బుద్ది ష్టులు, ఉపాసిక,ఉపాసకులు, అంభేధ్కరి ష్టులు,అంభేద్కర్ అభిమానులు, ముఖ్యంగా బిఎస్ ఐ మండల, జిల్లా కమిటీల సభ్యులు ప్రచార రథం వెంట రావలసినదిగ బి ఎస్ ఐ జిల్లా కమిటి ఆహ్వానిస్తుంది, నల్లావారిపేట నుండి ఉదయం 9 గంటలకు, ప్రారంభమవు తుందని కొబ్బరి పేట, కొంకువారి పేట, ముల్లవారిపేట, గరువు పేట, రాఘవుల పేట, సొసైటిపేట, బొర్రాయిపాలెం వానపల్లిపాలెం,బి వి రమణయ్యపేట,బడుగు పేట,పేరాయిచెరువు, కూనవరం, వాడపర్రు-(భోజనాలు) గొల్లవిల్లి, సన్నవిల్లి,కోటుం వారిపేట, పెదపూరు, కామ రాజుచెరువు,చినగాడవల్లి మల్లాయిచెరువు,మునిపల్లి కోటుగట్టు ఎన్ కొత్తపల్లిలో ముగు స్తుందని తెలిపారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన కో ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్







ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి

ఉప్పలగుప్తం మండలం గోపవరం గ్రామంలో ఆకాల మరణం చెందిన చిల్లా మంగాదేవి కుటుంబాన్ని మరియు మండలంలో వివిధ కుటుంబాల మృతుల సభ్యులు ములపర్తి నరసింహమూర్తి పోసినశెట్టి ఈశ్వరరావు కుటుంబాలను పరమిర్శిస్తున అమలాపురం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు కుంచే స్వామి, మరయు గ్రామ సర్పంచ్ కుంచే బుల్లియ్య , ఎంపిటిసి కొంకి ఏడుకొండలు , విభజన అధ్యక్షుడు ఒగురి విజయ కుమార్, కుంపట్ల నాయుడు, వాకపల్లి శ్రీను, మధురు వెంటేశ్వరరావు, కోరికొండ కిరణ్, ములపర్తి వుగ్గణ, కుంచే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# "పురం"లో పుంజుకున్న అభివృద్ధి

**• రైల్వే రోడ్డులో అక్రమ కట్టడాల కూల్చివేత • రూ. 92.50 కోట్ల మెగా పనులకు శ్రీకారం**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వే రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా ముందుకు పోతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ విజన్ తో పనులు వేగం పుంజుకున్నాయి. పట్టణంలో ప్రధానమైన రైల్వే రోడ్డు విస్తరణ చర్యలను 2022వ సంవత్సరంలో ప్రారంభించారు. ఆ సమయంలో మాస్టర్ ప్లాన్ మేరకు రోడ్డు విస్తరణ చేపట్టడానికి సర్వే నిర్వహించారు. అడ్డువచ్చిన భవనాలను గుర్తించి వారికి నష్టపరిహారం కింద టిడిఆర్ బాండ్లను పురపాలక శాఖ తరపున అందించారు. అయితే బాలాజీ సర్కిల్ లో ఉన్న దేవాస్ డెంటల్ ఆసుపత్రి, ఎస్ బి ఐ బ్యాంకు వద్ద ఉన్న కొన్ని భవనాలు యజమానులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో పురపాలక శాఖ వారు సైతం ప్రజా ప్రయోజనాల రిత్యా రైల్వే రోడ్డును విస్తరణ చేస్తున్నట్లు న్యాయస్థానానికి వివరించారు. పరిశీలన చేసిన న్యాయస్థానం న్యాయబద్ధంగా ముందుకు సాగాలని అధికారులకు సూచించినట్లు తెలుస్తుంది. దీంతోపాటు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో శనివారం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున ల ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నడుమ బుల్డోజర్లు రోడ్డెక్కాయి. అడ్డంగా ఉన్న భవనాలను తొలగించారు. కూల్చివేతల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. మున్సిపల్ అధికారులు సిబ్బంది పర్యవేక్షణలో పనులు చేపట్టారు. ముఖ్యంగా దేవాస్ డెంటల్ ఆసుపత్రి వైద్యులు తమ భవనాన్ని కూల్చడానికి వీలు లేదని, న్యాయస్థానాన్ని ఆశ్రయించామని అధికారులకు వివరించారు. అదే న్యాయస్థానం సూచనల మేరకే ముందుకు సాగుతున్నట్లు, అభివృద్ధి కోసం తమకు సహకరించాలని కోరారు. అయినప్పటికీ ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ ఆసుపత్రి నుంచి బయటికి వెళ్లిపోయారు. ఆసుపత్రిని ఖాళీ చేయాలని, ఆసుపత్రిలో ఉన్న విలువైన వైద్య సామాగ్రిని, మెడికల్ స్టోర్ లో ఉన్న మందులను ఖాళీ చేయమని కోరినప్పటికీ అధికారులకు నిర్లక్ష్యంగా సమాధానమిస్తూ వెళ్లిపోయారు. చివరకు మున్సిపల్ అధికారులతో పాటు పోలీసు అధికారులు ఖాళీ చేస్తామని చెబితే సాయంత్రం వరకు భవన తొలగింపు పనులు ఆపుతామని వివరించారు. అయినప్పటికీ ఆయన వినకపోవడంతో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో హిందూపురం పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దీనికోసం బాలకృష్ణ రూ 92.50 కోట్లు నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారన్నారు. ఇప్పటికే ఈ పనులను బాలకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యంగా రోజు రోజుకు పట్టణ జనాభా పెరుగడంతో పాటు వాహనాల సంఖ్య సైతం విపరీతంగా పెరిగిందన్నారు. దీంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని, ప్రజా ప్రయోజనాల రీత్యా రైల్వే రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగిందన్నారు. ఇదే రోడ్డులో ఉన్న వ్యాపారులు, నివాస గృహాల వారు ఎంతో సంతోషంగా అభివృద్ధికి తాము సైతం అంటూ ముందుకు వచ్చి స్వచ్ఛందంగా స్థలాలను ఇవ్వడం జరిగిందని, వారందరికీ ప్రభుత్వ నిబంధనల మేరకు నష్టపరిహారాన్ని టిడిఆర్ బాండ్ల రూపంలో ఇచ్చామన్నారు. అయితే కొంతమంది తమకు ఇచ్చే నష్టపరిహారం తక్కువ ఉందని న్యాయస్థానాన్ని ఆశ్రయించారని, దీంతో పురపాలక శాఖ తరపున న్యాయస్థానానికి సమగ్రంగా వివరించడం జరిగిందని తెలిపారు. దీంతోపాటు న్యాయవాదుల సూచనలు, సలహాలు తీసుకొని అక్రమ కట్టడాలను కూల్చడం జరిగిందన్నారు. రైల్వే రోడ్డును పూర్తిస్థాయిలో విస్తరణ చేపట్టి, పనులను త్వర తగితిన పూర్తి చేసి ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, ఆంజనేయులు వారి సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దస్తగిరి, ఏసిపి చంద్రమ్మ, టిపిఓ అబ్దుల్ సత్తార్, ఇతర ఇంజినీర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రవర్తనలో మార్పు రావాలి

**-విధిగా పరిశుభ్రత పాటించాలి**

**-సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

తప్పులు చేసి కారాగారాలకు వచ్చిన వ్యక్తులు మార్పు ద్వారా బయటకు వెళ్లాలని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ సూచించారు. శనివారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాగారంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం నిందితులతో ఏ ఏ కేసుల్లో ఉన్నారు, ఎప్పటి నుండి కారాగారంలో ఉంటున్నారు, న్యాయవాదులు ఉన్నారా, జామీనుదారులు అందుబాటులో ఉన్నారా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ, తప్పులు చేసి కారాగారాలకు రావడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో పాటు కుటుంబాల గౌరవ, మర్యాదలకు భంగం కలుగుతుందన్నారు. సమాజంలో అలాంటి కుటుంబాలను వేరుగా చూస్తారన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉండి న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని నిందితులు దరఖాస్తు చేసుకుంటే ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని తెలిపారు. అనంతరం ఉప కారాగార వంటగదిని పరిశీలించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. జైలు గదులను పరిశీలించి నిందితులకు ఆహ్లాదం కోసం అలాంటి సౌకర్యాలు ఉన్నాయన్న విషయాలను ఉపకారాగార అధికారి హనుమప్పతో అడిగి తెలుసుకున్నారు. దాతల సహకారంతో అందుకు సంబంధించి అందుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే నిందితులకు వైద్య చికిత్సల కోసం వైద్యులు ఎప్పుడు వస్తున్నారన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజా, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత మూర్ఛవ్యాధి చికిత్సా శిబిరం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యం లో ఈ నెల 18వ తేదీ ఆదివారం ఉచిత మూర్ఛవ్యాధి చికిత్సా శిబిరం నిర్వహిస్తున్నట్లు జెవివి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. రామకృష్ణ, డాక్టర్ ఇటి రామ్మూర్తి తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక ఆర్.పి.జి.టి. రోడ్డు లోని అల్ హిలాల్ పాఠశాలలో ఈ శిబిరం జరుగుతుందన్నారు. చికిత్సా అనంతరం అవసరమైన మందులను అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని మూర్ఛ రోగులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీని అభినందించిన సింగనమల నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కుందూ శ్రీనివాసులు రెడ్డి

ప్రజాభూమి, పుట్లూరు.



భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలంలోని పుట్లూరు, యల్లనూరు చెరువులకు నీటి సరఫరా అందించడానికి కృషిచేసిన కూటమి ఎంఎల్ఏ బండారు శ్రావణి శ్రీ ,మరియు అధికారులు చేసిన కృషికి ధన్యవాదాలు మరియు అభినందనలు తెలియజేస్తున్న బిజెపి శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి తెలుపుతున్నారు.అలాగే 2025-2026 సంవత్సరములో రైతులు ఖరీఫ్ లో వేసిన పంటలు వర్షాభావ పరిస్థితి వలన దిగుబడి రాలేదు.కావున ఖరీఫ్ లో వేసిన పంటలకు ఇన్పుట్ సబ్సిడీ మరియు ఇన్స్యూరెన్స్ వచ్చేలా శింగనమల నియోజకవర్గం రైతులకు, కూటమి ఎంఎల్ఏ ప్రయత్నము చేయాలని బిజెపి నాయకులు కోరడం జరుగుతున్నది. ఇది స్థానిక సమస్యల పట్ల నాయకుల శ్రద్ధ మరియు పరిష్కారానికి చేసే ప్రయత్నాలను చూపిస్తుంది. ప్రాంతీయ అభివృద్ధికి ఇటువంటి సహకారాలు చాలా ముఖ్యం. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు రామ్మోహన్,రామచంద్ర రెడ్డి,రామిరెడ్డి నరసింహారెడ్డి,రామాంజనేయ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,గురజాల రాజశేఖర్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంబూరి వైన్ షాప్ పై దాడి, ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపిన నాల్గవ పట్టణ పోలీసులు

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

జిల్లా కేంద్రంలోని నంబూరి వైన్ షాప్ పై దాడి, నిప్పంటించడంతో పాటు ఆస్తి నష్టపరిచిన కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్ చేసి 14 రోజుల రిమాండ్ జిల్లా జైలుకు తరలించారు.



ప్రధాన నిందితుడైన మోహన్ కుమార్, ఇతని తమ్ముడు అఖిల్ కుమార్ ఇతని స్నేహితుడైన బాబా ఫక్రుద్దీన్ లను నాల్గవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం మధ్య రాత్రి సమయంలో అనంతపురం నగరంలోని నంబూరి వైన్ షాపుపై దాడి చేయడంతో పాటు నిప్పంటించి సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం కలిగించిన ఘటనకు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు నాల్గవ పట్టణ సి.ఐ జగదీష్ తెలిపారు. అరెస్టయిన నిందితుల వివరాలు అనంతపురంలోని లక్ష్మీ నగర్ కు చెందిన దొండ్లగు మోహన్ కుమార్ అఖిల్ కుమార్ (మోహన్ కుమార్ తమ్ముడు) కళావతి కొట్టాలకు చెందిన బాబా ఫక్రుద్దీన్ ఏ గాబరా (అఖిల్ కుమార్ స్నేహితుడు) ఈ ముగ్గుర్ని శనివారం అనంతపురం ఎక్సైజ్ కోర్టులో హాజరు పరచగా ఈ ముగ్గురు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ జడ్జి హారిక ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఈ ముగ్గురు నిందితులను జిల్లా జైలుకు తరలించామని సి.ఐ తెలిపారు.

# అరకొర బకాయిల చెల్లింపులు .. సాంకేతిక లోపాలను సరిచేయండి : ఎస్ టి యు

ప్రజాభూమి ,ఎన్ పి కుంట



కరువు భత్యం చెల్లింపులో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను తొలగించి ప్రతి ఉద్యోగికి కరువు భత్యం బకాయిలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గజ్జల హరి ప్రసాద్ రెడ్డి, గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 2018,2019 సంవత్సరాలకు సంబంధించిన డిఏ బకాయిల చెల్లింపుల ప్రక్రియకు శ్రీకారం చుట్టడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కానీ వివిధ సాంకేతిక కారణాలతో జిల్లా వ్యాప్తంగా చాలా మండలాలలో సిపిఎస్ ఉద్యోగులకు కరువు భత్యం బకాయిలు ఖాతాల్లో జమ కాలేదని తెలిపారు. 2022 ఏప్రిల్ నెలలో ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో హడావుడిగా బిల్లులు సబ్మిట్ చెయమనడంతో చాలామంది డి డి వో లు సకాలంలో బిల్లులు సబ్మిట్ చేయలేకపోయారని తెలిపారు. కొంతమంది డి డి వో లు బిల్లులు సబ్మిట్ చేసినప్పటికీ వివిధ రకాల కారణాలతో ట్రెజరీ అధికారులు బిల్లులను రిజెక్ట్ చేయడం, రిజెక్ట్ చేయబడ్డ బిల్లులను రీ సబ్మిట్ చేసే అవకాశం డిడిఓ లకు కల్పించకపోవడం జరిగిందన్నారు. సి ఎఫ్ ఎం ఎస్ సైట్లో సాంకేతిక కారణాల వలన ఆరు విడుదల బిల్లులు పెట్టినప్పటికీ కొంతమంది ఉద్యోగులకు ఒకటి రెండు విడతల బకాయిలు మాత్రమే జమ కావడం జరిగిందని తెలిపారు. ఈ విధంగా ఉద్యోగులకు అందాల్సిన బకాయిలు అందకపోవడం అన్యాయమన్నారు. ప్రతి ఉద్యోగి వేల రూపాయల బకాయిలు నష్టపోవడం జరుగుతున్నదని తెలిపారు. తక్షణం సి ఎఫ్ ఎం ఎస్ సైట్ లో పెండింగ్ లేదా రిజెక్ట్ చేయబడిన డిఏ బిల్లులను తిరిగి అప్లోడ్ చేయడానికి అవకాశం కల్పిస్తూ రీ సబ్మిట్ చేయడానికి డిడిఓ లకు అవకాశం ఇచ్చి ప్రతి ఒక్క సిపిఎస్ ఉద్యోగికి అన్ని విడతల బకాయిలు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే పిఆర్సి కమిషన్ ను నియమించి, 30% మధ్యంతర భృతిని ప్రకటించాలని,సరెండర్ లీవ్ బకాయిలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# ఓడించారని రాష్ట్ర ప్రజలపై విషం కక్కుతున్న జగన్

- రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటే పుట్టగతులుండవ్
- సొంత కార్యకర్తలనే వేధించిన చరిత్ర జగన్ ది
- బీచిగానిపల్లి సమావేశంలో మంత్రి సవిత

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎన్నికలు తనను ఓడించారని రాష్ట్ర ప్రజలపై మాజీ ముఖ్యమంత్రి జగన్ విషయం కక్కుతున్నారని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి సంక్షేమ పథకాల అమలును అడ్డుకోవడం మానుకోవాలని, కూటమి ప్రభుత్వానికి సహకరించాలని జగన్ కు, ఆ పార్టీ నాయకులకు బీసీ సంక్షేమ జౌళి శాఖ మంత్రి సవితమ్మ హితవు పలికారు. పరిగి మండలం పాత్రగానిపల్లి గ్రామం నుంచి బీచిగానిపల్లి వరకు రూ.80 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమె శనివా రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బీచిగానిపల్లిలో నిర్వహించిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలోనూ, నియోజక వర్గంలోనూ అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీచిగానిపల్లిలో ఉపాధి హామీ పథకం కింద రూ.4 కోట్లతో 56 పనులు చేశామన్నారు. రూ.76 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. తాగునీటి కల్పనకు మూడు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించామన్నారు. రూ.2 కోట్లు వెచ్చించి బీసీ వసతి గృహాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే బీసీ, ఎస్సీ హాస్టళ్ల మరమ్మతులు చేపట్టామన్నారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అమలు చేశామని, సంక్షేమంతో పాటు సంపద సృష్టిస్తున్నామని, ఉపాధి కల్పిస్తున్నామని వెల్లడించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. లక్షల కోట్ల రూపాయలతో గతంలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే చేసి చూపించామని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబు సమర్థ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి జగన్, ఆ పార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. రప్పా..రప్పా... అంటూ అధికారులను, కాంట్రాక్టర్లను, పెట్టుబడిదారులను కూడా బెదిరిస్తున్నారన్నారు. వారి బెదిరింపులకు ఎవరూ బెదిరిపోరన్నారు. వారు ఎంతరెచ్చగొట్టినా, కూటమి ప్రభుత్వం సంయమనం పాటిస్తోందన్నారు. ఇప్పటికైనా జగన్ పద్ధతి మార్చుకోవాలని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక విషం కక్కడం మానుకోవాలని, అభివృద్ధికి సహకరించాలని మంత్రి సవతి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ అవధూత నిరంజన గురు రంగస్వామి 90వ ఆరాధన మహోత్సవం

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలోని ఎస్ తిమ్మాపురం గ్రామం నందు ఆదివారం శ్రీ శ్రీ అవధూత నిరంజన్ గురురంగస్వామి 90 ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు గ్రామ ప్రజలు తెలిపారు. శ్రీశ్రీశ్రీ అవధూత నిరంజన గురు రంగస్వామి 1937 సంవత్సరంలో పుష్య బహుళ అమావాస్య నాడు తిమ్మాపురం గ్రామం నందు జీవ సమాధి కావడంతో ప్రతి సంవత్సరం పుష్య బహుళ అమావాస్యనాడు ఆరాధన మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆరాధన మహోత్సవ సందర్భంగా రెండు రోజులు పాటు ఉదయం, మధ్యాహ్నం, రాత్రికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఆదివారం మధ్యాహ్నం అవధూత శ్రీ నిరంజన గురు రంగస్వామి వారి గ్రామోత్సవము నిర్వహించబడుతుందని, వీటితోపాటు శ్రీ విఘ్నేశ్వర భజన బృందం,కొనుగుంటపల్లి వారిచే భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున భక్తాదులందరూ విచ్చేసి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని గ్రామ ప్రజలు తెలిపారు. వీటితోపాటు బైకు నిదానముగా నడుపు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 6000 రూపాయలు సంగటి రాఘవరెడ్డి, రెండవ బహుమతి 4000 రూపాయలు సంగటి అమర్నాథ్ రెడ్డి, మూడవ బహుమతి 2000 రూపాయలు సంగటి పెద్ద హనుమంత్ రెడ్డి, నాలుగవ బహుమతి వెయ్యి రూపాయలు సంగటి రామకృష్ణారెడ్డి అందజేయడం జరుగుతుందని ఈ పోటీలలో పాల్గొని వారు 100 రూపాయలు ప్రవేశ రూపము చెల్లించవలసి ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**-19వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**- జిల్లాప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి



మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 19వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ ఈనెల 19వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 19న వేమన జయంతి వేడుకలు

**- నేతలకు ఆహ్వానం**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరుల "త్రైత సిద్ధాంతము" ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన ముద్దిరెడ్డిపల్లి భాగ్యనగర్ లో శ్రీ వేమన భగవాన్ పుట్టినరోజు పండుగ వేడుకలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు శనివారం పలువురు నేతలను కలిసి వేడుకలకు ఆహ్వానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని హిందూపురం సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అలాగే పట్టణంలోని పలువురు నాయకులను కలిసి వేడుకలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవాసమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
ఆదివారం 18 జనవరి 2025

# దస్తగిరి స్వామి దర్గా అభివృద్ధికి కృషి చేయండి

### - టిడిపి జిల్లా కార్యదర్శి జయరామి రెడ్డిని కోరిన గ్రామ ప్రజలు



ప్రజాభూమి, వేంపల్లె

దస్తగిరి స్వామి దర్గా అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని చింతలమడుగు పల్లె గ్రామ ప్రజలు టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డిని కోరారు. శనివారం చింతలమడుగు పల్లె గ్రామ ప్రజలు ఆయన స్వగృహానికి వెళ్లి దర్గా అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. చింతలమడుగు పల్లి సమీపంలోని గుట్ట పై వెలసిన దస్తగిరి స్వామి దర్గా కు వెళ్లడానికి సరిగా దారి లేదని, అలాగే విద్యుత్ సరఫరా లేదని తెలిపారు. అలాగే దర్గా అభివృద్ధి కి సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీంతో టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి స్పందించి దర్గా లో నెలకొన్న సమస్యలను పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్లి దర్గా అభివృద్ధి కి కృషి చేస్తానని జయరామిరెడ్డి హామీ ఇచ్చారు. దీంతో ఆ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల సర్పంచ్ ల సంఘం తాలూకా అధ్యక్షులు బొగ్గుల భాస్కర్ రెడ్డి, టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి (బుజ్జి), జ్యోతి రెడ్డి, ఆకుల సురేష్, కమాల్ బీ, నజిమున్, బాబులు, నాగేశ్వరి, వరాలు, ఉస్సేనమ్మ, లక్ష్మిదేవి, హిమాంబి తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలి- ఎస్సై రంగారావు



ప్రజాభూమి, వేంపల్లె

వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై. రంగారావు హెచ్చరించారు. మంగళవారం స్థానిక పట్టణంలోని కడప రోడ్డు ఎస్సీ కాలనీ వద్ద, తదితర ప్రాంతాల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రంగారావు మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, అందుకు అనుగుణంగా నడుచుకోవాలని,మద్యం సేవించి నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, వాహన పత్రాలు, తమ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా, కానిస్టేబుల్ శ్రీనాథ్ రెడ్డి, నాయబ్ రసూల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ క్లినిక్ ను ఆర్డీవో చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ నజీర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఆర్డిఓ చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ప్రజలందరూ మీ రెవిన్యూ సమస్యలపై ఆర్జీలు సంభందిత పత్రములు,అర్జీదారుని ఆధార్ కార్డు తో అర్జీలు దాఖలు చేసుకొని మీ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రైతుల ముఖంలో ఆనందం చూడడమే మా ప్రభుత్వ లక్ష్యం

### కాలేటి వాగు డ్యాం వద్ద జల హారతి ఇచ్చిన బీటెక్ రవి



ప్రజాభూమి, పులివెందుల

వులివెందుల నియోజక వర్గం లోని చక్రాయపేట మండలంలోని కాలేటి వాగు డ్యాం వద్ద శనివారం జల హారతి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. డ్యాం కు నీళ్లు వస్తున్న తరుణంలో డ్యాం వద్ద వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ని యోజకవర్గ టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గంగమ్మకు సారె, పూల తో జలహారతి ఇచ్చారు. ఈ సందర్భం గా బీటెక్ రవి మాట్లాడుతూసాగునీటి ప్రాజెక్టుల ద్వారా ప్రతి ఎకరాకు నీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కాలేటి వాగు డ్యాం నిండటం వల్ల మండలంలోని రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని, భూగర్భ జలాలు పెరిగి తాగునీటి సమస్య కూడా తీరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి పనులన్నింటినీ పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ ప్రాంత అభివృద్ధికి, సాగునీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మాజీ జడ్పిటిసి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండల ఇన్చార్జి మహేష్ రెడ్డి , లోమడ భాస్కర్ రెడ్డి(ఎల్ బి ఆర్) ఎద్దుల చంద్ర , స్థానిక కూటమి నాయకులు, పాల్గొన్నారు.

# తెలుగు భాషకు చిరస్థాయి గౌరవం తెచ్చిన మహా చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయలు

### - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్



ప్రజాభూమి, కడప

దేశ భాషలందు తెలుగు లెస్స అని, తెలుగుభాష, జాతి, వైభవాన్ని ప్రపంచ నలుమూలల తెలియజేసిన విజయనగర సామ్రాజ్య వీరులు, అఖండ భారత మహా చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయలు అని జనసేన పార్టీ నాయకులు డా. దాసరి రవిశంకర్ కొనియాడారు. శనివారం శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి సందర్భంగా కడపలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దాసరి రవిశంకర్ మాట్లాడుతూ శ్రీ కృష్ణ దేవరాయలు పాలన తెలుగు జాతికి స్వర్ణయుగమని పేర్కొన్నారు. తెలుగు భాషకు ఎనలేని గౌరవం తీసుకొచ్చిన మహానుభావుడిగా శ్రీ కృష్ణ దేవరాయలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. అష్టదిగ్గజాల ద్వారా తెలుగు సాహిత్యానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత ఆయనదేనని కొనియాడారు. నేటి యువత ఆయన జీవితం, పరాక్రమం, పరిపాలనా విధానాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి తెలుగువాడి బాధ్యత అని పేర్కొన్నారు. నివాళులు అర్పించిన వారిలో మధుసూదన్ రాయల్, లక్ష్మి నారాయణ రాయల్, సుదర్శన్ రాయల్ తదితరులు ఉన్నారు.

# యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళకండి

### పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువకుమార్ రెడ్డి




ప్రజాభూమి, పులివెందుల

యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని యువతకు మోటివేషన్ క్లాసులు చెప్పవలసిందిగా పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ను కోరారు.అందుకు సంబంధించిన “సే నోటు డ్రగ్సు పోస్టర్లను డిఎస్పి తో కలిసి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల నియోజకవర్గంలో గంజాయి వ్యాపార స్తులు విచ్చలవిడిగా యువతకు గంజాయి వ్యసనా నికి గురి చేస్తున్నారని చెప్పారు. అటువంటి వాళ్లను వెంటనే గుర్తించి అరెస్టు చేసి తగిన బుద్ధి చెప్పాలని చెప్పారు. అలాగే డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి తెలియజేయాలని కోరారు. యువతను చెడు మార్గం లోకి వెళ్లకుండా కాపాడా లన్నారు.ఈ కార్యక్రమం లో పులివెందుల పట్టణం లో అధ్యక్షులు బోనాల ఖాధర్ వల్లి ,ఉపాధ్యక్షులు చంద్ర బాబు, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ మహిళ అధ్యక్షులు విజయ,బిసి సెల్ అద్యక్షులు నాగరాజు,తదితరులు

# గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాను ప్రకాష్



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల శాఖా గ్రంథాలయం ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాను ప్రకాష్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులు పరిశీలించారు అనంతరం గ్రంథాలయంలో పుస్తకాల గురించి అడిగి తెలుసుకున్నారు.పాఠకులతో గ్రంథాలయం నిర్వహణ గురించి ఆరా తీశారు. మరికొన్ని పుస్తకా లను త్వరలోనే గ్రంథాలయానికి అందిస్తామని తెలియజేశారు. గ్రంథాలయం ని పరిశీలించి సంత్రుప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి, లైబ్రరీ హెల్పర్ లక్ష్మీ నరసమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

# సాహిత్య సాంస్కృతిక అక్షర సేవకు కడప జిల్లాకు కవులకు జాతీయ పురస్కారాలు



ప్రజాభూమి, పులివెందుల

కడప జిల్లా పులివెందులకు చెందిన అల్లం రంగనా యకులు రాయల్ అలాగే బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్లకి చెందిన బొల్లు రామ్మోహన్ అనే కవులకు అక్షర సేవ సాహిత్య సాంస్కృతిక సామా జిక సేవలకు గుర్తింపుగా జాతీయ పురస్కారాలు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసి యేషన్, శ్రీశ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవార్డులను ప్రకటించారు .ఈ మేరకు అవార్డు పొందిన వారికి ఆహ్వాన లేఖలు కూడా వారు పంపించారు. విజయవాడలోనీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియం నందు ఈనెల 21వ తేదీన ప్రపంచ తెలుగు సంస్కృత కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు రైటర్స్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించే సభలో ఈ అవార్డులను వారికి ప్రధానం చేస్తారనీ శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరి భూషణం పేర్కొన్నారు.

# కడప నగర పాలక సంస్థ ఓటర్ల జాబితా రిజర్వేషన్లు వెంటనే ప్రకటించాలి

### ప్రస్తుత పాలక మండలి కాల ప రిమితి13-03-2026తో ముగుస్తుంది-బి.పాల్ సుధాకర్, న్యాయవాది



ప్రజా భూమి,కడప సిటీ :

శనివారం కడపలోని తన కా ర్యాలయంలో పి పాల్ సుధాక ర్ మీడియాతో మాట్లాడుతూ , కడప మునిసిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన ప్రస్తుత పాల క మండలి కాలపరిమితి 13 మార్చి2026 తో ముగియనున నేపథ్యంలో, రాబోయే ఎన్నికల కోసం అవసరమైన ప్రాథమిక ప్రక్రియలను కొత్త ఓటర్ల జాబి తా, వార్డుల వారి రిజర్వేషన్ల ను ముం దుగానే పూర్తి చెయ్యా ల్సిన అవసరం ఉందని అన్నా రు.ఈ నేపథ్యంలో ప్రజాస్వా మ్య ప్రక్రియలో పారదర్శకతను కాపాడేందుకు,కడప నగర పా లక సంస్థకు సంబంధించిన తా జా ఓటర్ల జాబితాను విడుదల చేయాలని,వార్డు పునర్వ్యవస్థ కరణ అనంతరం రిజర్వేషన్ల ఖ రారు ప్రక్రియను వేగవంతం చే యాలని,ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని కట్టపరమై న చర్యలను సమయానుకూల శీగా చేపట్టాలని ఆయన అధి కారులను కోరారు.ఎన్నికల ప్ర క్రియలో జాప్యం జరగకుండా, ప్రజల ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకునేలా ముంద స్తు చర్యలు తీసుకోవడం ప్రభు త్వ బాధ్యత అని బి.పాల్ సు ధాకర్ స్పష్టం చేశారు.

# నూతన జేసీగా భాద్యతలు స్వీకరించిన డా. నిధి మీనా



ప్రజాభూమి, కడప సిటీ :

వైఎస్ఆర్ కడప జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా డా.నిధి మీనా శనివారం ఉదయం ప దవీభాద్యతలు స్వీకరించారు. ఈరోజు ఉదయం జిల్లా సచివాలయంలోని జేసీ ఛాంబర్ నం దు ముందుగా పురోహితుల ఆ శీర్వచనాలు స్వీకరించిన అనం తరం ఉదయం10.45 గంటల కు డా.నిధి మీనా కడప జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ నేను 2019 బ్యాచ్ ఆంధ్ర ప్రదేశ్ క్యాడర్కు చెందిన ఐ ఏ ఎస్ అధికారిణి అని,తన సొం త రాష్ట్రం రాజస్థాన్, నేనుఢిల్లీ యూనివర్శిటీలో ఎంబీబీఎస్ పూర్తి చేశాను,గతంలో తెనాలి సబ్ కలెక్టర్ గా,వయోజన వి ద్య డైరెక్టర్ గా,ఎన్టీఆర్ జిల్లా జే సీగా విధులు నిర్వహించాన న్నారు.కొంతకాలం మాతృత్వ పు సెలవులో వెళ్లి తిరిగి ప్రస్తు తం వైఎస్ఆర్ కడప జిల్లా జే సిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు.ఈరోజు నుండి ప్రభుత్వం తనకు అప్పజెప్పిన విధులను,బాధ్యతలను నూరు శాతం పూర్తి చేసేలా పనిచేస్తూ రెవెన్యూ సమస్యలు నిలిపేంద కు తనవంతు కృషి చేస్తామన్న రు.జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరు కూరి గారి ఆదేశానుసారం ప్రజ ప్రతినిధులు,అధికారుల సహక రంతో అర్హులైన అన్ని వర్గాల ప్ర జలకు ప్రభుత్వ పథకాలు, ఫ లాలు అందేలా చర్యలు తీసుక కుంటామన్నారు.క్షేత్రస్థాయి లో ఎలాంటి సమస్యలు వున్నా ప్ర జా ప్రతినిధులు వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా కలెక్ట ర్, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కా రించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లాలో ప్రాధాన్యమైన ప్రతి అవసరాన్ని తీర్చేందుకు తనవ శీతు విధిగా కృషి చేస్తాను అన రు.రెవెన్యూ,రీ సర్వే పనులు, భూసమస్యలు,పౌర సరపరా లు,భూ సేకరణ ప్రధాన అంశాలతో పాటు,అన్ని శాఖలను ప టిష్టం చేస్తూవాటి ఫలాలను ల బ్ధిదారులకు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఇప్పటి వరకు వివిధ ప్రాంతా ల్లో తాను చేపట్టిన వీధులన్నీశీ టినీ100% సమర్ధవంతంగాపూ ర్తి చేయగలిగానని,తన మీద న మ్మకంతో తనను ఇక్కడ జె సి గా నియమించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ, కడప జిల్లాలో100% సమర్థవ శీతంగా పనిచేస్తానని,జిల్లా ఆ భివృద్ధికి తన వంతు కృషి చేస్త నని ఆమె తెలిపారు.కాగా జేసీ నిధి మీనా కడప జిల్లా ఎస్పీ న చికేత్ విశ్వనాథ్ సతీమణి కా వడం విశేషం.నూతన జాయింట్ కలెక్టర్ కు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్,కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్ అన్ని సెక్షన్ల పర్యవేక్షకులు ఘన స్వా గతం పలికి ఛాంబర్ తీసుకెళ్లారు. పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన జేసికి డీఐపిఆర్వో ప ద్మజ తదితరులు పూల మొక్క లు అందించి శుభాకాంక్షలను తెలియచేశారు.

# దేశ సేవలో ఆర్ఎస్ఎస్ పాత్ర గొప్పది

### - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె

దేశ సేవలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పాత్ర ఎంతో గొప్పదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆర్ఎస్ఎస్ వారు ముద్రించిన పంచ పరివర్తన పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ఏ విపత్తు జరిగిన ప్రచారానికి నోచుకోకుండా సేవ చేయడంలో ఆర్ఎస్ఎస్ ముందుంటుందని వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో దేశంలో ఉన్న హిందువులను సంఘటితం చేస్తూ 84 వేల చోట్ల హిందూ సమ్మేళనాలను విజయవంతం చేయడం జరిగిందన్నారు.

# గండి క్షేత్రంలో అధిక సంఖ్యలో పోటెత్తిన భక్తులు



ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. తెల్లవారు జామున నుంచే భక్తులు అధిక సంఖ్యలో గండిక్షేత్రం కు చేరుకుని పాపాఘ్ని నదిలో స్నానాలు చేసి శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనానికై వచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి, రఘుస్వామి లు శ్రీ వీరాంజనేయ స్వామి దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇక్కడ ప్రవహిస్తున్న పాపాఘ్ని నదిలో స్నానాలు చేసి శ్రీ వీరాంజనేయ స్వామి ని దర్శించుకుంటే సకల పాపాలు తొలిగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. గండిక్షేత్రం కు తరలి వచ్చిన వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకట సుబ్బయ్య, ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ లు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు నిత్యాన్నదాన పథకం ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఇండియా క్రీడాకారులను ఘనంగా సన్మానించిన బీటెక్ రవి





ప్రజాభూమి, పులివెందుల

నేపాల్ వేదికగా గత డిసెంబర్ నెల 16 నుండి18వ తేదీ వరకు నిర్వహించిన సౌత్ ఏషియన్ గోల్ షాట్ బాల్ ఛాంపియన్‌షిప్ లో భారత జట్టు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం గెలుచుకుని దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఈ విజేతలైన భారత జట్టులో కడప జిల్లా కు చెందిన రాచవీటి తేజేంద్ర, తిరుపతి జిల్లాకు చెందిన రెడ్డిచర్ల దేవిప్రియ పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) మరియు వారి సతీమణి జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి లు క్రీడాకారులను ఆత్మీయంగా ఆహ్వానించి ఆయన నివాసం లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, దాదాపు ఏడు శ్రీలంక, థాయిలాండ్, మల్దిస్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ దేశాల జట్లతో పోటీపడి విజయం సాధించడం అత్యంత గర్వకారణమని, ఈ విజయంతో భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాకారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోల్ షాట్ బాల్ అసోసియేషన్ వారు, గోల్ షాట్ బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ప్రసన్న, టిడిపి నాయకులు వెంకట స్వామి మొదలగు వారు పాల్గొని క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్.కోటి యాదవ్ కు ఘన సన్మానం



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం రామచంద్రాపురం మండలం సొరకాయల పాలెం గ్రామానికి చెందిన బిసి కులానికి చెందిన ఎస్ కోటి యాదవ్ (ముక్కోటి) గత కొంత కాలం



గా బిసిల సమస్యలు పై పోరాడు తున్నారు. గత రెండు రోజుల ముందు బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎస్. కోటి యాదవ్ ఏకగ్రీవంగా బీసీ రాష్ట్ర సంఘం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మండల బిసి కులానికి చెందిన వారు, మిత్రులు, గ్రామస్తులు శనివారం ముక్కోటి స్వగ్రామం చేరుకుని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ కోటి యాదవ్ మాట్లాడుతూ ఈ పదవి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. మండల బీసీల సంక్షేమానికి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు చిరంజీవి యాదవ్, మోహన్ యాదవ్, గిరి, పార్థసారథి, పవన్, గురుమూర్తి పాల్గొన్నారు

## టిడిపి నేత కామిరెడ్డి.అశోక్ కుమార్ రెడ్డిని పరామర్శించిన నేతలు



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కామిరెడ్డి.అశోక్ కుమార్ రెడ్డిని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించారు. ఇటీవల ఆయన తండ్రి కామిరెడ్డి. జానకిరామిరెడ్డి కన్ను మూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం నాయుడుపేట మండలం మడపలంలో ఉన్న వారి నివాసానికి చేరుకున్న నాయుడుపేట శ్రీపోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, పోలేరమ్మ ఆలయ కమిటీ సభ్యులు సర్వోత్తమ రెడ్డి, టిడిపి నాయకులు అన్నమనేని సాయి నాయుడులు కామిరెడ్డి.అశోక్ కుమార్ రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..కామిరెడ్డి జానకిరామిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని అశోక్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు...

## శ్రీహరికోట నూతన ఎస్సైగా నాగబాబు బాధ్యతల స్వీకరణ




ప్రజభూమి ప్రతినిధి – శ్రీహరికోట

తిరుపతి జిల్లా సులూరుపేట నియోజకవర్గం శ్రీహరికోట పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా ఎస్సై నాగబాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన పూర్వపు ఎస్సై బదిలీ కావడంతో ఆయన స్థానంలో నాగబాబు బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

**శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం :** ప్రజలకు అందుబాటులో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చూస్తానని సామాన్య ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. ప్రజల సహకారం, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు. అత్యంత కీలకమైన ఇస్రో ప్రాంతం కావడంతో భద్రతా పరంగా ఎటువంటి లోటు పాట్లు లేకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## కాలేపల్లిలో గరుడ వాహనంపై సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్రుడు ఊరేగింపు




ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం సికె పల్లి పంచాయతీ కాలేపల్లి గ్రామంలో శ్రీ సీతా లక్ష్మీన సమేత శ్రీరామచంద్రమూర్తి గరుడ వాహనంపై గ్రామ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. గత నెల రోజులుగా ధనుర్మాసం సందర్భంగా గ్రామస్తులు ప్రతి ఒక్క ఇంటి వారు గ్రామంలో వెలిసి ఉన్న పురాతన ఆలయమైన శ్రీరామ



మందిరంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు చేసి చక్కెర పొంగలి, దద్దోజనం, కారప్పొంగలి పలు రకాల ప్రసాదాలతో నైవేద్యాలు సమర్పించి తమ గ్రామాన్ని శ్రీరామరక్షగా కాపాడాలని నెల రోజులు పాటు గ్రామస్తులు పూజలు చేస్తారు. ధనుర్మాసం చివరి రోజు ప్రతి ఇంటి దగ్గర వెళ్లి ప్రసాద సామాగ్రిని సేకరించి సాయంత్రం శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తికి, శ్రీ ఆంజనేయ స్వామికి, శ్రీ గరుడ అల్వార కు ప్రత్యేక పూజలు చేసి వైభవంగా శ్రీ గరుడ వాహనంపై దేవతా దేవరులను గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తారు. ప్రతి ఇంటి దగ్గర మహిళలు వారి ఇంటి వద్దకు వచ్చిన దేవతా దేవరులకు కర్పూర హారతులు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకుంటారు. సంక్రాంతి సందర్భంగా జరిగే ఈ ఉత్సవంలో యువత ప్రత్యేక ఆకర్షణగా సంబరాలు జరుపుకుంటారు. స్వామివారు ఊరేగింపు సమయంలో భజనలు కోలాటాలతో శ్రీరామనామ స్మరణతో గ్రామంలో భక్తి భావం విరసిల్లుతుంది.

## వైభవోపేతంగా గుండాల గంగమ్మ తల్లికి పొంగళ్ళు ప్రత్యేక పూజలు



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం రామచంద్రపురం, తిరుపతి రూరల్ మండల పరిధిలోని దుర్గ సముద్రం జగనన్న కాలనీలో కనుమ పండుగ పురస్కరించుకుని గ్రామ దేవత గుండాల గంగమ్మ తల్లికి వైభవోపేతంగా జరిగింది కామసాని నరసింహా రెడ్డి రత్నమ్మ దంపతులు ఆధ్వర్యంలో కాలనీ పురవీధుల్లో వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా గుడి వద్దకు చేరుకుని మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పొంగలి చేసి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా అమ్మవారిని అలంకరించి వివిధ అభిషేకాలు నిర్వహించారు అనంతరం నాగాలమ్మ పుట్టకు చేరుకున్న మహిళలు, చిన్నారులు ఆటపాటలతో కోలాహలంగా



నాట్యాలు చేసారు పసుపు కుంకుమ , పువ్వులతో అలంకరించి చుట్టూ ప్రదక్షిణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం భోగి పండుగ రోజున మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్న విజేతలకు బహుమతులను అందజేశారు అనంతరం కోలాటాలు ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు

# కోట రాజకీయ 'వ్యూహకర్త' పేదల' ఆపద్బాంధవుడు

- రాజకీయాల్లో నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం • సామాన్య కార్యకర్త నుండి బ్రాండ్ లీడర్ వరకు
- గ్రీన్ ఫౌండేషన్ - కరోనా వేళ ఆపద్బాంధవుడు • టీడీపీకి 'ప్రాణ వాయువు' పసుపు జెండాకు వీర విధేయుడు
- గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కి అత్యంత సన్నిహితుడు • టీడీపీ నేత షేక్.జలీల్ అహ్మద్ ప్రస్థానం.
- కోట రాజకీయ 'వ్యూహకర్త' పేదల 'ఆపద్బాంధవుడు - టీడీపీ నేత షేక్.జలీల్ అహ్మద్


ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – కోట రాజకీయాలంటే కేవలం అధికారం మాత్రమే కాదు, అది ఒక బాధ్యత అని నిరూపిస్తున్నారు. తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మరియు టీడీపీ సీనియర్ నాయకులు షేక్.జలీల్ అహ్మద్. సామాన్య కార్యకర్త స్థాయి నుండి నేడు కోట రాజకీయాలను శాసించే స్థాయికి ఆయన ఎదిగిన తీరు అద్భుతం.

**సామాన్య కార్యకర్త నుండి బ్రాండ్ లీడర్ వరకు..**

ఎటువంటి రాజకీయ నేపథ్యం లేకపోయినా..కేవలం క్రమశిక్షణ, కార్యదక్షతతో సామాన్య కార్యకర్త స్థాయి నుండి టీడీపీలో ఒక బ్రాండ్‌గా ఎదిగారు. 2010లో రాజకీయ రంగప్రవేశం చేసి అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు కోట రాజకీయాల్లో కీలక వ్యూహకర్తగా మారారు.

**గ్రీన్ ఫౌండేషన్ – కరోనా వేళ ఆపద్బాంధవుడు..**

కరోనా విలయతాండవం చేస్తున్న సమయంలో



'గ్రీన్ ఫౌండేషన్ద్వారా కోట, గూడూరు ప్రభుత్వ ఆసుపత్రులలో ఆక్సిజన్ బెడ్లు ఏర్పాటు చేసి ఎన్నో ప్రాణాలను కాపాడారు. ?నేటికీ అనాథలకు, పేద విద్యార్థులకు, అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం అందిస్తూ 'సేవా ధృవతార'గా నిలుస్తున్నారు.

**టీడీపీకి 'ప్రాణ వాయువు' వసువు జెండాకు వీర విధేయుడు**

అధికారం ఉన్నా లేకున్నా.. తెలుగుదేశం పార్టీని కోట నియోజకవర్గంలో సజీవంగా ఉంచడంలో జలీల్ అహ్మద్ కీలక పాత్ర పోషించారు. ?సైకిల్ పార్టీకి ఇంధనంలా మారి కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపుతూ కోటలో టీడీపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఎదిగారు.

**"గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అత్యంత సన్నిహితుడిగా..**

గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అత్యంత నమ్మకస్తుడిగా..సన్నిహితుడిగా ఉంటూ 2024 ఎన్నికల్లో టీడీపీ భారీ మెజారిటీ సాధించడంలో కీలక భూమిక పోషించారు. ప్రస్తుతం తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.

**అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కూటమి ప్రభుత్వం**

అధికారంలోకి రాగానే కోట అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించారు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, పాఠశాలల అభివృద్ధి, మరియు వాటర్ పైపు లైన్ల వంటి పనులతో కోట రూపు రేఖలు మారుస్తున్నారు.



**వ్యక్తిత్వం – మానవత్వం**

అనాథలకు, పేదలకు, విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తూ నిత్యం సేవా పథంలో నడుస్తున్నారు. రాజకీయ, వ్యాపార రంగాల్లో రాణిస్తున్నా.. సామాన్యుడికి అందుబాటులో ఉండే మృదుస్వభావిగా పేరు తెచ్చుకున్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతిగా. నమ్మకానికి మారుపేరుగా నిలుస్తూ..కోట ప్రజల హృదయాల్లో షేక్.జలీల్ అహ్మద్ సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు...

# చిట్టత్తూరు గ్రామంలో వైభవంగా శ్రీరామచంద్రమూర్తి గ్రామోత్సవం

## గ్రామ దేవత శ్రీ నాగాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం రామచంద్రపురం మండలం సికె పల్లి పంచాయతీ చిట్టత్తూరు గ్రామంలో శ్రీ సీతా లక్ష్మీన సమేత శ్రీరామచంద్రమూర్తి రథోత్సవంలో గరుడ వాహనంపై గ్రామ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. గత నెల రోజులుగా ధనుర్మాసం సందర్భంగా గ్రామస్తులు ప్రతి ఒక్క ఇంటి వారు గ్రామంలో వెలిసి ఉన్న పురాతన ఆలయమైన శ్రీరామ మందిరంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు చేసి చక్కెర పొంగలి, దద్దోజనం, కారప్పొంగలి పలు రకాల ప్రసాదాలతో నైవేద్యాలు సమర్పించి తమ గ్రామాన్ని శ్రీరామరక్షగా కాపాడాలని నెల రోజులు పాటు గ్రామస్తులు పూజలు చేస్తారు. ధనుర్మాసం చివరి రోజు ప్రతి ఇంటి దగ్గర వెళ్లి ప్రసాద సామాగ్రిని



సేకరించి సాయంత్రం శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తికి, శ్రీ ఆంజనేయ స్వామికి, శ్రీ గరుడ అల్వార కు ప్రత్యేక పూజలు చేసి వైభవంగా శ్రీ గరుడ వాహనంపై దేవతా దేవరులను గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తారు. ప్రతి ఇంటి దగ్గర మహిళలు వారి ఇంటి వద్దకు వచ్చిన




దేవతా దేవరులకు కర్పూర హారతులు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకుంటారు. ముఖ్యంగా గ్రామదేవత శ్రీ నాగాలమ్మ తల్లికి అధిక సంఖ్యలో మహిళలు ప్రత్యేక పూజలు చేస్తారు. అమ్మవారికి పసుపు కుంకుమ చీరా సమర్పించి దీప దూప నైవేద్యాలతో కొబ్బరికాయలు కొట్టి



పుట్టలో పాలు పోసి రావి చెట్టుకు ప్రదక్షణ చేసి మొక్కలు తీర్చుకుంటారు సంక్రాంతి సందర్భంగా జరిగే ఈ ఉత్సవంలో యువత ప్రత్యేక ఆకర్షణగా సంబరాలు జరుపుకుంటారు. స్వామివారు ఊరేగింపు సమయంలో భజనలు కోలాటాలతో శ్రీరామనామ స్మరణతోగ్రామంలో భక్తి భావం విరసిల్లుతుంది.

# శ్రీ శనీశ్వర స్వామి వారికి 19 ప్రదక్షిణలు అత్యంత ప్రీతికరం

### శ్రీ ఉంగరాల సుబ్రమణ్య శర్మ - అన్న దాతలుగా శ్రీమతి సీ.వి కృష్ణవేణమ్మ శేషాద్రి దంపతులు



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతః కాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పారు. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రుత్తంగా శని నివారణ, శాంతి హోమం, గణపతి హోమం, నవగ్రహ శాంతి నివారణ హోమం చేయించారు. ఆలయ ప్రాంగణంలో వెలిసి ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామికి తమలపాకలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులచే గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హోమం, నవగ్రహ దోష నివారణ హోమం, గణపతి హోమం, చండీ హోమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు.

ముఖ్యంగా శ్రీ శనీశ్వర స్వామి వారికి 19 ప్రదక్షిణలు, 19సార్లు నామస్మరణ, అత్యంత ప్రీతికరమని, శని దశ 19 సంవత్సరాలు జీవిత కాలంలో ఉంటుందని, ఆ సమయంలో మనం చేసే ప్రతి కార్యము పుణ్యదాయకమై ఉండాలని, కర్మఫల దాత శనీశ్వరుని అత్యంత పుణ్యకాలమని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. కర్ణాటక రాష్ట్రం సింగనవల్లి ప్రాంతానికి చెందిన ఆలయ అర్చకులు శ్రీమతి సీ. వి.కృష్ణవేణమ్మ శేషాద్రి దంపతులు అన్నదాన వితరణ చేశారు. మధ్యాహ్నం భక్తి భజన కార్యక్రమాలు నిర్వహించారు

# మైపాడు గేట్ సెంటర్‌లో అనాదిగా కనుమ పండుగ రోజున నిర్వహించబడే తోటల పండుగ మన నగర సాంస్కృతిక వైభవానికి ప్రతీక

### కిషోర్ గునుకుల, జనసేన పార్టీ - జిల్లా ప్రధాన కార్యదర్శి, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా




ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు జిల్లా

నెల్లూరు జిల్లా నెల్లూరుకు చెందిన పలు బన్నీ ఆలయాల నుంచి ఉత్సవమూర్తుల విగ్రహాలను తీసుకువచ్చి భక్తి శ్రద్ధలతో తెప్పోత్సవం నిర్వహించడం తరతరాలుగా కొనసాగుతున్న పవిత్ర ఆనవాయితీ. గత ఏడాది కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మున్సిపల్ శాఖ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో ఈ పండుగ మరింత వైభవంగా..ప్రజలందరి భాగస్వామ్యంతో భక్తి పరవశంగా నిర్వహించబడుతోంది. ఈ శుభ సందర్భంలో తోటల పండుగ యొక్క విశిష్టతను స్మరిస్తూ..నెల్లూరు ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నాను. కులాలు, మతాలు, వర్గాలు అతీతంగా ప్రజలందరినీ ఏకం చేసే ఈ తరహా సంప్రదాయాలు మన సమాజాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షిస్తున్నాను. జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా.. ప్రజా సంప్రదాయాలు, ప్రజా విశ్వాసాలకు ఎల్లప్పుడూ అండగా నిలబడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. తోటల పండుగ సందర్భంగా నెల్లూరు ప్రజలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు...



# కమ్మపల్లెలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

## - విశిష్ట రైతుకు సన్మానం



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

మనలో ఉత్సాహం నింపే ఆధ్యాత్మిక, సాంస్కృతిక , సాంప్రదాయాలు పల్లెలకు అద్దం పట్టే విధంగా సంక్రాంతి సంబరాలు మన పిల్లలకు తెలియపరచాలని ఎం ఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు అన్నారు. రామచంద్రాపురం మండలం కమ్మ పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాలు ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చిన్నబాబు ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక భావన పెంపొందించే కార్యక్రమాలు, వివిధ ఆటల పోటీలు, పాటలు, ప్రకృతి సేద్యం ద్వారా మానసిక ఉల్లాసాన్ని కలిగించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో ఉత్సాహం, ఐక్యత, చైతన్యాన్ని పెంపొందించాయి. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ ఎస్టీస్బీ సుధాకర్ రెడ్డి, చిన్నబాబు కలిసి సంక్రాంతి వేడుకల్లో ప్రత్యేక అతిథులు గా పాల్గొన్నారు. తిరుపతి రూరల్ మండలం వేమురు గ్రామానికి చెందిన రైతు మాస్టర్ ట్రైనర్ దామా అయ్యప్ప నాయుడును గ్రామాభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు. ప్రకృతి వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు రైతులకు చేరవేయడంలో దామా అయ్యప్ప నాయుడు చేసిన కృషిని ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు. ఇటువంటి పండుగ సంబరాలు గ్రామీణ సంస్కృతి పరిర క్షణకు తోడ్పడటంతో పాటు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి వేడుకలను గంగిరెద్దులు, హరిదాసులతో కలిపి ఉత్సాహంగా జరుపుకున్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన రారాజు శ్రీకృష్ణదేవరాయలు

## -రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట.వాసుదేవ రాయల్

ప్రజాభూమి ప్రస్తినిధి - తిరుపతి



భారతదేశ చరిత్రలో చిర స్థాయిగా నిలచిపోయిన మహనీయులు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగించిన రారాజు శ్రీకృష్ణదేవరాయలు అని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ రాయల్ కొనియాడారు. శ్రీకృష్ణదేవరాయలు జయంతిని పురస్కరించుకొని శనివారం లీల మహల్ సర్కిల్లో ఉన్న శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహానికి కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వాసుదేవ రాయల్ ఆధ్వర్యంలో గజ పూల మాలతో ఘనంగా సత్కరించి టెంకాయలు కొట్టి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..విజయనగర సామ్రాజ్యానికి కీర్తి ప్రతీకగా నిలచిన శ్రీకృష్ణదేవరాయలు భారతదేశ చరిత్రలో చిర స్థాయిగా నిలచిపోయారన్నారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధికి శ్రీకృష్ణదేవరాయలు చేసిన సేవలు ప్రజల మనసుల్లో గుండెల్లో చిరస్థాయిగా నిలచిపోయాయని దృష్టిలో పెట్టుకొని ఆయన కాలములో నిర్మించిన అనేక ఆనకట్టలు జలాశయాలు చెరువులు నేటికీ వ్యవసాయానికి ప్రజల జీవనాధారానికి కీలకంగా నిలిచాయని చెప్పారు. కరువు ప్రాంతమైన రాయలసీమను సస్యశ్యామలంగా మార్చాలన్న దూర దృష్టితో ఆయన చేపట్టిన జలవనురుల అభివృద్ధి కార్యక్రమాలు నేటి పాలకులకు ఆదర్శమని తెలిపారు. తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప చరిత్రకారులు శ్రీకృష్ణదేవరాయలు అని ఆయన చేసిన సంస్కరణలు చరిత్రలో చిర స్థాయిగా నిలచిపోయాయని తోట వాసుదేవ రాయల్ తెలిపారు. అపారమైన భక్తితో చేసిన దాన ధర్మాలు ఆలయ పరిపాలనలో సంస్కరణలు భక్తుల సౌకర్యాలు కల్పన వంటి అంశాలు ఆయన భక్తి భావాన్ని పాలన సామర్థ్యాన్ని నేటికి ప్రతిపాదిస్తున్నాయని తెలిపారు. ఆయన మహాయోధుడే కాకుండా కలలు సాహిత్యం సంస్కృతుల పరిరక్షకుడుగా కూడా విశేష కీర్తి ప్రతిష్టలు పొందారని కొనియాడారు. ఆయనకు నివాళులు అర్పించిన వారిలో నితిన్ రాయల్, సోము రాయల్, నాగార్జున రాయల్, కపిలేశ్ రాయల్, వికాస్ రాయల్, గౌతమ్ రాయల్, శీను రాయల్, భరత్ కరణ్ హర్షలు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే సునీల్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు




ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్

నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గ నందు టిడిపి పార్టీ కార్యాలయం ఆవరణంలో నూతన సంవత్సరం మరియు సంక్రాంతి సందర్భాన్ని పురస్కరించుకుని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ను గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధిలు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రింట్ మీడియా ప్రతినిధులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ..జర్నలిస్ట్ ల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని వెల్లడించారు. గూడూరు జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో ఇంటి నీవేశ స్థలాలు కలిగిన జర్నలిస్ట్ లకు ప్రభుత్వం ద్వారా అందవలసిన అన్ని సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్.జమాలుల్లా, ఉడతా.శరత్ యాదవ్, ప్రతినిధులు కట్టా.జనార్దన్, ఇస్కపల్లి.శివ ప్రసాద్ స్వామి, గుంటమడుగు.వెంకట సుబ్బరాజు, మీజూరు.మల్లిఖార్జున్, ఎన్.కిషోర్ నాయుడు, తిరుమలశెట్టి.భవాని శంకర్, ఆత్మకూరు.సురేష్, మల్లవరపు.కోటి తదితరులు పాల్గొన్నారు...

# ముఖ్యమంత్రితో మాట్లాడి గూడూరుని జిల్లా చేయించండి-కోడూరు.మీరారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్



భారతదేశ మాజీ ఉపరాష్ట్ర పతి ముప్పవరపు.వెంకయ్య నాయుడు కి వినతి పత్రం ఇచ్చిన ఆంధ్రసమితి కన్వీనర్ కోడూరు.మీరారెడ్డి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు జిల్లాల పునర్వభజనలో భాగంగా.. ఉమ్మడి మద్రాస్ నుండి అత్యంత ప్రాముఖ్యత కలిగిన గూడూరు ప్రాముఖ్యత లేని ప్రాంతంగా మార్చేశారు. ఒకప్పుడు 16 మండలాలు దాదాపుగా 16 లక్షలు జనాభా కలిగిన గూడూరుని జిల్లాగా చేయుటకు తమరు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి గూడూరు ప్రాంతాన్ని కాపాడవలసినదిగా కోరడమైనది. గూడూరుని తిరుపతి జిల్లాలో కలిపినందు వల్ల ప్రముఖులు, అధికార యంత్రాగానికి ప్రోటోకాల్ విధులకే సమయం సరిపోతుంది. శాసనసభ సభ్యులకు అధికారులు అందుబాటులో లేని పరిస్థితి పలు మార్లు కనిపించింది. ఇంకా ప్రజలకి ఏమి మేలు జరుగుతుంది. ప్రజలు అధికారులను ఎప్పుడు కలిసి తమ బాధలను తెలుపుతారు. ప్రభుత్వం ఆశించిన పాలన వికేంద్రీకరణ సాధ్యపడదు. ఈ విషయాలను పెద్దలు తమరు దృష్టిలో ఉంచుకొని గూడూరు ప్రజల పై దయతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి ఆయనతో మాట్లాడి గూడూరును జిల్లా చేయించవలసిందిగా ప్రార్థన. ఒక వేళ అలా కాని పక్షంలో గూడూరు నియోజకవర్గ మొత్తాన్ని ఒకే జిల్లాలో చేర్చి గూడూరు నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయగలరని భారతదేశ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుని ఆంధ్ర సమితి కన్వీనర్ కోడూరు మీరా రెడ్డి కోరుతున్నారు...

# 75వ వసంతంలోకి కొత్తకండ్రిగ గ్రామం

## సంబరాలు జరుపుకున్న గ్రామస్తులు

ప్రజాభూమి ప్రతినిధి - తోట్టంబేడు



తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలంలో చిట్టత్తూరు పంచాయతీలో ఉన్న కొత్తకండిగ గ్రామం 75వ వసంతంలోకి వచ్చిన సందర్భంగా గ్రామస్తులందరూ కలిసి సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..వివిధ దేశాలలో రాష్ట్రాలలో ఉద్యోగాలు చేస్తూ విభిన్న రకాలైన పదవులు అలంకరించినటువంటి గ్రామస్తులు అందరూ సంక్రాంతికి విచ్చేసి అత్యంత వైభవంగా కొత్త కండ్రిగ గ్రామంలో సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం మరియు కొత్త కండ్రిగ గ్రామం 75వ వసంతంలోకి రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. మహిళలందరూ కలిసి సాంప్రదాయ దృస్తులు ధరించి సంస్కృతి ఉట్టిపడేలా వీధులలో రంగోలిలు వేసి ఆనందంగా సంక్రాంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు...

## కొండ చుట్టూ ఉత్సవాలలోప్రత్యేక ఆకర్షణలోనిలిచిన వాయిద్యాలు..!



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరిలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా శనివారం కొండ చుట్టూ కార్యక్రమం వైభవోపేతముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవమూర్తులు అయిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తో పాటు ద్రౌపతి సమేత అర్జునుడు, భీముడు, నకుల- సహదేవులు,శ్రీ మిట్ట గంగమ్మ, శ్రీఅంకాలమ్మ,శ్రీ ముత్యాలమ్మ, శ్రీ మాతమ్మ దేవతల ఊరేగింపులో బ్యాండ్ మేళాలు కేరళ డ్రమ్స్ దేవత మూర్తులఅలంకరణలు భక్తులనువిశేషముగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో చంద్రగిరి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మకు సారే సమర్పించిన మాతాజీ శ్రీ రమ్యానంద భారతి స్వామిని

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం





రామచంద్రపురం మండలం రాయలచెరువు గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ గ్రామోత్సవం లో పాల్గొన్న శ్రీ శక్తి పీఠాధీశ్వరీ మంత్ర మహేశ్వరీ , మాతాజీ శ్రీ రమ్యానంద భారతీ మహాస్వామిని. సంక్రాంతి పండుగ సందర్భంగా రాయలచెరువు గ్రామ దేవత అయిన శ్రీ ముత్యాలమ్మ వారి గ్రామోత్సవం లో పూజ్య మాతాజీ వారు పాల్గొని శ్రీ చిన్న ముత్యాలమ్మ , శ్రీ పెద్ద ముత్యాలమ్మ వార్లకు సారె సమర్పించి హారతులు ఇచ్చారు. గ్రామ పెద్దలు పూజ్య మాతాజీ వారికి డప్పులు, మేళ తాళాలతో స్వాగతం పలికారు.

# హిందూ స్మశాన వాటికకు బోర్డు ఏర్పాటు

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య

లక్కిరెడ్డిపల్లి హిందూ స్మశాన వాటిక సర్వే నంబర్ -299/547లో స్థలం దురాక్రమణకు గురికాకుండా గ్రామస్తులు పంచాయితీ సెక్రెటరీ సమక్షములో హిందూ స్మశాన వాటిక బోర్డును ఏర్పాటు చేసారు ఈకార్యక్రమంలో,పంచాయితీ కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా హిందువులు మరణిస్తే పంచాయితీ ఆఫిసులో సమాచారం ఇచ్చి ఖననం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిసి నాయకులు యలంకూరివిజయభాస్కర్ గురుస్వామి,రమణయ్య, బీజేపీ, క్రిష్ణ, వెంటేశ్వరస్వామి గుడి చైర్మెన్ కెవిఎస్ ప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు, సుబ్రహ్మణ్యం,బసయ్య, లోకేష్, మధు బాబు,శ్రీరాములు, హరీష్,మణికంఠ గ్రామస్తులు మొదలగువారు పాల్గొన్నారు.



## మీజూరు.చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ దాసి.రాజేష్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - కోట



నెల్లూరు జిల్లా కోట మండలం కోటలో యువ నాయకుడు మీజూరు చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో అభ్యుదయ భావాలతో జర్నలిస్ట్ రంగంలో అడుగుపెట్టి ఆంధ్రజ్యోతి, సాక్షి పత్రికల్లో సంచలనాలు సృష్టించి తనకంటూ ఒక్క ప్రత్యేక గుర్తింపు పొందిన సీనియర్ జర్నలిస్ట్, ప్రస్తుత బీసీఎన్ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్, కోట మండలం జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు దాసి.రాజేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో చంద్రప్రకాష్, కోట పట్టణ యువత అందరూ కలిసి దాసి.రాజేష్ కు పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కోట పట్టణ యువత ఏర్పాటు చేసిన భారీ కేక్ ను రాజేష్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మీజూరు.చంద్రప్రకాష్ మాట్లాడుతూ..జర్నలిజంలో మంచి మానవతా విలువలు కలిగిన వ్యక్తి, సేవా గుణం, నిజాన్ని నిర్భయంగా రాయగల సత్తాగలిగిన దాసి.రాజేష్ జన్మదిన వేడుకలు తమ ఆధ్వర్యంలో జరపడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం జర్నలిస్ట్ దాసి.రాజేష్ మాట్లాడుతూ..తన పుట్టిన రోజు సందర్భంగా ఇంతటి ప్రేమాభిమానాలు చూపిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువత షేక్.మొయిన్ బాషా, మీజూరు మధుబాబు, నీలి గోపి, మునిరాజా, విష్ణు, నవీన్, ప్రకాష్, బషీర్, సంధాని, సాయి, దయాకర్, మధు బాబు, మౌనేష్, ఉదయ్, సమర్పన్, తదితరులు పాల్గొన్నారు...

# శెట్టిపల్లి ప్లాట్లు పై సమీక్ష సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



శెట్టిపల్లి ప్లాట్లు కేటాయింపు ధ్రువీకరణ పత్రం జారీ విధానంపై ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తుడా, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి



పొరపాట్లు జరగకుండా శెట్టిపల్లి లబ్ధిదారులకు తగు జాగ్రత్తలు తీసుకొని ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో తుడా కార్యదర్శి డా. శ్రీకాంత్ బాబు, భూ సేకరణ అధికారి సుజన, ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి రామ్ కుమార్, తాసిల్దార్ సురేష్, ఎస్ ఈ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కోటలో ఘనంగా కోట జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు దాసి.రాజేష్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - కోట



నెల్లూరు జిల్లా కోట మండలం కోటలోని ప్రగతి కాలేజ్ రోడ్డు నందుగల కాంబ్లేస్ వెల్ నెస్ సెంటర్ నందు కోట మండల ప్రెస్ క్లబ్ యూనియన్ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్, బీసీఎన్ స్టాఫ్ రిపోర్టర్ దాసి.రాజేష్ జన్మదిన వేడుకలు కోట జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యుల నడుమ దాసి రాజేష్ కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు అందించారు. పలువురు జర్నలిస్టులు దాసి.రాజేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోట మండల జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు దాసి.రాజేష్ మాట్లాడుతూ.. తన పై అభిమానంతో పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన తోటి జర్నలిస్ట్ మిత్రులకు, అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట మండల ప్రెస్ క్లబ్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ సాక్షి విలేఖరి మధు, పురిణి సుబ్రహ్మణ్యం, కోడూరు. రాము, మట్టిగుంట.సురేంద్ర బాబు, కిషోర్, కట్టా.జనార్ధన్, అరుణ్ కాంబ్లె, పాకం.చెన్నకేశవులు, మణి పాల్గొన్నారు...

# తాళ్వాయిపాడులో వైభవంగా శ్రీవీర్లయ్య స్వామి ఉత్సవం

## - ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్.నెలవల విజయశ్రీ

ప్రజాభూమి ప్రతినిధి - పెళ్లకూరు



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు గ్రామం లో శనివారం శ్రీవీర్లయ్య స్వామి వారి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల.విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల.సుబ్రహ్మణ్యంలు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలల.విజయశ్రీ మాట్లాడుతూ..నియోజకవర్గ ప్రజలంతా



సుఖశాంతులతో ఆనందంగా ఉండాలని కోరుకుంటూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెళ్లకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి.కృష్ణయ్య, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల.ప్రవీణ్, వైస్ చైర్మన్ కిలారి.గోపాలకృష్ణ, నాయుడుపేట శ్రీపోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల.సుబ్బారావు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు అవధానం.సుధీర్, నాయుడుపేట మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మ, టిడిపి నాయకులు గూడూరు.సుధీర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

## ఎద్దులకు బండలాగుడు పోటీల్లో మొదటి స్థానం

### -వెంకట కృష్ణారెడ్డి నీ సన్మానించిన , జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి



ప్రజాభూమి,వేముల

సంక్రాంతి పండుగ సందర్భంగా రామాపురం మండలం సరస్వతీ పల్లి(ఉడుమాలపల్లి) లో దేశపు ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహించారు.ఈ బండలాగుడు పోటీలలో మండలం భూమయ్యగారిపల్లి కి చెందిన ముత్తుకూరు వెంకట కృష్ణారెడ్డి దేశపు ఎద్దులు మొదటి స్థానంలో నిలిచాయి.వీరికి ఆర్గనైజర్లు ట్రోఫీ తో పాటు 20000 నగదు అందజేశారు.అనంతరం మొదటి స్థానంలో నిలిచి భూమయ్యగారిపల్లి కి రావడం తో వెంకట కృష్ణారెడ్డి నీ వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి ఘనంగా సన్మానించారు.అలాగే విజేతలుగా నిలిచిన దేశపు ఎద్దులను చూడటానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున రావడంతో పండగ వాతావరణం ఏర్పడింది.అనంతరం , జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి వెంకట కృష్ణారెడ్డి నీ గ్రామస్థుల సమక్షం లో ఘనంగా సన్మానించారు.అనంతరం జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి మాట్లాడుతూ దేశపు ఎద్దుల బండలాగుడు పోటీలలో భూమయ్యగారిపల్లి ఎద్దులు మొదటి స్థానం రావడం గ్రామానికి అలాగే వేముల మండలానికి ఎంతో గర్వకారణం అని రాబోయే కాలంలో మరిన్ని విజయాలు సాధించాలని అన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు భోగి, సంక్రాంతి, కనుమ, శుభాకాంక్షలు

### గూడూరు పట్టణ అధ్యక్షులు బిజెపి నాయకుడు కే.దయాకర్



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

మాజీ ఉపరాష్ట్రపతి గౌరవ ముప్పవరపు.వెంకయ్య నాయుడుని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరికట్ల. బాలకృష్ణ నాయుడు, గూడూరు పట్టణ బీజేపీ టౌన్ అధ్యక్షులు కే.దయాకర్, ఉపాధ్యక్షులు గుమ్మడి.శ్రీనివాస యాదవ్, వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలను వారు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి, దేశ రాజకీయ పరిస్థితుల పై వెంకయ్య నాయుడు నాయకులతో సానుకూలంగా మాట్లాడినట్లు తెలిపారు...

## శ్రీకృష్ణ గోశాల గోపూజకి ఆహ్వానము




ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలం వరగలి క్రాస్ రోడ్డు వద్ద శ్రీకృష్ణ గోశాల నందు కనుమ పండగ పురస్కరించుకొని బూడిదవాక.వెంకటరత్నమాచారి సతీమణి ప్రభావతి మరియు ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ ఆధ్వ ర్యంలో మన సంస్కృతి సాం ప్రదాయాలకు అనుగుణంగా గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రకృతిలో భాగమైన గోమాతను పూజించడం కోటి దేవతలను పూజించిన ప్రతిఫలం దక్కుతుందని ఈ గౌశాలను నిర్వహిస్తున్న రతమాచారీ దంపతులు అభినందనీయులని ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం ప్రగతి సేవా సంస్థకు ఎంతో ఆనందదాయకమని అన్నారు. నిర్వాహకులు రత్నమాచారి మాట్లాడుతూ..ఈ గోశాల నిర్వహణలో తన ధర్మపత్ని మరియు ఇతర కృషి అభినందనీయమని ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ తన ప్రగతి సేవా సంస్థ కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ కుటుంబ సభ్యులు గూడూరు పరిసర ప్రాంతాల ప్రజలు కోలాట బృందాలు మరియు పూజారులు తదితరులు పాల్గొన్నారు...



## విద్యుత్ చార్జీల ప్రతిపాదనల పై ప్రజాభిప్రాయ సేకరణ

### -ఈ ఈ వై.శ్రీనివాసులు



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట

విద్యుత్ చార్జీల ప్రతిపాదనల పై జనవరి 20 నుంచి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాయుడుపేట విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఏపి.ఇ.ఆర్.సి 2026 – 27ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన డిస్కం వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరల పై ఈ నెల 20, 22, 23వ తేదీలలో బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నాయుడుపేట డివిజన్ కార్యాలయంలో మధ్యాహ్నం 2:00 గంటల నుండి 4:30 వరకు బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరుగుతుందని తెలిపారు. విద్యుత్తు వినియోగదారుల సలహాలు, సూచనల మేరకు టారిఫ్ రేట్లు పై చర్చలకు వినియోగదారులు పాల్గొనాలని ఆయన కోరారు...

## చంద్రగిరిలో అట్టహాసంగా మూలస్థాన ఎల్లమ్మ తల్లి 'కొండ చుట్టూ' తిరునాళ్లు

- ఎమ్మెల్యే పులివర్తి.నాని అమ్మ వారికి తొలి పూజ సమర్పించి హారతిని స్వీకరించారు
- భక్తి శ్రద్ధలతో తరలివచ్చిన వేలాది మంది భక్తులు
- వివిధ దేవతా మూర్తుల అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి
- పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు





ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

సత్య ప్రమాణాలకు నెలవై కొలిచిన వారికి కొంగు బంగారంగా వెలుగొందుతూ కొలువుదీరిన చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి కొండ చుట్టు తిరునాళ్లకు అట్టహాసంగా బయలుదేరారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి.నాని తొలి పూజను సమర్పించి హారతి స్వీకరించి అమ్మవారి ఆశీర్వచనాలు పొందారు. సాయంత్రం అమ్మ వారిని సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేషంగా అలంకరించి అశ్వవాహనంపై అధిష్టింపజేశారు. ఆలయం నుంచి మేళతాళాలు, మంగళ వాయిద్యాల మధ్య బయలుదేరిన అమ్మవారి వాహనం ధర్మరాజుల ఆలయం వద్దకు చేరుకుంది. అక్కడ అమ్మ వారికి అక్కచెల్లెళ్లు అయిన దేశమ్మ, రాయలపురం గంగమ్మ, మిట్టగంగమ్మ, నడివీధి గంగమ్మ, దిగువవీధి గంగమ్మలు వచ్చి కలిశారు. అక్క చెల్లెమ్మల వాహనాలు ఒక్క చోటకు చేరుకోవడంతో ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యంతో నిండిపోయి భక్తజన కోలాహలంతో కనువిందుగా మారింది. కొండ చుట్టు మహోత్సవాల్లో అమ్మవారి ముందు ధర్మరాజుతో పాటు భీమార్జునుడు, నకుల, సహదేవులు ద్రౌపది సమేతంగా పయనించగా.. వారిని అనుసరిస్తూ అమ్మవారు భక్తజన రక్షణార్థం ఊరేగారు. శనివారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన ఈ ఊరేగింపు చంద్రగిరి పాతపేట, వెంకటంపేట, అగరాల, ఐతేపల్లి, పులిత్తివారిపల్లి, కొటాల, నాగయ్యగారిపల్లి, రెడ్డివారిపల్లి మీదుగా సాగి ఆదివారం ఉదయం చంద్రగిరికి చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల ప్రజలు రాత్రంతా అమ్మవారి రాక కోసం నిరీక్షిస్తున్నారు. ఊరేగింపుగా వచ్చిన అమ్మవారికి పూజలు నిర్వహించి అనంతరం గ్రామస్తులకు మరియు వాహన మోతాదారులకు అన్నప్రసాదాలు, తేనీరు అందిస్తున్నారు. చంద్రగిరితో పాటు పరిసర గ్రామీణ ప్రాంతాల ప్రజలు కొండ చుట్టును స్థానిక పండుగగా భావించి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే పులివర్తి.నాని, కూటమి పార్టీల నాయకులు వాహనాలతో పాటు నడుచుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక భక్తులను పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ..అందరికీ అభివాదం చేస్తూ ఉత్సవ వాహనాలతో పాటు కాలినడకన ముందుకు సాగారు. వివిధ రకాల వాయిద్యాలు, పలు దేవతా మూర్తుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అమ్మవారి వాహన సేవలో తంబోలం కేరళ వాయిద్యాలు, పిళ్లం గట్లు, చక్కల భజనలు, కోలాటాలు, వివిధ రకాల వాయిద్యాలతో, ఆటలు, పాటలు ఊరేగింపుకు మరింత శోభను చేకూర్చాయి. చాకలి దివిటీ వెలుగులు గ్రామాలను ఆవరించిన చీకట్లను తొలగిస్తూ అమ్మవారి మహిమలతో కూడిన వెలుగును దూరదూరాల వరకూ ప్రసరింపజేశాయి. కొండ చుట్టు తిరునాళ్లు కొనసాగే గ్రామాల ప్రజలు అమ్మవారి రాక కోసం పొలిమేరల్లో ఎదురు చూస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని చేపట్టిన ముందస్తు ఏర్పాట్లు విజయవంతంగా అమలవుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. వాహన సేవా మార్గంలో చంద్రగిరి డీఎస్పీ పర్యవేక్షణలో సీఐ, ఎస్ఐలు, చంద్రగిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఇతర స్టేషన్ల బలగాలతో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## చంద్రగిరి కొండ చుట్టు ఉత్సవంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

### శ్రీమూలస్థాన ఎల్లమ్మకు పట్టువస్త్రాలను అందజేత -సాదరంగా స్వాగతం పలికిన గ్రామ పెద్దలు

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి



చంద్రగిరి శ్రీమూలస్థాన ఎల్లమ్మ తల్లి సంక్రాంతి ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన కొండ చుట్టు మహోత్సవం శనివారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. చంద్రగిరిలోని ద్రౌపతీ సమేత ధర్మరాజులు, మిట్ట మీద గంగమ్మ, అంకాలమ్మ, వేశాలమ్మ, నడివీధి గంగమ్మలతో పాటు గ్రామ దేవతలు అంతా కలసి ఊరేగింపుగా బయలుదేరే కొండ చుట్టుకు తుడా మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి.మోహిత్ రెడ్డి హాజరయ్యారు. తుమ్మలగుంట శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామివారి తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈ క్రమంలో చంద్రగిరి పట్టణంలోని ధర్మరాజుల గుడి వద్దకు చేరుకున్న ఆయనకు గ్రామ పెద్దలు సాదర స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల దర్శనంను దగ్గరుండి చేయించారు. అక్కడ నుంచి ఊరేగింపుగా శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దర్శనానంతరం ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఊరేగింపుకు సిద్ధంగా ఉన్న దేవతల రూపాలను తిలకించిన మోహిత్ రెడ్డి ఆయా వాహనాల వద్దనున్న పూజారిలు హారతులు అందించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు చెవిరెడ్డి.హర్షిత్ రెడ్డి కూడా హాజరు కావడంతో గ్రామ పెద్దలు, స్థానికులు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు...



## శ్రీ భవాని జలకంఠేశ్వర స్వామివారిని దర్శించుకున్న మాతాజీ శ్రీ రమ్యానంద భారతి స్వామిని



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలోని రాయల చెరువు కట్ట కింద శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన పురాతనమైన, అతి శక్తివంతమైన శ్రీ భవాని జలకంఠేశ్వర స్వామివారిని శనివారం సాయంత్రం మాస శివరాత్రి సందర్భంగా రాయల చెరువు కట్ట దగ్గర వెలిసి ఉన్న శ్రీ శక్తి పీఠాధిస్వరి మాతాజీ శ్రీ రమ్యానంద భారతి స్వామిని దర్శించుకున్నారు. శ్రీ కామాక్షి సమేత కోటిలింగేశ్వర స్వామి వారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన పీఠాధిపతి కి ,మాతాజీ వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో, ఆలయం సేవకులు తంజావూరు జయభారతి, మణి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పూజలు చేసి దర్శనం కల్పించారు. శ్రీ అభయ హస్త ఆంజనేయ స్వామికి విశేష పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులను మాతాజీ వారు ఆశీర్వదించారు ఇచ్చారు. ఆలయ నిర్వాహకులు శ్రీ మాతాజీలను ఘనంగా సత్కరించారు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల మాధవి,తిరుమలరెడ్డి దంపతులు మాజీ ఎంపిపి అత్తూరు దామోదర రెడ్డి, అబ్బూరి దేవరాజులు నాయుడు, కొడవటిగంటి దొరస్వామి చౌదరి, పిల్లపాలెం లక్ష్మీదేవి మునిశేఖర్ రెడ్డి దంపతులు, కొక్కంటి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## అంగరంగ వైభవముగాచంద్రగిరిలో కొండ చుట్టూ ఉత్సవాలు..!

### సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవి,ద్రౌపతి సమేత ధర్మరాజులు, శ్రీ మిట్ట గంగమ్మ తల్లి, శ్రీ అంకాలమ్మ తల్లి, శ్రీ ముత్యాలమ్మ దేవి,శ్రీ మాతమ్మ తల్లి ఊరేగింపు..

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవి సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా ఆలయములో శనివారం ఉదయం అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో పాటు పంచామృత అభిషేకము గావించి పట్టు వస్త్రములు కట్టి, బంగారు ఆభరణాలు, సువాసనలు గొలిపే పుష్పాలతో శింగారించి,ధూప దీప నైవేద్య కర్పూర హారతలు ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు నిర్వహించిరి.అనంతరం ఉత్సవమూర్తిని వాహన మండపములకు తీసుకువచ్చి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ అలంకరణగావించి అశ్వ వాహనంపై అధిష్టింపచేశారు. మధ్యాహ్నం మూడు గంటలకు శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవినికొండ చుట్టూ సందర్భంగాచంద్రగిరి టవర్ క్లాక్ సమీపానగల ధర్మరాజులు దేవాలయము వద్దకుతీసుకువచ్చారు.అనంతరం ఆమెతోపాటు శ్రీ మిట్ట గంగమ్మ తల్లి,శ్రీ అంకాలమ్మ తల్లి,శ్రీ ముత్యాలమ్మ దేవి,శ్రీ మాతమ్మ తల్లినిధర్మరాజులు దేవాలయం వద్దకు తీసుకువచ్చి అక్కడ నుంచి అంగరంగ వైభవముగా మంగళ వాయిద్యాలు,బ్యాండ్ మేళాలు,కోలాటాలు,కేరళ డ్రమ్ములు,కళాకారుల విన్యాసాలు,దేవతామూర్తుల అలంకరణలు ,అంగరంగ వైభవంగాచంద్రగిరిలో కొండ చుట్టూఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలలోశ్రీ మూలాస్థాన ఎల్లమ్మ దేవి ముందుఊరేగగా ఆమెతో పాటు ద్రౌపతి సమేత భీముడు, అర్జునుడు,శ్రీ మిట్ట గంగమ్మ,శ్రీ అంకాలమ్మ,శ్రీ ముత్యాలమ్మ,శ్రీ మాతమ్మదేవతలు ఊరేగింపుగా చంద్రగిరి బైపాస్ రోడ్డులోని శ్రీ నాగాలమ్మ దేవాలయం వరకు ఊరేగుతూశ్రీ మూలాస్థాన ఎల్లమ్మ మరియు ద్రౌపతి సమేత అర్జునుడు భీముడుతప్ప మిగతా దేవతలు చంద్రగిరి లోని ఆయా దేవాలయాలకు చేరుకున్నాయి..అనంతరం శ్రీ మూలస్థానం ఎల్లమ్మ , ద్రౌపతి సమేత అర్జునుడు,భీముడు కొండ చుట్టూ లో భాగంగా అగరాల, ఐతే పల్లి, పులిత్తి వారి పల్లి,కొట్టాల,నాగయ్య పల్లి,రెడ్డి వారి పల్లి మీదుగా ఊరేగుతూ ఆదివారం ఉదయం చంద్రగిరి కి చేరుకుంటాయి.ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు వేల సంఖ్యలో పాల్గొని అడుగడుగునా టెంకాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాపోలీసులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.



# 35 ఏళ్లుగా కొండచుట్టు ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టం

### - శ్రీ అగస్తీశ్వర ఆలయంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం - కొండ చుట్టు ఉత్సవానికి శివపార్వతులు పయనం

ప్రజా భూమి ప్రతినిధి నారాయణ వనం



గత 35 ఏళ్లుగా కొండ చుట్టు ఉత్సవాల్లో పాల్గొంటుండడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. శనివారం ఉదయం నారాయణవనం మండలం సముదాయం లోని శ్రీ అగస్తీశ్వర స్వామి ఆలయంలోని శ్రీ పార్వతీ పరమేశ్వరులను కొండ చుట్టు ఉత్సవాలకు సాగనంపే కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొని స్వామి, అమ్మవార్ల సేవలో తరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సముదాయం లోని శివ పార్వతుల తో పాటు తుంబురు, పాలమంగళం, ఎలకాటూరు ఇలా చుట్టూ ప్రక్కల గ్రామాల్లో ఉన్న దేవతామూర్తులు అందరూ ఏటా కనుమ పర్వదినాన సాయంత్రం నగరి చేరుకొని కొండ చుట్టు ఉత్సవంలో ఊరేగిస్తారన్నారు. గతంలో కొన్ని గ్రామాల మధ్య గొడవలు తలెత్తడంతో ఈ ప్రాంత దేవుళ్ళు కొండ చుట్టు లో పాల్గొనడం ఆగిపోయిందన్నారు. అప్పట్లో మంత్రిగా ఉన్న రెడ్డి వారి చెంగా రెడ్డి ఆదేశానుసారం వైస్ ఎంపీపీ గా ఉన్న తాను(కోనేటి ఆదిమూలం), గోవిందస్వామి కలిసి టిటిడి అధికారులు, గ్రామస్తులతో మాట్లాడి 1990 వ ఏట ఈ ప్రాంత దేవుళ్ళు మళ్లీ కొండ చుట్టు లో పాల్గొనే విధంగా చేశామని ఎమ్మెల్యే ఆదిమూలం గుర్తు చేసుకున్నారు. కొండ చుట్టు ఉత్సవం పేరిట అందరు దేవుళ్ళు ఒక చోటికి చేరి భక్తులను కటాక్షించడం గొప్ప విషయమని, ఈ కార్యక్రమాన్ని మన భవిష్యత్ తరాలు కూడా కొనసాగించడం ద్వారా మన సాంప్రదాయం సజీవంగా ఉంటుందని ఎమ్మెల్యే ఆదిమూలం ఆకాంక్షించారు.

# మెట్టు రవీంద్రరెడ్డి ఆద్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్లు

ప్రజాభూమి ప్రతినిధి - వెంకటాచలం









నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం ఇడిమేపల్లి వడ్డిపాళెం, మనుబోలు మండలం వీరంపల్లి అరుంధతీయ వాడతో పాటు కొండుపాళెంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లను ప్రారంభించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. సర్వేపల్లి నియోజకవర్గంలో ఆరు వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసిన రవీంద్రరెడ్డికి ఆత్మీయ అభినందనలు తెలియజేసిన సోమిరెడ్డి. ప్లాంట్లు ఏర్పాటు చేయడంతో పాటు వాటికి అవసరమైన షెడ్లను కూడా నిర్మించడం పై ప్రత్యేక అభినందన. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొత్త చరిత్ర సృష్టిస్తున్నాయని వెల్లడి. మీడియాతో సోమిరెడ్డి మాట్లాడుతూ..మెట్టు చంద్రశేఖర్ రెడ్డికి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మెట్టు రవీంద్ర రెడ్డి, చెన్నూరు సర్వేపల్లి నియోజకవర్గంలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. మనుబోలు మండలంలో ఐదు, వెంకటాచలం మండలంలో ఒకటి ఏర్పాటు చేశారు. ఇడిమేపల్లి వడ్డిపాళెం, వీరంపల్లి అరుంధతీయవాడ, కొండుపాళెంలో ఏర్పాటు చేసిన ప్లాంట్లను ప్రారంబించుకోవడం సంతోషంగా ఉంది. ప్రజలకు మినరల్ వాటర్ అందించేందుకు సొంత నిధులతో రవీంద్రరెడ్డి ప్లాంట్లతో పాటు షెడ్లు నిర్మించడం గొప్ప విషయం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలోనూ మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నాం అని అన్నారు. కంపెనీ 14 ప్లాంట్లు ఏర్పాటు చేసింది. మరో 43 ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయబోతున్నారు అని అన్నారు. జలజీవన్ మిషన్ కింద వీరంపల్లికి రూ.1.80 కోట్లు మంజూరు చేశాం. కొండుపాళెం, కొండుపాళెం అరుంధతీయవాడ, నాయుడుపల్లిలో తాగునీటి పథకాల పనులు పూర్తయ్యాయి అని అన్నారు. నాడుపాళెం ఎస్సీ కాలనీలో ఇంకా పనులు ప్రారంభం కాకపోగా..వీరంపల్లిలో రూ.43 లక్షలతో పనులు జరుగుతున్నాయి అని అన్నారు. మనుబోలు మండలంలో మొత్తం రూ.16.14 కోట్లతో జలజీవన్ మిషన్ పనులు వివిధ దశల్లో ఉన్నాయి అని అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా రూ.111.80 కోట్లతో 428 పనులు మంజూరయ్యాయి. కొన్ని పనులు పూర్తికాగా..మరికొన్ని వివిధ దశల్లో కొనసాగుతున్నాయి అని అన్నారు. ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు చరిత్రలో ఎప్పుడూ లేనంతగా అమలవుతున్నాయి. ఒక్క వీరంపల్లి పంచాయతీలోనే 560 మంది ప్రతి నెలా రూ.22.40 లక్షలు, ఏడాదికి రూ.2.68 కోట్లు పింఛన్లు అందుకుంటున్నారు అని అన్నారు తల్లికి వందనం పథకంలో భాగంగా 455 మంది బిడ్డలకు రూ.59.15 లక్షలు అందుతోంది.37 మంది ఆటో డ్రైవర్లు రూ.5.55 లక్షలు పొందారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 658 మంది రైతుల అకౌంట్లలో రూ.13.16 లక్షలు జమైంది. వీరంపల్లి రైతులకు 160 మెట్రిక్ టన్నుల యూరియా అందించాం. 335 మంది మహిళలు దీపం -2 పథకంలో భాగంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పొందుతున్నారు ఇప్పటివరకు 29 మందికి ముఖ్యమంత్రి సహాయనిది కింద రూ.16 లక్షలు ఆర్థికసాయం మంజూరు చేయించాం. రూ.10 లక్షలతో రెండు సిమెంట్ రోడ్లు నిర్మించాం.రూ.36 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ మంజూరు చేయించాం..త్వరలో పనులు ప్రారంభంకాబోతున్నాయి. వీరంపల్లి మీదుగా వెళ్లే మనుబోలు -- పొదలకూరు రోడ్డు నిర్మాణానికి రూ.3.50 కోట్లు మంజూరయ్యాయి..టెండర్ పూర్తయి త్వరలో పని మొదలవబోతోంది..ఇరిగేషన్ పరంగా రైతులకు ఎక్కడ అవసరమో అక్కడ నిధులు మంజూరు చేయించాం..కొన్ని పనులు జరిగాయి..ఇంకొన్ని జరుగుతున్నాయి..మరొకొన్ని ప్రారంభం కాబోతున్నాయి .కాలువ పూడికతీతలు, రోడ్ల మరమ్మతులు, సీసీ రోడ్లు, తాగునీటి పథకాలతో పాటు ప్రజలకు అవసరమైన అన్నీ పనులు చేయిస్తున్నాం. ఆర్డీఎస్ఎస్ లో భాగంగా ప్రతి గ్రామంలో విద్యుత్ లైన్లను త్రీఫేజ్ గా మారుస్తున్నాం..ఇప్పటికే 11 ఫీడర్ల పరిధిలో పనులు పూర్తయ్యాయి

# ముక్కనుమకు వేంచేసిన దేవతలు

### 21 దేవతలు ఛారిత్రక మండపం వద్దకు - కనుల పండువగా విచ్చేసిన దేవతలు

ప్రజాభూమిప్రతినిధి - నగరి









ఉమ్మడి జిల్లాలోనే నగరి పట్టణంలో ముక్కనుమ సందర్భంగా నిర్వహించే కొండచుట్టు ఉత్సవాలు ప్రత్యేకం. ఆనవాయితీ ప్రకారం వివిధ గ్రామాల దేవతామూర్తులు ప్రత్యేక అలంకరణలతో కొండచుట్టు మండపం వద్దకు చేరుకున్నాయి. తొలుత కరకంతేశ్వర స్వామి మండపం వద్దకు చేరుకుంది. ఆనంతరం బుగ్గ కాశీవిశ్వేశ్వర స్వామి, కరింబేడు నాథాళీశ్వర స్వామి, నారాయణవనం అగస్తీశ్వర స్వామి, పరాశురేశ్వరస్వామి, పాళమంగళం నుండి పాళేశ్వర స్వామి, ముడిపల్లి నుండి అగస్తీశ్వర స్వామి, రాధారుక్మిణి స్వాములు, మేళంబాకం నుండి రాధాకష్ణస్వామి, మిట్టపాళెం గ్రామం నుండి పాళేశ్వరస్వామి అలాగే దేశూరు అగరం నుండి వేణుగోపాలస్వామి, చింతలపట్టెడ శరవణవినాయక, అగరవినాయకుడు, కృష్ణారాపురం గ్రామం నుండి శివపార్వతులు, మేళపట్టు పరమేశ్వరుడు, తెరణి వైకుంఠనాధ స్వామి, సత్రవాడ చిదంబరేశ్వర స్వామి శివగామి సుందరి స్వాములు, ఎలకాటూరు కృష్ణమూర్తి స్వామి, జ్ఞానమ్మ పట్టెడ నుంచి మీనాక్షి దేవి, మూలనెత్తం గ్రామం నుంచి ఈశ్వరుడు, చవరంబాకం పరమేశ్వరస్వామి, కళియంబాకం కాళేశ్వర స్వామి విచ్చేశారు. ట్రాక్టర్లపై వచ్చిన ఉత్సవ మూర్తులకు కరకంతేశ్వర స్వామి ఎదురెళ్లి మండపం వద్దకు చేరి మైదానంలో ఏర్పాటుచేసిన సందింపు కార్యక్రమంలో దృశ్యాన్ని తిలకించేందుకు ప్రజలు పోటెత్తారు. కరకంతేశ్వర ఆలయ అర్చకులు తరపున ఆ పూజారులకు పరివట్టం కట్టి మర్యాదలు చేశారు. 21మంది దృష్టిని ఆకట్టుకుంది. ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పార్టీ శ్రేణులతోను, మాజీ గిరిప్రదక్షిణ ఉత్సవాల్లో పాల్గొని దేవతామూర్తులను దర్శించుకున్నారు.

వినాయకుడు కొండచుట్టు మండపానికి ఆహ్వానం పలుకగా కొండచుట్టు పాల్గొన్నాయి. దేధీప్యమానమైన ఈ ఆహ్వానం మేరకు వచ్చిన దేవతల దేవతలు ఒక్కచోటకు చేరడం అందరి మంత్రి ఆర్కేరోజా పార్టీ శ్రేణులతోను

# కాలువ పోరంబోకు భూముల ఆక్రమణను అడ్డుకోండి



ప్రజాభూమిప్రతినిధి - నగరి


పట్టణ పరిధిలోని కొమ్మి కాలువ వద్ద కాలువ పొరంబోకు భూములు ఆక్రమణకు లోనౌలోందని వాటికి అడ్డుకట్ట వేసి ఆక్రమణలను తొలగించాలని సీపీఐ పార్టీ నాయకులు శనివారం మున్సిపల్ కమిషనర్ బాలాజీనాయక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ నగరి పట్టణ నడిబొడ్డున ఉన్న కొమ్మి కాలువ ఆక్రమణకు గురౌతోందన్నారు. మున్సిపల్ అధికారులు హెచ్చరించినా ఆక్రమణలు ఆగడం లేదన్నారు. కాలువలను కాపాడాలని ఆక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాలువలు చిద్రమై వర్షం వస్తే ముందుకు సాగే వీలులేక వీధులపై పారుతోందన్నారు. ఉన్న కాలువలను కూడా ఆక్రమిస్తుంటే భవిష్యత్తులో మురికి నీళ్ళు పోవడానికి మార్గమే ఉండదన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ కాలువ పోరంబోకు స్థలాల్లో నిర్మాణాలు జరపరాదని వారి డాక్యుమెంట్ ప్రకారం ఇల్లులు నిర్మించుకోవాలన్నారు. ఎలాంటి డాక్యుమెంట్లు లేకుండా ప్రభుత్వ కాలవ పోరంబోకుల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్, నాయకులు భాషా, సుబ్రహ్మణ్యం, ముత్తు, రాజవేలు పాల్గొన్నారు.

# మండల టిడిపి పార్టీ అధ్యక్షుల గణపర్తి కిషోర్ నాయుడు ను కలిసిన ఏఎంసీ డైరెక్టర్

### -దొడ్డగా వెంకటరమణ

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

చిట్టమూరు మండలంలో టిడిపి మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గణపర్తి కిషోర్ నాయుడును ఏఎంసి డైరెక్టర్ దొడ్డక వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి శాలవు తో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. గణపర్తి కిషోర్ నాయుడు మాట్లాడుతూ చిట్టమూరు మండలంలో నాయకులు గ్రామ ప్రజలు నన్ను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై ఉంచిన నమ్మకాన్ని మండలంలోని ప్రజలందరకు సహాయ పడే విధంగా చేస్తానని మండలం లోని ప్రజలు ఎటువంటి సమస్యనైనా సరే నా దృష్టికి తీసుకు వస్తే సహాయం అందే విధంగా చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ ఎం సి డైరక్టర్ దొడ్డగ వెంకటరమణ, యువనాయకులు సుంకర కృష్ణ యాదవ్,గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయకులు పాల్గొన్నారు.



# చెన్నూరు కట్టాలమ్మ తల్లి సేవలో కాకాణి

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు రూరల్





నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం చెన్నూరు గ్రామంలోని కట్టలమ్మ అమ్మవారి గ్రామోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శాసన మండలి సభ్యులు గూడూరు నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ మేరిగ మురళీధర్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి.గోవర్ధన్ రెడ్డి, శాసన మండలి సభ్యులు. మేరిగ మురళీధర్ తో కలిసి చెన్నూరు గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి కాకాణికి ఘన స్వాగతం పలికిన స్థానిక ప్రజలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, కాకాణి.మాట్లాడుతూ..చెన్నూరు గ్రామస్తుల ఆహ్వానం మేరకు కట్టాలమ్మ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషం అని అన్నారు. కట్టాలమ్మ అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొనే అవకాశం కల్పించిన గ్రామస్తులకు, స్థానిక నాయకులకు, నా ధన్యవాదాలు తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామస్తులంతా కలిసి వేడుకగా ఉత్సవాలు నిర్వహించుకుంటున్నందుకు నా అభినందనలు అని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామాలతో పాటు అనేక కాలనీలు దళిత వాడలలో టిటిడి నిధుల ద్వారా దేవాలయాలకు నిధులు మంజూరు చేశారు. వైయస్సార్సీపి హయాంలో టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా సేకరించిన నిధులు రాష్ట్ర వ్యాప్తంగా అనేక దేవాలయాలు నిర్మించుకునేందుకు అవకాశం కలిగింది అని అన్నారు. ప్రజలలో ఆధ్యాత్మిక భావన పెంపొందితే శాంతి, సామరశ్యాలతో మెలిగే అవకాశం కలుగుతుంది అని అన్నారు. గ్రామస్తులంతా ఏకమై ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సహకరించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు. ప్రభుత్వాలు కూడా భక్తుల మనోభావాలను గౌరవించి దేవాలయాల నిర్మాణానికి, నిర్వహణకు, మరమ్మత్తులకు, అవసరమైన నిధులు మంజూరు చేయాలి అని అన్నారు. గ్రామస్తులు, భక్తుల మనోభీష్టం మేరకు ధర్మకర్తలి మండలి సభ్యులు, ఉభయ దాతలు ఉత్సవాలు నిర్వహించుకోవాలి అని అన్నారు. కట్టాలమ్మ అమ్మవారి ఆశీస్సులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మేరిగ మురళీధర్ మీద జిల్లా ప్రజల మీద ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నాను అని అన్నారు...

# ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులను పంపిణీ చేసిన పాశిం సునీల్ కుమార్

### చిట్టమూరు మండల చెక్కులను పంపిణీ చేసిన గణపర్తి కిషోర్ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు




చిట్టమూరు మండలంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 3 లక్షల 6 వేల 985 రూపాయుల- 5 చెక్కులను పంపిణీ చేసిన గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేశారు. గణపర్తి కిషోర్ నాయుడు మాట్లాడుతూ చిట్టమూరు మండలం లో పొదిలి సుధాకర్ నాయుడు 42000,కలవపూడి అనుసూయ 23063,గణపర్తి భరత్ చౌదరి 37302, దేవారెడ్డి వెన్ధాన్స్ రెడ్డి తిమ్మారెడ్డి వాగు గ్రామం,170520 చీరా మోహన్ సోమసముద్రం గ్రామం 34100. ఐదు చెక్కులను ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. అంతేకాకుండా పార్టీతో సంబంధం లేకుండా చిత్తమూరు మండలంలో ప్రజల్లో ఎవరైనా సరే సమస్యను నా దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి సహాయ సహాకారమం అందే విధంగా చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం చిట్టమూరు టిడిపి మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు సహాకారంతో ఎమ్మెల్యే ను సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్ కు కిషోర్ నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొగిలి పంచాయతీ మైనార్టీ సెల్ అధ్యక్షులు రషీద్ భాయ్, బూత్ కన్వీనర్ ఈదురు మురళి, మండల నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దివంగత ముఖ్యమంత్రి ఎంజీఆర్‌కు ఘన నివాళి

ప్రజాభూమిప్రతినిధి - నగరి




దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి ఎంజీ రామచంద్రన్ 109వ జయంతి వేడుకలు శనివారం నగరి మున్సిపల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఏఐఏడీఎంకే పార్టీ ఆంధ్రరాష్ట్ర కార్యదర్శి ఆంబ్రోస్ విల్సన్ ఆధ్వర్యంలో ఏకాంబరకుప్పం, చింతలపట్టెడ, సత్రవాడ, కేవీపీఆర్‌పేట ప్రాంతాల్లో ఎంజీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి కొబ్బరికాయలు కొట్టి కర్పూరహారతులు ఇచ్చారు. పలువురికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముత్తు, పెరియస్వామి, మూర్తి, బాబు నాయుడు, పాండు, గోవిందస్వామి, ముత్తువేల్, షణ్ముగం, బాలకృష్ణ. గుణశేఖర్, కైలాసం, రవి, త్యాగరాజన్, మునెమ్మ, బిహెచ్ పాండు తదితరులు పాల్గొన్నారు. కొత్తపేట వద్ద ఎంజీఆర్ అభిమానులు 109వ పుట్టిన రోజును పురస్కరించుకొని 109 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఎన్ నటరాజన్, తమిళ్‌మణి, కళైమణి, కౌన్సిలర్ మోహన్‌రాజ్, రామన్, ఎల్లప్పన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్

ఆదివారం, జనవరి 18, 2026



# విషంకక్కడం మానుకో...

**జగన్ కు మంత్రి సవిత హితవు**
**సీఎం చంద్రబాబు హయాంలో అభివృద్ధి పరుగులు**

**ఓర్వలేకపోతున్న వైసీపీ బ్యాచ్**
**సొంత కార్యకర్తలనే వేధించిన చరిత్ర నీది... ఉషశ్రీ చరణ్ పై మంత్రి సవిత**

**మండిపాటు**
**కళ్యాణదుర్గం అభివృద్ధిపై చర్చకు వస్తా... డేట్ చెప్పు : మంత్రి సవిత**

**బీచిగానిపల్లిలో రూ.80 సీసీ రోడ్డు నిర్మాణానికి మంత్రి సవిత శంకుస్థాపన**

ప్రజాభూమి ప్రతినిధి,పరిగి/శ్రీసత్యసాయి : అప్పులు, పశు, జింక మాంసాల పేరుతో సొంత కార్యకర్తలనే కేసుల పెట్టి, వేధించిన చరిత్ర మీదని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమంపై విషం కక్కడం మానుకోవాలని, కూటమి ప్రభుత్వానికి సహకరించాలని జగన్ కు, ఆయన పార్టీ నాయకులకు హితవు పలికారు. పరిగి మండలం పాత్రగానీపల్లి గ్రామం నుంచి బీచిగానిపల్లి గ్రామం వరకు రూ.80 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమె శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బీచిగానిపల్లిలో నిర్వహించిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రభు త్వం హయాంలో రాష్ట్రంలోనూ, నియోజక వర్గంలోనూ అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీచిగానిపల్లిలో ఉపాధి హామీ పథకం కింద రూ.4 కోట్లతో 56 పనులు చేశామన్నారు. రూ.76 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. తాగునీటి కల్పనకు మూడు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించామన్నారు. రూ.2 కోట్లు వెచ్చించి బీసీ హాస్టల్



ను నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే బీసీ, ఎస్సీ హాస్టళ్ల మరమ్మతులు చేపట్టామన్నారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అమలు చేశామని, సంక్షేమంతో పాటు సంపద సృష్టిస్తున్నామని, ఉపాధి కల్పిస్తున్నామని వెల్లడించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొస్తున్నామన్నారు.

**విషం కక్కడం మానుకో...**

జగన్ అయిదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే చేసి చూపించామని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబు సమర్థ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి జగన్, ఆయన పార్టీ నాయ కులు ఓర్వలేకపోతున్నారన్నారు.

రప్పా.. రప్పా... అం టూ అధికారులను, కాంట్రాక్ట ర్లను, పెట్టుబడిదారులను కూడా బెదిరిస్తున్నారన్నారు. వారి బెదిరింపులకు ఎవరూ బెదిరిపోరన్నారు. వారు ఎంతరెచ్చగొట్టినా, కూటమి ప్రభు త్వం సంయమనం పాటిస్తోందన్నారు. ఇప్పటికైనా జగన్ పద్ధతి మార్చుకోవాలని, కూటమి ప్రభుత్వం విషం కక్కడం మానుకోవాలని, అభివృద్ధికి సహకరించాలని మంత్రి సవతి హితవు పలికారు.

**సొంత కార్యకర్తలనే వేధించిన చరిత్ర నీది...**

అప్పులు, జింక, పశు మాంసాల పేరుతో సొంత కార్యకర్తలపైనే కేసులు పెట్టి వేధించిన చరిత్ర నీదని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పై మంత్రి సవిత ఫైరయ్యారు. అయిదేళ్లలో కళ్యాణదుర్గంలో చేసిన అభివృద్ధిపై తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని, డేట్ చెప్పు వస్తానని మంత్రి సవిత సవాల్ విసిరారు.

18 నెలల కాలంలో పెనుకొండ నియోజక వర్గంలోనూ, బీచగానిపల్లిలో చేపట్టిన అభివృద్ధిపైనా చర్చకు రెడీ అని స్పష్టంచేశారు. వలస పక్షుల మాటలను పెనుకొండ నియోజక వర్గ ప్రజలు పట్టించుకోరన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకు లు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో బీచిగానిపల్లి వాసులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ రెండు ఆదాయ మార్గాల కోసం ప్రణాళిక చేసుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి

ప్రతి వ్యక్తి ఒక సంపాదన చాలు అని ఆగకూడదని సైడ్ బిజినెస్ కూడా ఉండాలని స్నేహితులకు ఉపాధ్యాయునిగా పని చేస్తున్న రాజశేఖర్ కొత్త సూచన చేసాడు. మహిళ మిత్రులకు హౌస్ వైఫ్ గా కాకుండా మరో సంపాదన మార్గం ఉండేలా చూసుకోవాల్సిన అవసరం నేటి సమాజం లో ఉందన్నారు. మండల కేంద్రమైన తాళ్లపూడి లోని పరస పద్మ రాజారావు ఉన్నత పాఠశాల లో 2004-05 లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు శనివారం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. 100 మంది విద్యార్థిని విద్యార్థులు తమ తమ కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. దాదాపు రెండు దశాబ్దాల తరువాత కలుసుకోవడం తో ఒకరినొకరు పలకరించుకుని పాత జ్ఞాపకాల ను నెమరు వేసుకుంటూ తమ కు చదువు నేర్పిన ఉపాధ్యాయుల తో మరొక సారి ఆశీస్సులు తీసుకుని ఉల్లాసంగా గడిపారు. ఉపాధ్యాయులను ఉచిత రీతిన సత్కరించారు. 2004-05 బ్యాచ్ లో చాలా మంది ఉద్యోగల లోను, ఉపాధ్యాయులగాను ఇతర వృత్తులలోను స్థిరపడ్డారు. ఉపాధ్యాయులు టి.సత్యనారాయణ, గూడా ప్రసాద్, వి ఖాదర్ బాబు, ఎస్.వి ల్.నారాయణ, ప్రకాష్, శ్రీనివాస్, స్వర్ణలత సత్యకుమారి, కాత్యాయని లకు సత్కరించారు.విద్యార్థులు రాము, గణేష్, శేఖర్, ప్రకాష్, రమణ, రాజేష్, నాగభూషణం, పోసిమల్లిక, నాగదేవి, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం లో అధ్వానంగా పారిశుధ్యం....



**ఏలేశ్వరం పరిస్థితి మారేది ఎప్పుడు..**
**పారిశుధ్య కార్మికులు కేవలం 24 మందే...**
**ప్రజా ప్రతినిధులను అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు...**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోతున్న పట్టించుకునే అధికారులు గాని నాయకుడు గాని కనుచూపు దూరంలో కనబడటం లేదని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితిపై వివరాల్లోకి వెళితే ఏలేశ్వరం నగర పంచాయతీలో 20 వార్డులు ఉండగా కేవలం ఆరుగురు మాత్రమే పారిశుధ్య కార్మికులు పర్మినెంట్ వారు ఉండగా మిగతా 18 మంది తాత్కాలిక కార్మికులు పనిచేస్తున్నారు. ఆ 24 మందిలో కొంతమంది మాత్రమే రెగ్యులర్ గా హాజరై పనులు చేస్తుండగా మిగతా వారు తాత్కాలకు ఉద్యోగుల కన్ను సైగలో పని చేయడానికి ఎక్కడికి పంపితే అక్కడ పని చేయాల్సి ఉంటుంది. అలా ప్రస్తుత రాజకీయ పలుకుబడి ఉండి వారికి మాత్రమే సౌకర్యవంతమైన సేవలందిస్తారు. మిగతా వారికి మాత్రం అంతంత మాత్రమే కనీసం ఫిర్యాదు చేస్తున్న అధికారులు గాని స్థానిక నాయకులు గాని స్పందించరు. ఈ నగర పంచాయతీలో 2011 జనాభా లెక్కల ప్రకారం సుమారు 50 వేలకు పైనే జనాభా నివసిస్తున్నారు. వీరు కలుగుతున్న అసౌకర్యాన్ని ఏ ఒక్కరూ పట్టించుకోరు. ఇకపోతే స్థానిక మెయిన్ సెంటర్ కి బాలాజీ చౌక్ నుంచి లింగంపర్తి గ్రామానికి వెళ్లే ఆర్టీసీ డిపో వైపు రహదారి లో పంట కాలవ ప్రవహిస్తూ ఉంటుంది. కాలువ పక్కనే నగర పంచాయతీ వారు చెత్త డంపు ఏర్పాటు చేశారు. అయితే ఉదయానిక్లా ఆ వేస్టేజ్ అంతా మెయిన్ రోడ్డు మీదకు సగం వచ్చేస్తుంది.చుట్టు పక్కల ఉన్న షాపు ల వాళ్ళు వేస్టేజ్ అంతా అక్కడే వేస్తారు. పంచాయతీ సిబ్బంది తెల్లవారు జామున ఆ వేస్టేజ్ అంతా ట్రాక్టర్లోకి డంప్ చేసి అక్కడ నుండి తరలించి, క్లీన్ గా ఉంచుతారు. అయితే గత రెండు రోజులుగా ఆ చెత్తని నగర పంచాయతీ పారిశుధ్య సిబ్బంది క్లీన్ చేయక పోవడంతో, ఆ చెత్త రోడ్డు మధ్య వరకు చేరి , పాదచారులకు, ఆ రోడ్డు పై వెళ్లే వాహనదారులకు దుర్వాసన తెప్పిస్తూ అసహ్యంగా తయారైంది. అయినప్పటికీ అధికారులు కానీ నాయకుల కానీ , ఈ ప్రధాన కూడలిలో ఉన్న ఈ చెత్తను తొలగించకపోవడం విడ్డూరంగా ఉంది. నగర పంచాయతీలో ఇంటి పన్నులు, కరెంట్ బిల్లులు విపరీతంగా పెంచేసి ప్రజలకు కనీస సదుపాయాలను సైతం ప్రజా ప్రతినిధులు అధికారులు నిర్లక్ష్య వైఖరి తో వ్యవహరించడంలో అంతర్యం ఏమీటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నగర పంచాయతీలో గల వివిధ వార్డులలో క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ నగర పంచాయతీకి కోట్లాది రూపాయలు ఆదాయంతో పాటు ఆర్థిక సంఘం ప్రతి సంవత్సరం హెచ్చించి ఇస్తున్న ఆర్థిక సహాయం ఏమైపోతుందో నగరాన్ని పాలించే ప్రజాప్రతినిదులు మాత్రమే చెప్పాలి. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు ఈ విషయం పై దృష్టి సారించాలని నగర పంచాయతీని సుధీకరణకు పారిశుధ్య లోపం తొలగించేందుకు కార్మికులను ఎక్కువగా నియమించి చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.





## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామికి లక్ష ముత్యాల తో అలంకరణ

ప్రజాభూమి ప్రతినిధి పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో వేంచేసి ఉన్న శ్రీ క్షీర రామ మలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి లీలా కళ్యాణం సందర్భంగా శనివారం లక్ష ముత్యాలతో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మీసాల రామచంద్ర రావు, కార్యనిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## గిఫ్టు కోసం రాయలసీమ లిఫ్టు తాకట్టు

**- రేవంత్ రెడ్డితో చంద్రబాబు రహస్య ఒప్పందం**
**- ఓటుకు నోటు కేసు నుంచి బయటపడేందుకే రాయలసీమ ప్రయోజనాలు తాకట్టు : స్పష్టం చేసిన వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్**
**తాడేపల్లి లోని కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్**

ప్రజాభూమి ప్రతినిధితాడేపల్లి:

రేవంత్ రెడ్డి దగ్గర ఏ గిఫ్టు తీసుకుని రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్‌ను చంద్రబాబు పక్కనపెట్టాడో ప్రజలకు స్పష్టం చేయాలని వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రగతిని తాకట్టుపెట్టడం అలవాటుగా మార్చుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ఏటీఎంలా మార్చుకున్నాడని సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయి పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నా హక్కులు వదిలేసుకుని చంద్రబాబు విజయవాడకు పారిపోయి వచ్చాడని.. ఇప్పుడు ఆ కేసు నుంచి బయటపడటం కోసం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో కుమ్మక్కై రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపేశాడని విమర్శించారు.

చంద్రబాబుతో మాట్లాడి రాయలసీమ లిఫ్టును తానే ఆపేయించానని తెలంగాణ అసెంబ్లీలో ఆ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు.. దానిపై నిజనిర్ధారణకు కూడా సిద్ధమని ప్రకటించడం చూస్తే ఎన్నో అనుమానాలకు తావిస్తోందని వివరించారు. ఏపీ ప్రయోజనాలను కూడా తాకట్టు పెట్టేలా రేవంత్ రెడ్డితో చేసుకున్న ఆ రహస్య ఒప్పందం ఏమిటో చంద్రబాబు ఏపీ ప్రజల ముందు బహిరంగపరచాలని డిమాండ్ చేశారు.

వైయస్ జగన్ కి మంచి పేరు రావడం ఓర్వలేకనే చంద్రబాబు రాయలసీమ లిఫ్టును పణంగా పెట్టడానికి కూడా వెనుకాడటం లేదని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అన్యాయాల గురించి ప్రశ్నించినందుకే తనపై అక్రమంగా కేసు నమోదు చేసి, వారెంట్ జారీ చేశారని పేర్కొన్నారు. చిన్నారిని చంపేసి ఏడాదిన్నర గడిచినా ఇంతవరకు మృతదేహాన్ని గుర్తించి నిందితులను శిక్షించలేని కూటమి ప్రభుత్వం.. అన్యాయాలను ప్రశ్నిస్తున్న వైయస్సార్సీపీ నాయకులపై మాత్రం అక్రమ కేసులు పెట్టి ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్యాయాలపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని గోరంట్ల మాధవ్ సూచించారు.

## ఇండియా క్రీడాకారులను ఘనంగా సన్మానించిన బీటెక్ రవి



ప్రజాభూమి, పులివెందుల

నేపాల్ వేదికగా గత డిసెంబర్ నెల 16 నుండి18వ తేదీ వరకు నిర్వహించిన సౌత్ ఏషియన్ గోల్ షాట్ బాల్ ఛాంపియన్‌షిప్ లో భారత జట్టు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం గెలుచుకుని దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఈ విజేతలైన భారత జట్టులో కడప జిల్లా కు చెందిన రాచవీటి తేజేంద్ర, తిరుపతి జిల్లాకు చెందిన రెడ్డిచర్ల దేవిప్రియ పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) వారి సతీమణి జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి లు క్రీడాకారులను ఆత్మీయంగా ఆహ్వానించి ఆయన నివాసం లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, దాదాపు ఏడు శ్రీలంక, థాయిలాం డ్, మల్దిస్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ దేశాల జట్లతో పోటీపడి విజయం సాధించడం అత్యంత గర్వకారణమని, ఈ విజయంతో భారత దేశానికి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాకారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోల్ షాట్ బాల్ అసోసియేషన్ వారు, గోల్ షాట్ బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ప్రసన్న, టిడిపి నాయకులు వెంకట స్వామి,తదితరులు పాల్గొని క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.



## వైసీపీ కార్యకర్త అక్రమాలపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు



**40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమిని ఆక్రమించేందుకు యత్నం..**
**న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి**
**తప్పుల తడకగా వ్యక్తిగత వివరాల నమోదు.. రీమ్యాపింగ్ కోరుతూ వినతి**
**అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**
**గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవింద్ర, ఏపీఎస్ఎమ్డబ్ల్యూఏబీ ఛైర్మన్ పెల్లకూరు శ్రీనివాసులు రెడ్డి**

ప్రజాభూమిప్రతినిధి,అన్నమయ్య జిల్లా

అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం రేకులకుంటపల్లి గ్రామానికి చెందిన శంకరమ్మ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో తమకు ప్రభుత్వం రెండు సెంట్ల భూమిని మంజూరు చేసింది. దీనికి సంబంధించి అన్ని చట్టబద్ధ ఆధారాలు, రికార్డులు తమ వద్ద ఉన్నాయి. అయితే ఈ భూమిపై అక్రమంగా హక్కు సాధించాలనే ఉద్దేశంతో వైఎస్సార్సీపీకి చెందిన కార్యకర్త నల్లబట్లపల్లి శివన్న అనే వ్యక్తి తమపై తమ కుటుంబ సభ్యులపై దాడి చేసి వేధింపులకు పాల్పడ్డాడు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించి వారిని నుంచి రక్షణ కల్పించాలని నేతలు గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవింద్ర, ఏపీఎస్ఎమ్డబ్ల్యూఏబీ చైర్మన్ పెల్లకూరు శ్రీనివాసులు రెడ్డిలకు అర్జీ ఇచ్చి అభ్యర్ధించారు. అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం పారవాడ గ్రామానికి చెందిన కాసుల నాయుడు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ... తమ గ్రామంలో సర్వే నెం. 224 ప్రభుత్వ భూమిని య. 1.50 సెంట్లు తమ తండ్రుల కాలం నుంచి సుమారు 40 సంవత్సరాలకు పైగా తాము స్వాధీనం చేసుకుని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాము. ఈ భూమిలో కొబ్బరి, అరటి తదితర పంటలు సాగుచేస్తున్నాం. ఈ భూమికి సంబంధించి 24-06-1991 తేదీన సంబంధిత అధికారుల ద్వారా తమకు డీ–పట్టా మంజూరు చేయబడింది. అయితే ఇటీవల కొంతమంది వ్యక్తులు తమ భూమిపై అక్రమంగా హక్కు సాధించాలనే ఉద్దేశంతో తమని కులపరంగా దూషిస్తూ బెదిరింపులకు పాల్పడుతూ భూమి నుండి వెళ్లిపోవాలని ఒత్తిడి తెస్తున్నారు. ఈ వ్యవహారంపై తాము సంబంధిత కార్యాలయాలను సంప్రదించినప్పటికీ ఇప్పటివరకు పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు. బాపట్ల జిల్లా కొల్లూరు మండలం రావికంపాడు గ్రామానికి చెందిన కనపర్తి వెంకటేశ్వర్లు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ కుటుంబానికి సంబంధించిన వివరాలు గ్రామ రికార్డుల్లో తప్పుగా నమోదు చేయబడినవి. ఈ తప్పు నమోదుల కారణంగా తమకు తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన వ్యక్తిగత వివరాలు, కుటుంబ వివరాలు సరిగ్గా ప్రతిబింబించకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు తమకు వర్తించడం లేదు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు. కావునా తమయందు దయవుంచి రీమ్యాపింగ్ చేయించి తప్పుగా నమోదు అయిన తమ కుటుంబ వివరాలను సరిచేయాలని కోరాడు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.